RNI NO.TELTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

మంగళవారం 08.04.2025 | సంపుటి : 11 సంచిక : 259 | పేజీలు : 12 వెల: రూ. 4/-

ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698








## గుది'బండ'

**వంట గ్యాస్ సిలిండర్ ధర పెంచిన కేంద్రం**

**రూ.50 చొప్పున పెంపు**

**తీవ్రంగా మండిపడ్డ విపక్షాలు**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** దేశ వ్యాప్తంగా వంట గ్యాస్ సిలిండర్ ధరలను కేంద్రం పెంచింది. గృహావసరాలకు వినియోగించే 14.2 కిలోల ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ పై రూ.50 చొప్పున పెంచుతున్నట్లు

మిగతా 2లో..

## సరిహద్దు భద్రత మరింత దుర్భేధ్యం


**ఎలక్ట్రానిక్ నిఘా వ్యవస్థ**

**మోహరిస్తాం : అమిత్ షా**

**శ్రీనగర్(జనంసాక్షి):** దేశ సరిహద్దుల్లో చొరబాట్లను నివారించేందుకు కేంద్రం పకడ్బందీ చర్యలు తీసుకుంటోంది. సరిహద్దుల్లో భద్రతను మరింత పటిష్టం చేసేందుకు ఎలక్ట్రానిక్ నిఘా వ్యవస్థను మోహరిస్తున్నట్లు కేంద్ర

మిగతా 2లో..





# ట్రంప్ హాంఫట్

**కుప్పకూలిన అమెరికా స్టాక్‌మార్కెట్లు**

**స్టాక్ మార్కెట్లలో కొనసాగిన అమ్మకాల ఒత్తిడి**

**కొవిడ్ తర్వాత ఈ స్థాయిలో పతనం కావడం ఇదే తొలిసారి**

**భారత్‌లోనూ అదే పరిస్థితి**

**వాషింగ్టన్(జనంసాక్షి):** అమెరికా స్టాక్ మార్కెట్లలో అమ్మకాల ఒత్తిడి కొనసాగుతోంది. ట్రంప్ టారిఫ్‌ల ప్రకటన మూలంగా గత వారాంతంలో భారీ నష్టాల మూటగట్టుకున్న సూచీలు.. వరుసగా మూడో రోజూ అదే బాటలో పయనిస్తున్నాయి. మార్కెట్ ప్రారంభంలో ప్రధాన సూచీలైన ఎస్అండ్‌పీ 500.. 4.23 శాతం మేర కుంగింది. కొవిడ్ తర్వాత ఈ స్థాయిలో పతనం కావడం ఇదే తొలిసారి. డోజోన్స్ కూడా 1400 పాయింట్ల మేర పతనం కాగా.. నాస్‌డాక్ 4.55 శాతం క్షీణించి 700 పాయింట్ల మేర పడిపోయింది. ప్రధాన వాణిజ్య భాగస్వామ్య దేశాలపై టారింలు విధించడంతో అమెరికా సహా ప్రపంచ మార్కెట్లు భారీగా పతనం అవుతున్నాయి. నేడు భారత్ సహా దాదాపు అన్ని మార్కెట్లూ గట్టి అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. సుంకాలు, ప్రతి సుంకాల వల్ల ద్రవ్యోల్బణం పెరుగుతుందని, మాంద్యం పరిస్థితులు తలెత్తాయని ఆర్థికవేత్తలు ఆందోళన వ్యక్తంచేస్తున్నప్పటికీ.. ట్రంప్ మాత్రం తన చర్యలను సమర్థించుకుంటున్నారు. నాస్‌డాక్ శుక్రవారమే బేర్ మార్కెట్‌లోకి ఎంటర్ అయ్యింది. రికార్డు గరిష్ఠాల నుంచి 22 శాతం మేర పతనం అయ్యింది. ఇప్పుడు ఎస్అండ్‌పీ 500 సూచీ కూడా నేడు బేర్ మార్కెట్‌లోకి ఎంటర్ అయ్యింది. సాధారణంగా ఏదైనా సూచీ రికార్డు గరిష్ఠాల నుంచి 20 శాతం మేర పతనం అయితే దాన్ని బేర్ మార్కెట్‌లోకి వెళ్లినట్లు పరిగణిస్తారు. మరోవైపు అమెరికాలోని ప్రధాన స్టాక్స్ అన్నీ నష్టాల్లోనే కొనసాగుతున్నాయి. ఎలాన్ మస్క్‌కు చెందిన టెస్లా 9 శాతం, చిప్‌ల తయారీ కంపెనీ ఎన్విడియా 7 శాతం, మెటా 4.5 శాతం, అమెజాన్ 4 శాతం, నెట్‌ఫ్లిక్స్ 3.4 శాతం, గూగుల్ మాతృ సంస్థ అల్ఫాబెట్ 3 శాతం, యాపిల్ 6 శాతం చొప్పున నష్టాల్లో ట్రేడవుతున్నాయి.

### అమ్మకాల సునామీ..

**భారత్‌లోనూ ఆవిరైన కుబేరుల సంపద..**

**2,226 పాయింట్లు పతనమైన సెన్సెక్స్**

**ముంబయి(జనంసాక్షి):** వాణిజ్య యుద్ధ భయాలు మార్కెట్లను కుదిపేశాయి. ట్రంప్ సుంకాల మోత మోగిస్తే.. చైనా సైతం 'ఢీ' అంటూ టారిఫ్ సమరంలోకి దూకడంతో ఈ వాణిజ్య భయాలు మరింత తీవ్రమయ్యాయి. దీంతో ప్రపంచవ్యాప్తంగా వృద్ధిపై ఆందోళనలు, మాంద్యం పరిస్థితులు తలెత్తొచ్చన్న భయాలు ప్రపంచ మార్కెట్లలో సునామీలాంటి వాతావరణం నెలకొంది. మన మార్కెట్లూ ఆ సునామీలో కొట్టుకుపోయాయి. రిలయన్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వంటి ప్రధాన షేర్లు నష్టపోగా..

మిగతా 2లో..




## హెచ్‌సీయూ విద్యార్థులపై వెంటనే కేసులు ఉపసంహరించుకోండి

**తెలంగాణ సర్కారు నిర్ణయం • న్యాయపరమైన సమస్యలు రావొద్దు**

**పోలీసు అధికారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశం**

**హైదరాబాద్ (జనంసాక్షి):** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలోటీచర్స్ అసోసియేషన్, సివిల్ సొసైటీ గ్రూప్స్ తో సబ్ కమిటీ సభ్యులైన మంత్రులు దుదిల్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి చర్చల తదుపరి డిప్యూటీ సీఎం ఆదేశాలు జారీ చేశారు. జ్యూడిషియల్ రిమాండ్ లో ఉన్న ఇద్దరు విద్యార్థులకు సంబంధించి కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. కేసుల ఉపసంహరణ క్రమంలో ఎటువంటి న్యాయపరమైన సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీస్ అధికారులకు తగు సూచనలు చేయవలసిందిగా న్యాయశాఖ అధికారులను ఆదేశించారు.జ్యూడీషియల్ రిమాండ్‌లో ఉన్న ఇద్దరు విద్యార్థులకు సంబంధించి కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు చేపట్టాలని తెలిపారు. ఎలాంటి న్యాయపరమైన సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీస్ అధికారులకు తగు సూచనలు చేయాల్సిందిగా న్యాయశాఖ అధికారులను భట్టి విక్రమార్క ఆదేశించారు.కొద్ది రోజుల క్రితం కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూముల వ్యవహారం హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ)లో విద్యార్థుల ఆందోళనలు, నిరసన ప్రదర్శనలతో రణరంగాన్ని తలపించింది.

మిగతా 2లో..

### కంచ గచ్చిబౌలి భూ వివాదం..

**24కు విచారణ వాయిదా**

**హైదరాబాద్(జనంసాక్షి):** హెచ్‌సీయూ భూ వివాదంపై సోమవారం హైకోర్టులో ఈనెల 24వ తేదీకి వాయిదా వేసింది. ఈ అంశం సుప్రీంకోర్టు పరిధిలో ఉందని డివిజన్ బెంచ్ పేర్కొంది. ఈ కేసులో కౌంటర్, రిపోర్ట్ ఈనెల 24లోగా సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది. హెచ్‌సీయూ భూముల వివాదంపై సుప్రీం కోర్టు, హైకోర్టులో విచారణ జరుగుతోంది. ఈ క్రమంలో

మిగతా 2లో..

## నూతన ఎమ్మెల్సీల ప్రమాణస్వీకారం

**ప్రమాణం చేయించిన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**



**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర శాసనమండలి వేదికగా నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీలచేత సోమవారం మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. శ్రీపాల్‌రెడ్డి, శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం, మల్కా కొమురయ్య, అంజి రెడ్డి తదితరులు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్‌బాబు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు డా. లక్ష్మణ్, ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ ఏవిన్ రెడ్డి, జానారెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. అయితే బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైనా

మిగతా 2లో..



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన చెన్నైలోని సింగపూర్ కాన్సుల్ జనరల్ ఎడ్గార్ పాంగ్



## 2 లక్షల మంది ఏఐ ఇంజినీర్లను తయారు చేస్తాం

**మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**హైదరాబాద్(జనంసాక్షి) :** తెలంగాణ నుంచి రెండు లక్షల మంది ఏఐ ఇంజినీర్లను తయారు చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. కన్సులేట్ జనరల్ ఆఫ్ సింగపూర్ 'ఎడ్గర్ పాంగ్' నేతృత్వంలో ఆ దేశ ప్రతినిధులు సోమవారం డా. బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. 'ఎమర్జింగ్ టెక్నాలజీస్' కు హబ్ గా తెలంగాణను మార్చేందుకు తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వారికి వివరించారు. ఈ రంగంలో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా తెలంగాణ యువతను తీర్చిదిద్దుతామన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో నెలకొల్పుతున్న ఫ్యూచర్ సిటీ, అక్కడే ఏర్పాటు చేయబోతున్న ఏఐ యూనివర్సిటీ గురించి తెలిపారు. ఫ్యూచర్ సిటీలో భాగస్వామ్యమయ్యేందుకు అనేక అంతర్జాతీయ సంస్థలు ముందుకొచ్చాయన్నారు. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల(జీసీసీ)కు హబ్ గా హైదరాబాద్ మారుతుందన్నారు. ఏడాది వ్యవధిలోనే ఐటీ, హాస్పిటాలిటీ, ఇతర రంగాలకు చెందిన 70 జీసీసీలు ప్రారంభమయ్యాయని చెప్పారు. తెలంగాణలో పారిశ్రామికాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. పరిశ్రమల ఏర్పాటును ఒక్క హైదరాబాద్ కే పరిమితం చేయకుండా...

మిగతా 2లో..

**తెలంగాణ యువతను నైపుణ్య మానవ వనరులుగా తీర్చిదిద్దుతాం**

మంత్రి శ్రీధర్ బాబు 2లో

## నకిలీ వీడియోలపై హైకోర్టులో సర్కారు పిటిషన్

**ఏఐతో ఉపయోగించి లేనిపోనివి సృష్టించి ప్రచారం చేశారన్న ప్రభుత్వం**

**హైదరాబాద్(జనంసాక్షి):** కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. కృత్రిమమేధ సాయంతో నకిలీ వీడియోలు సృష్టించి ప్రచారం చేశారని పిటిషన్‌లో పేర్కొంది. ప్రభుత్వం తరఫున సుప్రీంకోర్టు న్యాయవాది మేనక గురుస్వామి వాదనలు వినిపించారు.మొత్తం 400 ఎకరాలకు సంబంధించిన నకిలీ వీడియోలు, ఆడియో క్లిప్పింగ్స్ తయారు చేశారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. భూమిని చదును చేసే క్రమంలో బుల్డోజర్లను చూసి జింకలు, నెమళ్లు పారిపోతున్నట్లు నకిలీ వీడియోలు సృష్టించారని పిటిషన్‌లో పేర్కొంది. నకిలీ వీడియోలు సృష్టించిన వారిపై తగిన చర్యలు తీసుకునేలా ఆదేశించాలని ప్రభుత్వం న్యాయస్థానాన్ని కోరింది. పిటిషన్‌పై ఏప్రిల్ 24న వాదనలు వింటామని హైకోర్టు వెల్లడించింది.




## ఫేక్ పోస్టులు డిలీట్..!

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి పెట్టిన ఫొటోలు తొలగింపు**

**కోర్టుకు వివరించిన రాష్ట్ర సర్కారు**

హైదరాబాద్, ఏప్రిల్ 7 (జనంసాక్షి) : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) విషయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి పెట్టిన ఫేక్ ఫొటోలు ఎట్టకేలకు తొలగించారు. సమాజాన్ని తప్పుదోవ పట్టించే ఏఐ ఫేక్ కంటెంట్ తయారీపై విచారణకు ఆదేశించాలని రాష్ట్ర ప్రభుత్వం కోర్టుకు విజ్ఞప్తి చేసిన నేపథ్యంలో

మిగతా 2లో..





## ఆర్టీసీలో సమ్మె సైరన్

**మే 6 అర్ధరాత్రి నుంచి తెలంగాణ ఆర్టీసీ కార్మికుల సమ్మె.. ఆర్టీసీ జేఏసీ నిర్ణయం**

**ఎండీ సజ్జనార్, లేబర్ కమిషనర్‌కు సమ్మె నోటీసులు**

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్ మోగనుంది. మే 6 అర్ధరాత్రి నుంచి సమ్మె చేయాలని ఆర్టీసీ జేఏసీ నిర్ణయించింది. ఈ మేరకు సంస్థ ఎండీ సజ్జనార్, లేబర్ కమిషనర్‌కు ఆర్టీసీ జేఏసీ నేతలు సమ్మె నోటీసులు ఇచ్చారు. మే 7వ తేదీ మొదటి డ్యూటీ నుంచి విధులు బహిష్కరిస్తున్నట్లు అందులో పేర్కొన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన

## అత్యంత గోప్యంగా 'గోదావరి-బనకచర్ల'

**ఏపీ ప్రభుత్వం ప్రాజెక్టు సమాచారం, వివరాలు దాచిపెడుతోంది**

**జీఆర్‌ఎంబీ సమావేశంలో తెలంగాణ అధికారుల ఆరోపణ**

**హైదరాబాద్(జనంసాక్షి):** గోదావరినదీ యాజమాన్య బోర్డు (జీఆర్‌ఎంబీ) ఛైర్మన్ ఏకే ప్రధాన్ అధ్యక్షతన హైదరాబాద్‌లోని జలసౌధలో జీఆర్‌ఎంబీ సమావేశం జరిగింది. ఏపీ ప్రభుత్వం తలపెట్టిన గోదావరి – బనకచర్ల ప్రాజెక్టు గురించి తెలంగాణ ప్రస్తావించింది. ఏపీ ప్రభుత్వం సమాచారం, వివరాలు దాచిపెడుతోందని తెలంగాణ అధికారులు ఆరోపించారు. ప్రాజెక్టు అంశంపై బోర్డుకు కేంద్రం నుంచి లేఖ వచ్చి 5 నెలలు గడిచాయని, కేంద్రం నుంచి లేఖలు వచ్చినా తమకు కనీస సమాచారం ఇవ్వలేదని అన్నారు. బనకచర్ల ప్రాజెక్టు పూర్తి వివరాలు, దానివల్ల తెలంగాణపై ప్రభావం తదితర వివరాలు ఏపీ ప్రభుత్వం అందించాలని తెలంగాణ అధికారులు బోర్డును కోరారు. అనుమతులు లేకుండా ప్రాజెక్టు చేపడుతున్నారని తెలంగాణ అధికారులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన ఏపీ అధికారులు బనకచర్ల ప్రాజెక్టుకు ఇంకా డీపీఆర్ తయారు చేయలేదని వివరణ ఇచ్చారు. మరోవైపు పెదవాగు ప్రాజెక్టు ఆధునీకరణ పనులపై సమావేశంలో చర్చించారు. రూ.15 కోట్లతో తక్షణ మరమ్మతులు చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా జీఆర్‌ఎంబీ కార్యదర్శి అజగేషన్ వ్యవహార శైలిని తెలంగాణ అధికారులు ప్రస్తావించారు. రాష్ట్రాలను సంప్రదించకుండానే బోర్డు సమావేశాలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు.

మిగతా 2లో..



## కేంద్రబడ్జెట్‌లో తెలంగాణకు మొండిచెయ్యే..

**భాజపా నేతలు తెలంగాణకు ఏం చేశారో చెప్పాలి**

**పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆగ్రహం**

**హైదరాబాద్(జనంసాక్షి):** భాజపా నేతలు తెలంగాణకు ఏం చేశారో చెప్పాలని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో భాజపా 8 స్థానాల్లో గెలిస్తే.. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన నిధులు మాత్రం సున్నా.. అని విమర్శించారు. గాంధీ భవన్‌లో

మిగతా 2లో..

## ధరలు తగ్గుతున్నాయి కదా.. ఇంకా మాంద్యమెక్కడ?

**చమురు ధరల తరుగుదలపై ట్రంప్ వ్యాఖ్యలు**



**న్యూయార్క్(జనంసాక్షి):** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ దేశాలపై విధించిన ప్రతీకార సుంకాల ప్రభావంతో వాణిజ్య యుద్ధ ఆందోళనలు మొదలయ్యాయి. టారిఫ్‌ల దెబ్బకు ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్ సూచీలు కుప్పకూలాయి. ఈ నేపథ్యంలోనే మాంద్యం భయాలు నెలకొన్నాయి. దీంతో చమురు ధరలూ భారీగా పతనమయ్యాయి. మరోవైపు, ట్రంప్ సుంకాల పెంపు వల్ల ప్రపంచవ్యాప్తంగా అన్ని వస్తువులపై ధరలు పెరిగి ఆర్థిక మాంద్యానికి దారి తీస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా స్పందించిన ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సామాజిక మాధ్యమం 'ట్రూత్' వేదికగా ట్రంప్ స్పందించారు. అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గినప్పుడు.. ఇంకెక్కడ ద్రవ్యోల్బణమంటూ వ్యాఖ్యానించారు. "గతంలో పోలిస్తే ప్రస్తుతం సుంకాల కారణంగా చమురు ధరలు తగ్గాయి. వడ్డీ రేట్లు, ఆహార పదార్థాల రేట్లు తగ్గాయి. అలాంటప్పుడు ద్రవ్యోల్బణం పెరుగుతుంది అనడం తప్పు. అలాంటిది ఏమీ లేదు. అమెరికా నుంచి బయటకు వెళ్లిన బిలియన్ డాలర్ల సొమ్ము టారిఫ్‌ల ద్వారా కొన్ని రోజులుగా వెనక్కి తిరిగి వస్తోంది" అని ట్రంప్ పేర్కొన్నారు.చైనా సుంకాలను దుర్వినియోగం చేస్తున్న అతి

మిగతా 2లో..

జనంసాక్షి www.janamsakshi.org మంగళవారం 08.04.2025

## సరిహద్దు భద్రత మరింత దుర్భేద్యం

హెూంశాఖ మంత్రి అమిత్ షా వెల్లడించారు. ఉగ్రవాదుల చొరబాట్లకు అడ్డుకట్ట వేసేందుకు, భూగర్భ సొరంగాలను గుర్తించి ధ్వంసం చేసేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తామని తెలిపారు. జమ్మూకశ్మీర్ హీరానగర్ సెక్టార్‌లోని బీఎస్ఎఫ్ బోర్డర్ ఔట్‌పోస్ట్ 'వినయ్'ను సందర్శించిన కేంద్రమంత్రి.. సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు."సరిహద్దుల్లో భద్రతను కట్టుదిట్టం చేసేందుకు రెండు నమూనాల ఎలక్ట్రానిక్ నిఘా వ్యవస్థలను అభివృద్ధి చేశాం. వాటి ఏర్పాటు అనంతరం సమాచార సేకరణ, శత్రువుల ఆగడాలకు వేగంగా అడ్డుకట్ట వేయడం సులభతరం అవుతుంది. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి చొరబాట్లు, సొరంగాలను గుర్తించేందుకు అనేక పరీక్షలు నిర్వహించాం. కొన్ని సంవత్సరాల్లో భారత్- పాకిస్థాన్, భారత్- బంగ్లాదేశ్ సరిహద్దులు పూర్తిస్థాయిలో సాంకేతికత నిఘాలో ఉంటాయి" అని అమిత్ షా తెలిపారు. భద్రతకు సంబంధించి 26కు పైగా ప్రాజెక్టులు ప్రస్తుతం పరీక్ష దశలో ఉన్నాయని, వాటిలో యాంటీ-డ్రోన్ టెక్నాలజీ కూడా ఉందని చెప్పారు. వచ్చే మార్చి కల్లా సానుకూల ఫలితాలు సాధిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. పర్యటనలో భాగంగా కరువా జిల్లాలో 2019లో అమరుడైన బీఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ వినయ్ ప్రసాద్‌కు అమిత్ షా నివాళు లర్పించారు. బీఎస్ఎఫ్ సిబ్బంది త్యాగాలు, శౌర్య పరాక్రమాలను ప్రశంసించారు. "దేశ భద్రత విషయానికి వస్తే బీఎస్ఎఫ్‌కు ఘన చరిత్ర ఉంది. విపత్కర వాతావరణ పరిస్థితులు, భౌగోళిక సవాళ్లను ఎదుర్కొంటూ అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహిస్తారు. భద్రతా బలగాలు, వారి కుటుంబ సభ్యుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే స్థానికంగా రూ.47 కోట్లతో నిర్మించిన మౌలిక సదుపాయాలను ప్రారంభించారు.

## నూతన ఎమ్మెల్సీ ప్రమాణస్వీకారం

**ప్రమాణం చేయించిన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**

దాసోజు శ్రవణ్ మరోరోజు ప్రమాణ స్వీకారం చేస్తారని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. కాగా ఎమ్మెల్యే కోటాలో కాంగ్రెస్ నుంచి విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్‌నాయక్, సీపీఐ నుంచి నెల్లికంటి సత్యం, బీఆర్ఎస్ నుంచి దాసోజు శ్రవణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కరీంనగర్ పట్టభద్రులు, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమరయ్య విజయం సాధించారు. అలాగే ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ స్థానం నుంచి పీఆర్‌టీయూ అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డి గెలిచారు. ఎమ్మెల్సీగా ప్రమాణం చేసిన అనంతరం బీజేపీ ఎమ్మెల్సీ అంజి రెడ్డి మాట్లాడుతూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నాయకత్వంలో ఎమ్మెల్సీగా గెలిచినందుకు సంతోషంగా ఉందన్నారు. పార్టీ నాయకత్వానికి, గెలిపించిన ప్రతి కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. హెచ్‌సీయూ భూములు అమ్మాలని ప్రభుత్వం చూస్తోందని, విద్యార్థులపై లాఠీ ఛార్జ్ చేయడం దుర్మార్గమన్నారు. విద్యార్థులపై పెట్టిన కేసులు వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీజేపీ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య మాట్లాడుతూ.. తనను గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. రాష్ట్ర నాయకత్వానికి, కేంద్ర నాయకత్వానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ సమస్యలపై పోరాటం చేస్తామని చెప్పారు.

## ప్రసన్న-దివ్య కేసులో బిగ్ ట్విస్ట్

**బాత్‌రూంలో కెమెరాలతో భార్యపై నిఘా..**



చెన్నైకి చెందిన టెక్ బిలియనీర్, రిప్లింగ్ సహ వ్యవస్థాపకుడు ప్రసన్న శంకర్ దంపతులు వివాదం తీవ్ర చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే.తన భార్య మరో వ్యక్తితో వివాహేతర సంబంధం నడిపిస్తోందని ప్రసన్న శంకర్.. తన భర్తే పెద్ద కాలిపిశాచి అని దివ్యా శశిధర్(పరస్పరం ఆరోపణలు గుప్పించుకుంటున్నారు. ఈ క్రమంలో విడాకులు, భరణం, కొడుకు కస్టడీ కోసం న్యాయపరమైన పోరాటం చేస్తున్నారు.ప్రసన్న శంకర్, దివ్య తొలిసారిగా 2007లో కలుసుకున్నారు. 2013లో వీరు వివాహం చేసుకున్నారు. ప్రసన్న శంకర్, దివ్యల మధ్య గత కొంత కాలంగా గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే అమెరికాలో కోర్టులో విడాకుల పిటిషన్ దాఖలు చేశారు. భరణం కింద తనకు నెలకు రూ. 9 కోట్ల రూపాయలు ఇవ్వాలని దివ్య డిమాండ్‌స్తోంది. అయితే ఈ వ్యవహారం ఇప్పుడు మరో మలుపు తిరిగింది.ప్రసన్నపై దివ్య సంచలన ఆరోపణలకు దిగింది. ది శాన్ ఫ్రాన్సిస్కో స్టాండర్డ్‌కు ఇచ్చిన వ్యక్తిగత ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తన భర్త కేవలం తనను సెక్స్ కోసమే అన్నట్లు చూసేవాడని తెలిపింది. "కోరిక తీర్చకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని బెదిరించాడు. ప్రసవ సమయంలో నొప్పి అనుభవిస్తున్నప్పుడు కూడా నాతో బలవంతంగా సెక్స్ చేశాడు. అతడు వేశ్యలతో సంబంధాలు పెట్టుకునేవాడు. బాత్‌రూంలో కెమెరాలతో నిఘా పెట్టేవాడు. రోజూవారీ కార్యకలాపాల సమయంలో చిత్రీకరించేవాడు. సంపదపై పన్నులు పడొద్దని నన్ను, నా కొడుకును మరో దేశానికి ఈడ్చుకెళ్లాడు... ఒక వేళ నాతో శృంగారంలో పాల్గొనకుంటే, బయటకు వెళ్లి దానిని పొందాలనుకుంటున్నట్లు చెప్పేవాడు. తన స్నేహితులతోనూ పడుకోవాలని ఒత్తిడి చేసేవాడు. అనూప్‌తో తనకు ఉన్న సంబంధం గురించి ప్రసన్న చెప్పేవి అన్ని కల్పితమైనవే. అతడితో నా సంబంధం లైంగికమైనది కాదు. భావోద్వేగమైనది మాత్రమే" అని ఆ ఇంటర్వ్యూ?లో తెలిపారామె. అయితే భర్త ప్రసన్న శంకర్ ఆమెవన్నీ ఆరోపణలే అని ఖండించారు. ఇదిలా ఉంటే.. ప్రస్తుతం వీరి కేసు కాలిఫోర్నియా కోర్టులో విచారణలో ఉంది.

# అమ్మకాల సునామీ..

**- భారత్‌లోనూ ఆవిరైన కుబేరుల సంపద..**
**- 2,226 పాయింట్లు పతనమైన సెన్సెక్స్**

ఆవిరైపోయింది. మెటల్ స్టాక్స్ తీవ్ర అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఆరంభంలో ఓ దశలో 4 వేల పాయింట్ల నష్టాన్ని చవిచూసిన సెన్సెక్స్ కాస్త కోలుకుని 2,226 పాయింట్ల నష్టానికి పరిమితమైంది. నిఫ్టీ 742 పాయింట్ల నష్టంతో 22,150 ఎగువన ముగిసింది.అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో ఉదయం 71,449.94 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 75,364.69) దాదాపు 4వేల పాయింట్ల నష్టంతో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 71,425.01 వద్ద కనిష్ఠాన్ని తాకింది. రోజంతా నష్టాల్లోనే కదలాడిన సూచీ.. ఆఖర్లో కాస్త కోలుకుంది. చివరికి 2226.79 పాయింట్ల నష్టంతో 73,137.90 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 21,743.65 కనిష్ఠాన్ని తాకి చివరికి 742.85 పాయింట్ల నష్టంతో 22,161.60 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.85గా ఉంది.సెన్సెక్స్ 30 సూచీలో ఒక్క హిందుస్థాన్ యూనిలీవర్ మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగియడం గమనార్హం.టాటా స్టీల్ (7.73%), ఎల్అండ్‌టీ (5.78%), టాటా మోటార్స్ (5.54%), కోటక్ మహీంద్రా బ్యాంక్ (4.33%), ఇన్ఫోసిస్ (3.75%) చొప్పున ప్రధానంగా నష్టపోయయాయి. ట్రంప్ దెబ్బకు అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ కూడా భారీగా దిగొచ్చింది. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 63 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3045 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ మిడ్ క్యాప్ షేర్లు 3.63 శాతం, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 3.88 శాతం చొప్పున నష్టపోయాయి. బ్యాంక్ నిఫ్టీ సైతం 3.19 శాతం నష్టపోయి 49,860 వద్ద ముగిసింది.మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.14 లక్షల కోట్లు ఆవిరై రూ.389 లక్షల కోట్లకు చేరింది.మార్కెట్ అస్థిరతను సూచించే ఇండియా విక్స్ విలువ ఏకంగా 66 శాతం మేర పెరగడం గమనార్హం.

రంగాల వారీగా చూసుకుంటే.. మెటల్, రియాలిటీ స్టాక్స్ ప్రధానంగా అమ్మకాల ఒత్తిడి ఎదుర్కోగా.. మిగిలిన రంగాల షేర్లూ నష్టాలు చవిచూశాయి. మార్కెట్లలో ఎందుకింత 'బ్లడ్‌బాత్'..? గత వారం వాల్‌స్ట్రీట్‌లో భారీ అమ్మకాలతో నేడు ప్రపంచ మార్కెట్లు కూడా భారీగా నష్టపోయాయి. జపాన్ నిక్కీ 8.49 శాతం, సింగపూర్ స్ట్రెయిట్ టైమ్స్ 8 శాతం, హాంగ్‌కాంగ్ హాంగ్‌సెంగ్ 15.24 శాతం, దక్షిణ కొరియా కోస్పీ 5.89 శాతం చొప్పున నష్టపోయాయి. మన మార్కెట్లు 3 శాతం మేర క్షీణించాయి. యూరప్ మార్కెట్లూ 5 శాతం మేర నష్టాలతో ప్రారంభమయ్యాయి.

## తెలంగాణ యువతను నైపుణ్య మానవ వనరులుగా తీర్చిదిద్దుతాం

**- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు**

**హైదరాబాద్(జనంసాక్షి) :** పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తెలంగాణ యువతను అన్ని రంగాల్లో అత్యుత్తమ నైపుణ్య మానవ వనరులుగా తీర్చి దిద్దుతామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ ఆఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఈఎస్ఐసీ)లో ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ ప్రాంగణాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం యూనివర్సిటీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. అత్యుత్తమ నైపుణ్య మానవ వనరులకు చిరునామాగా తెలంగాణను మార్చాలనే సంకల్పంతోనే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామన్నారు. తెలంగాణ యువతలో ప్రతిభకు కొదవ లేదని... మార్కెట్ అవసరాలకు అనుగుణంగా స్కిల్ డెవలప్మెంట్‌లో శిక్షణ అందిస్తే మరింత మెరుగ్గా తయారవుతారన్నారు. పరిశ్రమలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ... కోర్సుల రూపకల్పనలో పరిశ్రమలను భాగస్వామ్యం చేయాలని సూచించారు. డిమాండ్ ఎక్కువగా ఉన్న కోర్సులపై ప్రధానంగా దృష్టి సారించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే అభ్యర్థులకు సాఫ్ట్ స్కిల్స్ లో ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సూచించారు. కోర్సు పూర్తయ్యే నాటికి అభ్యర్థులను పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తీర్చి దిద్దాలన్నారు. రాష్ట్రంలోని ప్రముఖ విద్యా, పరిశోధన, టాస్క్, డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ(డీఈఈటీ) తదితర సంస్థలతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, డిప్యూటీ సెక్రటరీ భవేష్ మిశ్రా, స్కిల్ యూనివర్సిటీ వీసీ సుబ్బారావు, ఓఎస్డీ చమన్ మెహతా తదితరులు పాల్గొన్నారు.

## 2 లక్షల మంది ఏఐ ఇంజినీర్లను తయారు చేస్తాం

వరంగల్, కరీంనగర్ లాంటి నగరాలకు విస్తరించేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నామన్నారు. తెలంగాణలో పరిశ్రమల ఏర్పాటుకున్న అనుకూలతలపై స్థానిక పారిశ్రామికవేత్తలకు అవగాహన కల్పించాలని ప్రతినిధుల బృందాన్ని కోరారు. టెక్నాలజీ, స్కిల్ డెవలెప్ మెంట్, ఇతర అంశాల్లో సింగపూర్ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. సమావేశంలో కాన్సూల్ వైష్ణవి వాసుదేవన్, ఫస్ట్ సెక్రటరీ(ఎకానమిక్) వివేక్ రఘు రామన్, ఎంటర్ ప్రైజ్ సింగపూర్ రీజినల్ డైరెక్టర్‌డేనిస్ టాం తదితరులు పాల్గొన్నారు.

## గుది'బండ'

కేంద్ర పెట్రోలియం, సహాయ వాయువుల శాఖమంత్రి హర్దీప్‌సింగ్ పురీ వెల్లడించారు. ఈ ధరల పెంపు ఉజ్వల పథకం లబ్ధిదారులకు సైతం వర్తింపజేస్తున్నట్లు తెలిపారు. తాజా పెంపుతో సాధారణ వినియోగదారులు, ఉజ్వల పథకం లబ్ధిదారులు ఇప్పుడు ఒక్కో సిలిండర్‌పై చెల్లిస్తున్న దానిపై అదనంగా రూ.50 చెల్లించాల్సి ఉంటుంది.గత వారంలో హెూటళ్లు, రెస్టారంట్లు సహా వాణిజ్య అవసరాల కోసం వినియోగించే వాణిజ్య సిలిండర్ గ్యాస్ ధరను రూ.41 మేర తగ్గించిన విషయం తెలిసిందే. రాష్ట్రాలను బట్టి ఈ తగ్గింపులో మార్పు ఉంటుంది.ఈ తరుణంలోనే సోమవారం మధ్యాహ్నం పెట్రోల్, డీజిల్‌పై రూ.2 చొప్పున ఎక్సైజ్ డ్యూటీని కేంద్రం పెంచింది. ఈ పెంపుతో వినియోగదారులపై ప్రభావం పడబోదని స్పష్టం చేసింది. ఈ భారాన్ని చమురు మార్కెటింగ్ కంపెనీలే భరిస్తాయని పేర్కొంది. పెరిగిన ధరలు ఏప్రిల్ 8 నుంచి అమలులోకి వస్తాయని కేంద్రం నోటిఫికేషన్‌లో పేర్కొంది.

## హెచ్‌సీయూ విద్యార్థులపై వెంటనే కేసులు ఉపసంహరించుకోండి

దీంతో హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీ వద్ద ఉద్రిక్తత వాతావరణం తలెత్తింది. ఈ క్రమంలో ప్రధాన గేటు వద్ద పోలీసుల భారీగా మోహరించారు. మరో గేటు వద్ద ఏబీవీపీ కార్యకర్తలు ఆందోళన చేపట్టారు.: హెచ్‌సీయూ గేటు దూకి లోపలికి వెళ్లేందుకు కార్యకర్తలు ప్రయత్నం చేశారు. లోపల జరుగుతున్న పనులను అడ్డుకుంటామని ఏబీవీపీ ఆందోళన వ్యక్తం చేసింది. పోలీసులు ఆందోళనకారులను అడ్డుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. చదును చేస్తున్న భూమి వద్దకు 200 మంది ఏబీవీపీ కార్యకర్తలు వెళ్లారు. ఈ నేపథ్యంలో కొందరిని పోలీసులు అదుపులోకి తీసుకుని వారిపై కేసులు నమోదు చేసి రిమాండ్?కు తరలించారు.

## కేంద్రబడ్జెట్‌లో తెలంగాణకు మొండిచెయ్యే..

నిర్వహించిన మీడియా సమావేశంలో మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడారు."దేశంలో రెండో స్థానంలో ఉన్న హైదరాబాద్ మెట్రో తొమ్మిదో స్థానానికి పడిపోయింది. మెట్రోకు నిధులు అడిగితే ఇవ్వడం లేదు. మూసీ పునరుజ్జీవానికి నిధులు అడిగితే రూపాయి ఇవ్వలేదు. విభజన చట్టంలోని హామీల గురించి కేంద్ర మంత్రులు ఏనాడైనా మాట్లాడారా? మతతత్వ రాజకీయాలను తెలంగాణ ప్రజలు సహించరు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లను ఆమోదించేందుకు కేంద్రాన్ని ఎందుకు అడగటం లేదు? గుజరాత్‌లో ముస్లింలకు రిజర్వేషన్ కల్పించడం లేదా? తెలంగాణ ప్రాజెక్టుల గురించి భాజపా నేతలు ఒక్కసారి కూడా మాట్లాడలేదు. తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వానిది సవతితల్లి ప్రేమ. భారాస, భాజపా మధ్య ఎప్పుడూ రహస్య బంధం ఉంటుంది. పదేళ్ల పాలనలో భారాస వేల ఎకరాలు అమ్ముకుంది. అప్పుడు ఎందుకు మాట్లాడలేదు?గత ప్రభుత్వ లక్ష ఎకరాలు డీఫారెస్ట్ చేస్తే ఎందుకు ప్రశ్నించలేదు?" అని నిలదీశారు.

## ధరలు తగ్గుతున్నాయి కదా.. ఇంకా మాంద్యమెక్కడ?

పెద్ద దేశంగా ట్రంప్ అభివర్ణించారు. "చైనా మాపై అధికంగా సుంకాలు విధించింది. దశాబ్దాలుగా మా నుంచి లబ్ధి పొందుతూనే ఉంది. మా గత పాలకుల కారణంగానే ఇదంతా జరిగింది. అలాగే కొనసాగితే ఇంకా నష్టపోయేవాళ్లం. ప్రతీకారంగా టారిఫ్‌లు ఇలా విధించకూడదంటూ నేను చేసిన హెచ్చరికలను నిర్లక్ష్యం చేసింది. కానీ, మరోసారి అలా జరగనివ్వం. ఇప్పుడు 34 శాతం సుంకాలు విధించింది. ఈ పరిణామాలతో ప్రస్తుతం స్టాక్ మార్కెట్ కుప్పకూలింది. అమెరికాను మరింత గొప్పగా మారుస్తాం" అని ట్రంప్ అన్నారు.

## అత్యంత గోప్యంగా 'గోదావరి - బనకచర్ల'

అంతేకాకుండా జీఆర్ఎంబీలో డిప్యుటేషన్‌పై పని చేస్తున్న ఏపీ, తెలంగాణకు చెందిన అధికారులను అజగేషన్ వేధిస్తున్నారని, మహిళా ఉద్యోగులను అసభ్యకర మాటలతో దూషిస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ నీటి పారుదలశాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, ఇంజినీర్ ఇన్ చీఫ్ అనిల్, ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ వెంకటేశ్వరరావు తదితర ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

## ఫేక్ పోస్టులు డిలీట్..!


వారు తమ పోస్టులను డిలీట్ చేశారు. తాజాగా హైకోర్టులోనూ కాంగ్రెస్ సర్కార్ పిటిషన్ దాఖలు చేసింది. ఇప్పటికే ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్రంలో సైబర్ క్రైమ్ విభాగాన్ని బలోపేతం చేయాలని రేవంత్ రెడ్డి ఆదేశించిన విషయం విదితమే. ఏఐ ఫేక్ కంటెంట్‌ను పసిగట్టేలా అవసరమైన అధునాతన ఫోరెన్సిక్ హార్డ్ వేర్, సాఫ్ట్ వేర్ టూల్స్ లను సమకూర్చుకోవాలనీ అధికారులకు సీఎం సూచించారు.

## ఆర్టీసీలో సమ్మె సైరన్

అంశాలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఇవాళ్టి వరకు ఆర్టీసీ ఉద్యోగులకు జీతాలు పడలేదని నోటీసుల్లో పేర్కొన్నారు.

## కంచ గచ్చిబౌలి భూ వివాదం.. 24కు విచారణ వాయిదా

హైకోర్టులో హెచ్‌సీయూ భూములపై విచారణ జరుగగా.. పలు అంశాలను కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సుప్రీం కోర్టులో కేసు విచారణ దశలో ఉన్నందున ఈనెల 24కు వాయిదా వేస్తూ తెలంగాణ హైకోర్టు నిర్ణయం తీసుకుంది. 24 లోపు రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు కౌంటర్ దాఖలు చేయాలని న్యాయస్థానం ఆదేశించారు. అలాగే స్టేటస్ రిపోర్టు ఫైల్ చేసేలా ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం తరపున న్యాయవాది తన వాదనలు వినిపించారు. దీంతో ఫేక్ వీడియో, ఫారెస్ట్ తగులబెట్టిన వీడియోలపై ఇప్పటికే గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. వాటికి సంబంధించి ఇన్వెస్టిగేషన్ రిపోర్టుపై పోలీసులే కౌంటర్ దాఖలు చేస్తారని ప్రభుత్వం తరపు న్యాయవాది కోర్టు తెలిపడంతో తదుపరి విచారణ 24కు వాయిదా వేసింది హైకోర్టు. మరోవైపు కంచ గచ్చిబౌలి భూములపై ఏఐని ఉపయోగించి కొన్ని సోషల్ మీడియాలో సర్క్యులేట్ చేయడంపై గచ్చిబౌలి పోలీసులు కేసులు నమోదు చేశారు. అందులో భాగంగా బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్‌కు పోలీసులు నోటీసులు ఇచ్చారు.




కంచ గచ్చిబౌలి భూముల్లో ఏఐ ఉపయోగించి సోషల్ మీడియాలో పోస్ట్ చేసినందుకు క్రిశాంక్‌కు పోలీసులు నోటీసులు అందజేశారు. ఈనెల 9,10, 11న గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు

# దేశంలోనే అతిపెద్ద ఫ్రూట్ మార్కెట్

**కొహెడలో 199.12 ఎకరాల్లో నిర్మించడానికి ప్రతిపాదనలు**

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో పెరుగుతున్న ఉద్యాన పంటలను దృష్టిలో ఉంచుకుని, అలాగే భవిష్యత్తులో పండ్ల ఎగుమతి, దిగుమతులకు తగ్గట్లు.. అత్యాధునిక సౌకర్యాలతో, అంతర్జాతీయ స్థాయిలో దేశంలోనే అతిపెద్ద పండ్ల మార్కెట్‌ను నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. హైదరాబాద్ శివార్లలోని కొహెడలో రూ.1,901.17 కోట్లతో 199.12 ఎకరాల్లో అతిపెద్ద ఫ్రూట్ మార్కెట్ నిర్మించడానికి ప్రతిపాదనలు రెడీ అయ్యాయి. మార్కెటింగ్‌శాఖ డీటేయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్(డీపీఆర్)ను రూపొందించి రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. సీఎం రేవంత్‌రెడ్డి ఆమోదం అనంతరం పనులు మొదలుకానున్నాయి. 1986లో హైదరాబాద్‌లోని కొత్తపేటలో 22 ఎకరాల్లో ఫ్రూట్ మార్కెట్ ఏర్పాటు చేశారు. రద్దీ సమస్య దృష్ట్యా దాన్ని 2021లో కొహెడకు తరలించారు. తాత్కాలిక షెడ్లను నిర్మించగా వర్షాలు, గాలికి కూలిపోయాయి. దీంతో మార్కెట్‌ను బాటసింగారం హెచ్ఎండీఏ లాజిస్టిక్ పార్కులోకి మార్చారు. ఇప్పుడు కొహెడలో ఏకంగా 199 ఎకరాల్లో మార్కెట్ నిర్మాణానికి ప్రభుత్వం



నడుంబిగించింది. ప్రస్తుతం దిల్లీలో 100 ఎకరాల్లో దేశంలోనే అతిపెద్ద పండ్ల మార్కెట్ ఉంది. కొహెడలో మార్కెట్ నిర్మాణం పూర్తి అయితే.. ఢిల్లీని మించి దేశంలోనే అతి పెద్ద ఫ్రూట్ మార్కెట్‌గా హైదరాబాద్ నిలుస్తుంది. 48.71 ఎకరాల్లో పండ్ల వ్యాపారానికి అవసరమైన మౌలిక వసతులను నిర్మిస్తారు. రోడ్ల కోసం 56.05 ఎకరాలు కేటాయించారు. టోల్‌గేట్, నాలా, గ్రామరోడ్డు వంటివాటికి 17.27 ఎకరాలు, పార్కింగ్ స్థలానికి 16.59 ఎకరాలు కేటాయిస్తారు. పూలు, డ్రైఫ్రూట్స్, పాడి, చేపలు, పౌల్ట్రీ, మాంసం, ఫ్రోజెన్, ప్యాక్డ్ బాటిల్ ఫుడ్స్ వంటి ఉత్పత్తులకు 10.98, కోల్డ్‌స్టోరేజీలకు 9.50 ఎకరాలు కేటాయించనున్నారు. వీటితో పాటు.. పండ్ల రిటైల్ జోన్, సామగ్రి నిల్వ, ప్రాథమిక శుద్ధి, వివిధ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, పరిపాలన భవనం, ప్రయోగశాలలు, విశ్రాంతిగృహాలు, అగ్నిమాపక, పోలీసుస్టేషన్, ఆరోగ్యకేంద్రం, దుకాణాల సముదాయం, ఘనవ్యర్థాల నిర్వహణ, విద్యుత్ సబ్‌స్టేషన్ వంటి నిర్మాణాలు చేపడతారు. వంద అడుగుల ఎత్తులో 19,375 చదరపు అడుగుల స్థలంలో నిర్మించే టవర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ఇందులో 4 అంతస్తులను వ్యాపార సంస్థలకు కేటాయిస్తారు. ఆరు హై-స్పీడ్ ప్యాసింజర్ లిఫ్టులు, హెలిప్యాడ్‌లు ఉంటాయి. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ వాణిజ్య, ఎగుమతి సంస్థలకు లీజుపై స్థలాలను కేటాయించనున్నారు. రూ.350 కోట్లను భూసేకరణకు వెచ్చిస్తున్నారు. రూ.1,694.74 కోట్లతో నిర్మాణ పనులు, ఐటీ సౌకర్యాలు కల్పిస్తారు.

## ఇజ్రాయెల్ దాడిలో గాజా కకావికలం

**పాలస్తీనా ప్రజలకు నిలువనీడ లేకుండా పోతున్న దైన్యం**

**మళ్లీ వాడుకోలేని విధంగా మౌలిక సదుపాయాల ధ్వంసం**



**గాజాస్ట్రిప్(జనంసాక్షి):** గాజాలోకి చొచ్చుకుపోతోన్న ఇజ్రాయెల్ సైన్యం 50 శాతం భూభాగాన్ని అధీనంలోకి తెచ్చుకుంది. బెంజమిన్ నెతన్యాహు సేనలు గత నెల నుంచి హమాస్‌పై యుద్ధాన్ని తిరిగి ప్రారంభించడంతో పాలస్తీనా ప్రజలకు నిలువనీడ లేకుండా పోతోంది. ఇళ్లు, పొలాలు, ఇతర మౌలిక సదుపాయాలను మళ్లీ వాడుకోలేని విధంగా ధ్వంసం చేస్తున్నాయని హక్కుల సంఘాలు వెల్లడించాయి. దాంతో మిలిటరీ బఫర్ జోన్ ఇటీవల వారాల్లో రెట్టింపయింది. బందీలను విడిపించేందుకే ఈ స్థాయిలో ఒత్తిడి తీసుకువస్తున్నట్లు ఇజ్రాయెల్ చెప్తోంది. హమాస్ ఓడిపోయిన తర్వాత గాజాలో భద్రతాపరమైన నియంత్రణను కలిగి ఉంటామని ఇటీవల ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే ఈ కూల్చివేతల్లో భాగమైన ఒక సైనికుడు మాట్లాడుతూ.. "వారు ఇక్కడకు తిరిగి రావడానికి ఇంకా ఏమీ మిగల్లేదు. ఇక వారు ఎప్పటికీ తిరిగి రారు" అని పాలస్తీనా ప్రజలను ఉద్దేశించి మీడియాతో మాట్లాడారు. ఆ నేల బంజరు భూమిగా మారిపోతోందని వ్యాఖ్యానించారు. దీనిపై ఇజ్రాయెల్ సైన్యం స్పందించింది. తమ దేశాన్ని రక్షించుకోవడానికి, మరీ ముఖ్యంగా 2023లో హమాస్ దాడితో భయాందోళనల్లో చిక్కుకు పోయిన దక్షిణ ప్రాంతంలో భద్రతను మెరుగుపర్చుకోవడానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పింది. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు నేడు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను కలవనున్న నేపథ్యంలో గాజాపై టెల్ అవీవ్ వరుస దాడులకు పాల్పడుతుండడం గమనార్హం. ట్రంప్‌తో భేటీలో భాగంగా నెతన్యాహు హమాస్‌పై ఇజ్రాయెల్ యుద్ధం, బందీల విడుదల, ఇరాన్ అణుసంక్షోభం, తమ దేశంపై విధించిన 17శాతం టారిఫ్‌లపై చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గాజాలో యుద్ధం ప్రారంభమైనప్పటినుంచి నెతన్యాహు వాషింగ్టన్ పర్యటనకు వెళ్లడం ఇది నాలుగోసారి.కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగింపుపై చర్చలకు సిద్ధమవుతున్న తరుణంలో గత నెల గాజాపై ఇజ్రాయెల్ వైమానిక దాడులతో విరుచుకుపడిన సంగతి తెలిసిందే. ఆ కొనసాగింపునకు హమాస్ అంగీకరించని కారణంగానే దాడులు జరిపినట్లు చెప్పారు. ఈ దాడులతో ఇజ్రాయెల్ తమ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి బందీల ప్రాణాలను ప్రమాదంలో పడేసిందని పేర్కొంది. దీనికి తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించింది. ఇక్కడ అప్పటి నుంచి కాల్పుల విరమణ ఒప్పందం పక్కనపడిపోయింది. ఈ క్రమంలో ఇజ్రాయెల్ సైన్యం గాజాలోకి చొచ్చుకుపోతోంది. నెతన్యాహు అమెరికా పర్యటనలో నేపథ్యంలో తాజాగా జరిగిన దాడుల్లో 57 మంది కోల్పోయారు. 137 మంది గాయపడ్డారు. 18 నెలల ఘర్షణలో 50వేల మందికి పైగా గాజా పౌరులు మరణించారని హమాస్ వెల్లడించింది.

## దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల కేసు..

**ఏప్రిల్ 8న తీర్పు**

**హైదరాబాద్(జనంసాక్షి):** దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల కేసులో మంగళవారం (ఏప్రిల్ 8) తెలంగాణ హైకోర్టు తీర్పు ఇవ్వనుంది. 2013లో జరిగిన పేలుళ్లలో 18 మంది మృతి చెందగా.. 130 మందికి గాయాలయ్యాయి. ఈ కేసులో ప్రధాన నిందితుడు యాసిన్ బత్కల్ సహా ఐదుగురికి 2016లో ఎన్ఐఏ ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఉరిశిక్ష విధించింది. దీనిపై ముద్దాయిలు హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం మంగళవారం తీర్పు వెలువరించనుంది. ఇప్పటికీ బత్కల్ పరారీలోనే ఉన్నాడు.

## కొందరు అధికారుల తీరుతో అంధుల జీవితం మసకబారుతోంది

**తెలంగాణ దివ్యాంగుల శాఖ అధికారుల తీరుపై**

**హైకోర్టు జడ్జి జస్టిస్ నగేష్ భీమపాక తీవ్ర ఆగ్రహం**

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణ దివ్యాంగుల శాఖ అధికారుల తీరుపై హైకోర్టు జడ్జి జస్టిస్ నగేష్ భీమపాక తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అంధులను కోర్టుల చుట్టూ తిప్పించడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. కొందరు అధికారులే నిజమైన అంధులని ఆయన వ్యాఖ్యానించారు. అన్యాయంగా ఉద్యోగాల నుంచి తొలగించారని కొందరు అంధ ఉద్యోగులు హైకోర్టును ఆశ్రయించారు. వేరువేరు కారణాలతో తొలగించడంపై 8 ఏళ్లుగా వారు న్యాయపోరాటం చేస్తున్నారు. వారంతా కోర్టుల చుట్టూ తిరగడానికి కారణమైన అధికారులపై విచారణ సందర్భంగా న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. అధికారుల తీరుతో కొందరి అంధుల ఉద్యోగ జీవితం మసకబారుతోందని ధర్మాసనం పేర్కొంది

### అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహ ఏర్పాటు కోసం

# నేడు ఎమ్మెల్సీ కవిత దీక్ష

- ఇందిరా పార్కు వద్ద తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో భారీ దీక్ష
- ఏర్పాట్లను పరిశీలించిన జాగృతి, యూనైటెడ్ పూలే ఫ్రంట్ నాయకులు



హైదరాబాద్, ఏప్రిల్ 7 (జనంసాక్షి) : అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మంగళవారం దీక్ష చేపట్టనున్నారు. తెలంగాణ జాగృతి, యూనైటెడ్ పూలే ఫ్రంట్ సంస్థలు సంయుక్తంగా నిర్వహించనున్న ఈ దీక్ష ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుంది. దీనికి సంబంధించి సోమవారం నాడు తెలంగాణ జాగృతి నాయకులు నవీన్ ఆచారి, యూపీఎఫ్ కో కన్వీనర్ బొళ్ల శివ శంకర్ నేతృత్వంలో నాయకులు ఇందిరా పార్కు వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. బీసీల ఆత్మ బంధువు పూలే విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ చాలా కాలం నుంచి ఎమ్మెల్సీ కవిత పోరాటం చేస్తున్న విషయం విధితమే. పలు సార్లు ధర్నాలు, దీక్షలు నిర్వహించడమే కాకుండా విగ్రహ ఏర్పాటు ఆవశ్యకతపై పలు జిల్లాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ ను రెండు సార్లు కలిసి వినతి పత్రాలు కూడా అందించారు. అయినప్పటికీ ప్రభుత్వంలో చలనం లేకపోవడంతో పోరాటాన్ని ఉధృతం చేశారు. ఈ నెల 11న పూలే జయంతిలోగా ప్రభుత్వం విగ్రహం ఏర్పాటుపై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

ఇందిరా పార్కు వద్ద బొళ్ల శివ శంకర్ విలేకరులతో మాట్లాడుతూ.... బీసీల విషయంలో ప్రభుత్వం చిన్న చూపు తగదని సూచించారు. బీసీల ఆరాధ్య దైవమైన పూలేను చట్టసభల ఆవరణలో ఏర్పాటు చేసి గౌరవించాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్ ను ప్రభుత్వం విస్మరిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నాయకత్వంలో పోరాటాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. బీసీల అంశాలు, సమస్యలపై అనేక జిల్లాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలను నిర్వహించామని, వివిధ రూపాల్లో ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నామని వివరించారు. బీసీలను మోసం చేస్తూ సహించేదే లేదని హెచ్చరించారు. ఎమ్మెల్సీ కవిత దీక్షకు వేలాది మంది ప్రజలు, బీసీలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాగృతి నాయకులు నవీన్ ఆచారి , శ్రీధర్ రావు, పెంటా రాజేష్ , యునైటెడ్ ఫుల్ ఫ్రంట్ నాయకులు అలకుంటల హరి, గోపు సదనందు, మారయ్య, నిమ్మల వీరన్న, విజేందర్ సాగర్ , డి నరేష్ కుమార్, అశోక్ యాదవ్ , లింగం శాలివాహన , పుష్ప చారి , తదితరులు పాల్గొన్నారు

# దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గించడానికే..

- పార్లమెంటరీ పునర్విభజనతో బీజేపీకి ఆధిపత్యం
- తెలంగాణ జనసమితి పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం
- 'పార్లమెంటరీ నియోజకవర్గాల పునర్విభజన - దక్షిణ భారత భవిష్యత్తు'పై సెమినార్





హైదరాబాద్, ఏప్రిల్ 7 (జనంసాక్షి) : దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గించడానికే కేంద్రంలోని బీజేపీ సర్కారు పార్లమెంటరీ పునర్విభజన అంశాన్ని లేవనెత్తిందని తెలంగాణ జనసమితి పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం విమర్శించారు. తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్ బేగంపేటలోని టూరిజం ప్లాజాలో సోమవారం జరిగిన "పార్లమెంటరీ నియోజకవర్గాల పునర్విభజన– దక్షిణ భారత భవిష్యత్తు" అనే రాష్ట్రస్థాయి సెమినార్‌లో వివిధ రాజకీయ పార్టీల నేతలు, సామాజిక కార్యకర్తలు, విశ్లేషకులు పాల్గొని బిజెపి తీసుకువస్తున్న పార్లమెంటరీ పునర్విభజనపై ఆందోళనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన తెలంగాణ జన సమితి అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ, "ఈ పునర్విభజన కేవలం నియోజకవర్గాల సరిహద్దులు మార్చడమే కాదు, దేశ రాజకీయ భవిష్యత్తును రూపుదిద్దే కీలక ఘట్టం. దక్షిణాది రాష్ట్రాల ప్రజాస్వామిక ప్రాతినిధ్యాన్ని నెమ్మదిగా తగ్గించాలనే కుట్ర ఇది. ఇందుకు రాజకీయ శక్తులు ఎంతో సూటిగా పనిచేస్తున్నాయి. దీనిని ఎదుర్కొనాలంటే ప్రజలు, రాజకీయ పార్టీలు, విద్యావంతులు, సమాజ బలగాలు అన్ని కలసి పోరాటం చేయాలి" అని స్పష్టం చేశారు. టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ గౌడ్ మాట్లాడుతూ మతం పేరుతో రాజకీయాలకు పాల్పడుతున్న బిజెపికి లౌకిక, ప్రజాస్వామ్య రాజకీయపార్టీలు తగిన బుద్ధి చెప్పాలన్నారు. మోదీ పదవీవ్యామోహ పిశాచి అని, అందుకే ఆయన శాశ్వతంగా అధికారంలో ఉండేందుకు ప్రయత్నిస్తున్నారని, ఇందులో భాగంగానే దక్షిణాధి రాష్ట్రాలకు అన్యాయం చేసే విధంగా నియోజకవర్గాల పునీర్విభజన ప్రక్రియను చేపట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గాల పునీర్విభజన ప్రక్రియను చేపట్టకుండా అడ్డుకుంటామని, దక్షిణాది, తెలంగాణ రాష్ట్రానికి ఒక ఇంచు నష్టం జరగకుండా అడ్డుకుంటామని,అందుకు ప్రజాస్వామ్య బద్ధంగా ఎంతదూరమైనా వెళ్తామని హెచ్చరించారు. దక్షిణాది రాష్ట్రాలకు కనీసం 35 శాతం అధికంగా నియోజకవర్గాలను పెంచాలని, లేదా మరో 25 ఏళ్ల పాటు నియోజవకవర్గాల పునీర్విభజన అంశాన్ని వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పశ్మపద్మ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఏకపక్షంగా, నియంతృత్వంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. కేంద్రంలో తమ అధికారాన్ని మరింత సుస్థిరంగా చేసుకునేందుకు నియోజకవర్గాల పునీర్వభజన అంశాన్ని ఒక ఆయుధంగా మాల్చుకున్నదని ఆరోపించారు. కుటుంబ నియంత్రణ పాటించాలని కేంద్రం సూచనలను దక్షిణాధి రాష్ట్రాలు పాటించాయని, ఉత్తరాధి రాష్ట్రాలు పాటించలేదని, ఇప్పటికైనా కుటుంబ నియంత్రణను పూర్తిగా దేశ వ్యాప్తంగా అమలు చేయాలని, ఆ తర్వాతనే నియోజకవర్గాల పునర్వ్యభజన అంశంపైన ఆలోచన చేయాలని సూచించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గాల పునర్వ్యభజనను శాస్త్రీయ పద్ధతిన చేపట్టాలని లేదా నిష్పతి ప్రకారం చేపట్టాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ సీట్ల సంఖ్యను పెంచి, అందులో సగం సీట్లన ధమాషా పద్ధతిన ఎన్నికలు నిర్వహించాలన్నారు. సిపిఐ (ఎం.ఎల్.)న్యూడెమోక్రసి రాష్ట్ర నాయకులు కె.గోవర్ధన్ మాట్లాడుతూ భారతదేశాన్ని హిందూ దేశంగా ప్రకటించాలనే లక్షంగానే బిజెపి ప్రయత్నిస్తోందని, అందుకే ఉత్తరాధి, దక్షిణాది అనే ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొడుతోందని ఆరోపించారు. వీసీకే పార్టీ జాతీయ అధ్యక్షులు, చిదంబరం ఎంపీ డా. తిరుమావళవన్ మాట్లాడుతూ ప్రస్తుతం జరిగే పార్లమెంటు నియోజకవర్గాల పునర్విభజన అనేది దేశానికి అతి ముఖ్యమైనది. జనాభా ప్రాతిపదికన పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందన్నారు. మోడీ ప్రభుత్వం పునర్విభజన పేరుతో ఉత్తరాది రాష్ట్రాలలో ముఖ్యంగా ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల లోక్ సభ సీట్లను భారీగా పెంచాలని కుట్రలు చేస్తోందన్నారు. హిందూమతం ఒక వ్యక్తిగత విశ్వాసమైతే, హిందూత్వవాదం మాత్రం ఆర్ఎస్ఎస్ రాజకీయ ఐడియాలజీ అని, బీజేపీ దానిని ప్రయోజనంగా మార్చుకుంటోందని ఆవేదన వ్యక్తం చేశారు.

తమిళనాడు విల్లుపురం ఎంపీ డి. రవి కుమార్ మాట్లాడుతూ పునర్విభజనను కేంద్ర ప్రభుత్వం ఒక ఆయుధంగా ఉపయోగించాలని చూస్తోందని, గత ఎన్నికలలో '400 సీట్లు ఇస్తే రాజ్యాంగాన్ని మార్చుతాం' అని బీజేపీ నాయకులు ప్రకటించారని గుర్తు చేశారు. కానీ దేశ ప్రజలు దీనిని తిప్పికొడుతూ బీజేపీని 240 సీట్లకు పరిమితం చేశారని, ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలలో బీజేపీ అధికారంలోకి రావాలని తీవ్రంగా ప్రయత్నం చేసిందని తెలిపారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం దక్షిణాది రాష్ట్రాల ప్రజలందరూ ఏకతాటిమీదికి వచ్చి పోరాటం చేయాలని కోరారు. దళిత బహుజన ఫ్రంట్ నాయకులు కొరివి వినయ్ మాట్లాడుతూ ఎపిలో పవన్, జగన్, చంద్రబాబు లాంటి వారు బిజెపికి మారుపేరుగా ఎపిలో చెలామణి అవుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, టీజేఎస్ పార్టీ ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ పి.ఎల్. విశ్వేశ్వరరావు, అంబటి శ్రీనివాస్, టీజేఎస్ ప్రధాన కార్యదర్శులు దర్మార్జున్, బైరి రమేష్, పల్లె వినయ్, నిజ్జన రమేష్, ఆషప్ప, టీజేఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు నర్సయ్య, రాష్ట్ర యువజన అధ్యక్షుడు సలీం పాషా, విద్యార్థి విభాగం అధ్యక్షుడు అరుణ్ కుమార్, సీనియర్ పాత్రికేయులు కె. రామచంద్ర మూర్తి , ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన డా. సుధాకర్, సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ నేత కె. గోవర్ధన్, సీపీఐఎంఎల్ మాస్‌లైన్ అన్వేష్ , రైతు స్వరాజ్య వేదిక కన్వీనర్ కన్నెగంటి రవి, తెలంగాణ విద్యావంతుల వేదిక అధ్యక్షుడు అంబటి నాగయ్య, వీసీకే పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జీలకర శ్రీనివాస్, దళిత బహుజన ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు కొరివి వినయ్ కుమార్, సీడీఎస్ చైర్మన్ మల్లెపల్లి లక్ష్మయ్య, సీపీఐ కార్యదర్శి పశ్య పద్మ , ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 11న వరంగల్ జిల్లా నిరుద్యోగ యువతకు జాబ్ మేళా

- ఏర్పాట్లపై మంత్రి కొండా సురేఖ ఆరా
- టాస్కు సీఈఓ శ్రీకాంత్ సింహ, సీఆర్ఓ ప్రదీప్, ఓఎస్డీ, స్పెషల్ ఆఫీసర్ తో భేటీ
- జాబ్ మేళా విజయవంతం చేయాలని మంత్రి సురేఖ ఆదేశం



హైదరాబాద్ (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రత్యేక చొరవ తీసుకొని ఏప్రిల్ 11న వరంగల్ జిల్లా నిరుద్యోగ యువతీ, యువకులకు టాస్క్ సంస్థ సౌజన్యంతో ఏర్పాటు చేస్తున్న మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత అందరూ సద్వినియోగం చేసుకునే విధంగా ఏర్పాట్లు చేయాలని ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ మేరకు సోమవారం రాష్ట్ర మంత్రి కొండా సురేఖ హైదరాబాద్ లోని తన నివాసంలో జాబ్ మేళా నిర్వాహకులు, ఉన్నతాధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టాస్కు సీఈఓ శ్రీకాంత్ సింహ, సీఆర్ఓ ప్రదీప్ రెడ్డి, అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి ఓఎస్డీ నార్ల సుమంత్, స్పెషల్ ఆఫీసర్ శ్రీరాముల శ్రీనివాస్ పాల్గొన్నారు. కాగా, ఈ జాబ్ మేళకు హాజరవుతున్న కంపెనీల వివరాలు మంత్రి సురేఖకి వారు వివరించారు. అయితే, అత్యధిక నిరుద్యోగ యువతకి ఈ జాబ్ మేళను సద్వినియోగం చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి వారికి సూచించారు. జాబ్ మేళా కి హాజరయ్యే వారికి భోజనం, మంచి నీటి ఏర్పాటు చేయాలని, అందుకోసం తాను వ్యక్తిగతంగా ఆర్థికంగా కూడా సహకారం అందిస్తానని మంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం వేసవికాలం కావడంతో... ఎండలు బాగా ఉన్నాయని... జాబ్ మేళాకు హాజరయ్యే వారు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఉండాలంటే వైద్య సదుపాయం కూడా ఏర్పాటు చేయాలని మంత్రి చెప్పారు. అక్కడ రెండు లేదా మూడు అంబులెన్స్ కూడా జాబ్ మేళా వద్ద ఉంచాలని ఎవరికైనా నిరుద్యోగులకు ఆ సమయంలో అనారోగ్యం లేదా అస్వస్థత ఏర్పడితే వాటి ద్వారా వారికి వైద్య సదుపాయం అందించవచ్చని మంత్రి సూచించారు. జిల్లా కలెక్టర్, పోలీసులు, మున్సిపల్ అధికారులు, ఇతర అధికారులతో సమన్వయం చేసుకొని ఎటువంటి ఇబ్బంది రాకుండా పోలీస్ బందోబస్తు కూడా ఏర్పాటు చేసుకునేందుకు తగిన ప్రణాళికలు రచించాలని మంత్రి సురేఖ వెల్లడించారు. కాగా, వరంగల్ జిల్లా యువతీ యువకులందరూ మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొని, తమ పేరును నమోదు చేసుకొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే వివరాలను మంత్రి స్వయంగా తెలుసుకున్నారు. నిర్వాహకులు ఇటీవల మంత్రి చేత విడుదల చేయించిన పోస్టర్ లో ఉన్న క్యూఆర్ కోడ్ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులు ఎన్ రోల్ చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 11వ తేదీన ఉదయం 9:30 గంటల నుండి వరంగల్ లోని ఎంకే నాయుడు ఫంక్షన్ హాల్ లో ప్రారంభం అవుతుందని తెలిపారు.



# ప్రజా ఫిర్యాదులను పరిష్కరించండి

- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ ప్రతినిధి, (జనంసాక్షి) : ప్రజా ఫిర్యాదులను ఆలస్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. సోమవారం ప్రజా ఫిర్యాదులో భాగంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా హాజరై ఆర్జీ దారులనుంచి ఫిర్యాదులను తీసుకున్నారు. మొత్తం 111 వచ్చాయి. గతంలో ఎలుగుబంటి దాడిలో గాయపడిన తలమడుగు మండలం లోని వ్యక్తికి 5 లక్షల రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ రాజర్షి షా గ్రీవెన్స్ లో అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలకు సంబంధించి విద్యా, వైద్యం, మున్సిపల్, ఈడీ ఎస్సీ కార్పొరేషన్, విద్యుత్తు, పంచాయితి, రెవెన్యు, మహిళా శిశు సంక్షేమ శాఖ, తదితర శాఖల నుండి వచ్చిన దరఖాస్తులను స్వీకరించి సంబంధిత అధికారులకు తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

# వరిధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు

- అకాల వర్షాల నుండి ధాన్యాన్ని రక్షించుకోవడానికి అవసరమైన టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలి
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




మంచిర్యాల ప్రతినిధి ఏప్రిల్ 07 (జనంసాక్షి) : ప్రభుత్వ ఆదేశాల మేరకు వరిధాన్యం కొనుగోలు కొరకు రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం మంచిర్యాల జిల్లాలోని నస్పూర్‌లోని గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా వ్యవసాయ అధికారి కల్పన, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి జిల్లా గ్రామీణాభివృద్ధి, పౌరసరఫరాలు, వ్యవసాయ, సహకార, రవాణా, మార్కెటింగ్ శాఖల అధికారులు, మెప్మా అధికారులతో కలిసి యాసంగి 2024–25 వరిధాన్యం కొనుగోలుపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల మేరకు రైతుల వద్ద నుండి నాణ్యమైన వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. అకాల వర్షాల నుండి ధాన్యాన్ని రక్షించుకోవడానికి అవసరమైన టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని, ప్రతి కొనుగోలు కేంద్రంలో కనీసం 25 టార్పాలిన్లు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ధాన్యం తూకం చేయడానికి ముందే సంబంధిత రైతు వద్ద నుండి కూపన్, బ్యాంక్ పాస్ పుస్తకం, ఆధార కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం నకలు ప్రతులను తీసుకోవాలని, ఈవివరాలను ట్యాబ్ లో నమోదు చేసి ధాన్యం కొనుగోలు చేసి రశీదు జారీ చేయాలని తెలిపారు. సన్నరకం ధాన్యం నిల్వ చేసే గోనె సంచులను ఎర్ర రంగు దారంతో, దొడ్డురకం ధాన్యం నిల్వ చేసే గోనె సంచులను ఆకుపచ్చ రకం దారంతో కుట్టువేయాలని, సన్నరకం ధాన్యం నింపే గోనె సంచులను 'ఎస్' అని ముద్రించడంతో పాటు కొనుగోలు కేంద్రం కోడ్ వ్రాయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలు నీరు నిల్వ లేని ఎత్తైన ప్రదేశాలలో వాహన రాకపోకలకు అనువుగా ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో కేంద్రం పేరు, కోడ్, మద్దతు ధర, నాణ్యత ప్రమాణాలతో కూడిన ప్లెక్సీ ఏర్పాటు చేయాలని తెలిపారు. బ్యాంక్ గ్యారంటీ ఇచ్చిన వారికి, సి.ఎం.ఆర్. డెలివరీ సకాలంలో చేసిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం కేటాయింపు జరుగుతుందని తెలిపారు. గన్నీ సంచుల నిర్వహణ పక్కదారి పట్టకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య సభ్యులు, ఎ.పి.ఎం.లు, సి.సి.లు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శులు, పర్యవేక్షక అధికారులు, రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వే చేసిన డబ్బులు ఇవ్వట్లే..!

- జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పనిలో 1905 మంది
- చెల్లించాల్సింది రూ. కోటి 55లక్షలు..
- 5 నెలలుగా ఎదురుచూపులు..
- ఆవేదన చెందుతున్న ఎన్యుమరేటర్లు..
- సూపర్ వైజర్లు, ఆపరేటర్లు కూడా..
- అధికారులు చొరవ చూపాలని వేడుకోలు..



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ముగిసి ఐదు నెలలు కావస్తోంది.. తాత్కాలిక పద్ధతిలో ఎన్యుమరేటర్లను, సూపర్ వైజర్లను, ఆపరేటర్లను నియమించుకున్న అధికారులు వారికి డబ్బులు చెల్లించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.. నియమ నిబంధనల ప్రకారం జిల్లాలో మొత్తం 1905 మంది పని చేయగా, వారికి రూ. కోటి 55లక్షలు చెల్లించాల్సి ఉంది.. 5 నెలలుగా డబ్బులు రాక పోవడంతో జిల్లాలోని ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లు, ఆపరేటర్లు ఆవేదన చెందుతున్నారు.. అధికారులు చొరవ చూపాలని తమకు సకాలంలో డబ్బులు అందించాలని బాధితులు కోరుతున్నారు..

ప్రజల 'సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల' సమగ్ర ముఖచిత్రం ఆవిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం గత నవంబర్ లో సర్వే నిర్వహించిన విషయం తెలిసిందే. కాగా ఖచ్చితమైన సంఖ్య రాబట్టడానికి పెద్ద ఎత్తున యంత్రాంగాన్ని రంగంలోకి దించింది. ప్రభుత్వ ఉపాధ్యాయులు సహా వివిధ శాఖల నుంచి సూపర్ వైజర్లను, ఎన్యుమరేటర్లను, డాటా ఎంట్రీ ఆపరేటర్లను యుద్ధప్రాతిపదికన నియమించారు. జనాభా లెక్కల ప్రకారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో సర్వేకు సంబంధించిన ఫారాలను జిల్లా ఆఫీసర్లు సూపర్వైజర్లకు, ఎన్యుమరేటర్లకు అందించారు. పదిహేను రోజుల్లో సర్వే పూర్తి చేయాలని, అందుకు ఎన్యుమరేటర్లకు ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున, సూపర్ వైజర్లకు రూ.12వేల చొప్పున, ఆపరేటర్లకు ఒక్కరి జాబితా డాటా ఎంట్రి చేస్తే రూ.13రూ.ల చొప్పున చెల్లించడం జరుగుతుందని అప్పట్లో జిల్లా అధికారులు చెప్పి ఇంటింటి సర్వే చేయించారు.

### సర్వే నిర్వహణ సాగిందిలా..


సర్వేలో మొత్తం 75 ప్రశ్నలు ఏర్పాటు చేశారు. వీటి నుంచి సమాచారం ఎన్యుమరేటర్లు వివరాలు సేకరించారు. ఇందులో 56 ప్రధాన ప్రశ్నలు ఉండగా, మరో 19 అనుబంధ ప్రశ్నలు ఉన్నాయి. మొత్తం రెండు పార్టులు అంటే పార్టు–1, పార్టు–2గా ఉండి ఎనిమిది పేజీల్లో మొత్తం సమాచారం పూరించారు. పార్టు–1లో కుటుంబ యజమాని, సభ్యుల వ్యక్తిగత వివరాలు ఉన్నాయి. అంటే సాధారణ, విద్య, ఉద్యోగ, ఉపాధి, భూములు, రిజర్వేషన్ ప్రయోజనాలు, వలసలు, రాజకీయ సమాచారం సేకరించారు. అలాగే పార్టు–2లో కుటుంబ సభ్యుల వివరాలను సేకరించి, 17 ప్రశ్నల్లోని ఏడు ప్రధాన ప్రశ్నలను, మిగిలిన అనుబంధ ప్రశ్నలను సేకరించి పూర్తి చేశారు. సర్వే పూర్తి కాగానే, డాటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించి, సర్వే వివరాలను ఎంట్రీ చేయించారు.

### పాల్గొన్నది 1905 మంది.. చెల్లించాల్సింది రూ. కోటి 55లక్షలు..

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో వివిధ శాఖల నుండి 1030 మంది సూపర్ వైజర్లు, ఎన్యుమరేటర్లు, 875 మంది డాటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొని పని పూర్తి చేశారు. వీరిలో సూపర్ వైజర్లకు, ఎన్యుమరేటర్లకు కలిపి మొత్తం రూ. కోటి 23లక్షలు, డాటా ఎంట్రి ఆపరేటర్లకు రూ. 32లక్షలు చెల్లించాల్సి ఉంది. సర్వే పూర్తవగానే డబ్బులు అకౌంట్లలో పడుతాయని ముందుగానే చెప్పిన అధికారులు ఆ తరువాత రేపు, మాపు అంటూ ముఖం చాటేస్తున్నారు. ఇప్పటికీ సర్వే పూర్తయి సుమారు ఐదు నెలలు కావస్తున్నా ఇంతవరకు డబ్బులు రాకపోవడంతో బాధితులు ఆందోళన చెందుతున్నారు.

### అధికారులు చొరవ చూపాలి..

అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సకాలంలో డబ్బులు చెల్లించేలా చొరవ చూపాలని జిల్లాలోని సర్వే చేసిన బాధితులు చెబుతున్నారు. జిల్లాలో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించి ఐదు నెలలు కావస్తున్నా, ఇంతవరకు డబ్బులు పడకపోవడం విచారకరమని వాపోతున్నారు. కొన్ని జిల్లాల్లో సర్వేలో పాల్గొన్న సిబ్బందికి డబ్బులు చెల్లించినప్పటికీ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మాత్రం ఇప్పటివరకు చెల్లించకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. సంబంధిత అధికారులను పలుమార్లు అడుగుతున్నా.. ప్రాసెస్ పూర్తయిందని, అప్రూవ్ కాగానే పేమెంట్ చేస్తామని చెబుతున్నప్పటికీ, నెలల తరబడి అదే సమాధానం చెబుతుండడంతో ప్రతిరోజు ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని బాధితులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి జిల్లాలో సర్వేలో పాల్గొన్న అందరికీ సకాలంలో డబ్బులు చెల్లించేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.



భారతదేశంలో బిజెపి గత పదకొండేళ్లు గా అధికారంలో ఈ 11 ఏళ్లలో కేంద్ర ప్రభుత్వానికి మైనార్టీ లే టార్గెట్గా పెట్టుకొని నానా యాగి చేస్తున్నారు. ముస్లింల మసీదు కింద దర్గాల కింద మందిర్లను వెతకడం,కొనసాగిస్తూనే, మరోవైపు వారి గల్లీలలో సైతం గొడవలు రెచ్చగొట్టడానికి దారి వెతకడం , రోడ్ల మీద నమాజులు, చేస్తున్నారని, ఇంకా రక రకాలు గా ఆరోపణలు చేస్తూ, బుల్డోజర్ లతో ఇండ్లు, ఆస్తులు నేల మట్టం చేయడం, చూసాము! గోమాంసం తిన్నారని ఆరోపిస్తూ మనుషులను కాల్చి చంపేయడం లాంటివి జరుగుతున్నాయి.

# మైనార్టీలే పక్కా టార్గెట్

ఏకంగా వక్ బోర్డు మీద దృష్టి పెట్టి చివరికి పార్లమెంట్లో బిల్లు తీసుకువచ్చి సవరణ చేసిపడేశారు. ఇప్పుడు క్రిస్టియన్ల వెంటపడ్డారు. క్యాథలిక్ సంస్థలకు ఎసరు పెట్టే పరిస్థితి వచ్చింది. క్యాథలిక్ సంస్థల వద్ద చర్చిలతో సహా 17 కోట్ల 29 లక్షల ఎకరాల భూమి ఉందని ఆర్ఎస్ఎస్ వెబ్సైట్లో ఒక ఆర్టికల్ లో పేర్కొనడం జరిగింది. విషయం బయటకి పొక్కడంతో ఆ వెబ్సైట్ నుంచి ఆర్టికల్ ను తీసేశారు. రైల్వే ల వద్ద 33 లక్షల ఎకరాల భూమి ఉంది. సైన్యం ఆధీనంలో 17 లక్షల ఎకరాల భూమి ఉంది. ఇక వక్ఫ్ బోర్డ్ వద్ద తొమ్మిది లక్షల 40,000 ఎకరాల భూమి ఉంది. అన్నిటికంటే ఎక్కువ క్యాథలిక్ సంస్థల వద్ద ఏడు కోట్ల హెక్టార్ల భూమి ఉందని ఇప్పుడు వాదిస్తున్నారు. దీని అర్థం క్రిస్టియన్ మైనార్టీలను ఇక బిజెపి టార్గెట్గా పెట్టుకున్నది.

**ఆదివాసీ భూముల ఆక్రమణ సంగతి?**

నిజానికి అన్నింటికంటే ఎక్కువ ఆదివాసీల కు చెందిన భూములను కేంద్ర ప్రభుత్వం, మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మిత్రులైనటువంటి అంబానీ, ఆదాని లాంటి వారికి ప్రాజెక్టుల పేరిట అభివృద్ధి పేరిట వికాసం పేరిట అప్పజెప్పి ఆదివాసులను భూములు లేకుండా చేసిన పరిస్థితి ఝూరండ్, ఛత్తీస్గడ్ ఒడిస్సా, మధ్యప్రదేశ్, రాజస్థాన్, లాంటి ప్రాంతాల్లో మనకు స్పష్టంగా కనబడుతుంది. కార్పొరేట్లకు ప్రభుత్వ రంగాన్ని దారా దత్తం చేసే కార్యక్రమం గత 11 ఏళ్ల నుంచి కొనసాగుతున్నది. 116 ప్రభుత్వ రంగాల వద్ద భూములు ఉన్నాయి. వాటిని, ఆ సంస్థలను, బొగ్గు బ్లాక్ లను,అన్నింటిని ప్రైవేటు పెట్టుబడిదారులకు 2025 వరకు అప్పజెప్పి ఆరు లక్షల కోట్లు సంపాదించాలనే టార్గెట్ ను కేంద్ర ప్రభుత్వం పెట్టుకున్నది. దాని కార్యక్రమం కొనసాగుతున్నది. మరోవైపు 2025 నుంచి మరొక పది ఏండ్ల పాటు ఈ కార్యక్రమాన్ని కొనసాగించి పది లక్షల కోట్లు అర్జించ డానికి కేంద్రం నిర్ణయం తీసుకున్నది. ఆ మేరకు ఆ వైపు నుంచి కార్యక్రమం కొనసాగుతున్నది. ఆదివాసీ ప్రాంతాల లో అక్కడి బొగ్గు ,ఇతర ఖనిజాల పై నిగావేసిన ఆదానిలాంటి వారికి ఆదివాసీల భూములను ధార దత్తం చేశారు. గత పది ఏండ్లు గా ఆదివాసీలు తమ భూముల ఆక్రమణ పైన ప్రభు త్వ విధానల కు వ్యతిరేకంగా ఝూరండ్ లాంటి ప్రాంతాల్లో చత్తీస్గడ్ లో ఆందోళనలు చేస్తున్నారు. ఆందోళన లను ప్రభుత్వాలు అణిచివేస్తున్నాయి.

**ఆదివాసీల మీద ఎందుకు మాట్లాడరు**

ఆదివాసీల ప్రాంతాల కబ్జాల గురించి కేంద్రం మాట్లాడదు. వారిని వారి భూమి హక్కుల నుంచి బేదఖల్ చేస్తున్న విషయం, గిరిజన, ఆదివాసీ హక్కుల ఉల్లంఘనల ఆరోపణల మీద కూడా ఒక్క మాట కూడా మాట్లాడలేదు. దొడ్డా లో అదానీ 55 శాతం ఆదివాసీల భూములను స్వాధీనం చేసుకున్నారు. అభివృద్ధి పేరిట 23% రోడ్ల పేరు మీద 20 శాతం ఇలా ఆదివాసి ప్రాంతాల భూములను కబ్జా చేసుకోవడం జరిగింది. 1927 లో బ్రిటిష్ ప్రభుత్వం ఇండియన్ చర్చి యాక్ట్ తీసుకొని రావడం జరిగింది. 1965లో భారత ప్రభుత్వం ఇందుకు సంబంధించి సర్కులర్ జారీ చేయడం జరిగింది. ఇందులో భూములను ప్రభుత్వం ఆక్రమణలకు గురికాకుండా గుర్తైన వాటిని స్వాధీనం చేసుకునే విధంగా పేర్కొనడం జరిగింది. అయితే దాని ప్రభావం ఎక్కువగా లేదు. ఆదివాసీల ప్రాంతాల లో టూరిజం పేరిట, లగ్జరీ సౌకర్యాలు, హెూటల్లు, ఏర్పాటు పేరిట పెట్టుబడిదారులకు భూములను దారా దత్తం చేశారు. ఈ విషయాలను ఎవరు కాదనగలరు? ఇప్పుడు క్రిస్టియన్ల వెంట పడ్డారు. వారి ఆస్తుల విలువ 20 వేల కోట్లు ఉందని అంటున్నారు. ఒక రిలీజియన్ కు చెందిన ధార్మిక ట్రస్ట్ ల ఆస్తుల పైన నిఘా నేత్రం ఎప్పటి నుంచో పెట్టిన ఆర్ఎస్ఎస్, సంఘ్ పరివారం లు బీజేపీ అధికారం లోకి రాగానే తమ మైనారిటీ హక్కులను కాలరాసే ఏజెండాకు శ్రీకారం చుట్టారు. సమయం చూసి దెబ్బ కొడుతున్నారు. పార్లమెంట్లో మెజార్టీ లేకున్నా ఏ ఎండకు ఆ గొడుగు పట్టే తెలుగుదేశం పార్టీ జేడీయు మాజీ ప్రధాని దేవగౌడ ,కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్, జయంత్ చౌదరి లాంటి వారి మద్దతు తీసుకొని బిజెపి ఆమోదం చేసుకుంటున్నది. ఈ టోటల్ మైనారిటీల కు జరుగుతున్న అన్యాయానికి ప్రత్యక్షంగా పరోక్షంగా బిజెపి మిత్రపక్షాలు, తమని తాము సెక్యులర్ గా చెప్పుకుంటూ మతోన్మాదం వ్యవహారం కు మద్దతిస్తున్న చంద్రబాబు లాంటి ఘనులే కారణం అవుతున్నారంటే అతిశక్తి కాదు. ముస్లింల క్యాథలిక్ల ఆధీనంలో ఉన్న ట్రస్ట్ ల భూముల సంగతి సరే, ఆదివాసీల భూముల ఆక్రమణ సంగతి ధారాధాత్తం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంగతి ఏమిటో ఒకసారి ప్రశ్నించాలి? కాంగ్రెస్ పార్టీ సహా ఇండియా కూటమి కదలి ముందుకు కేంద్రాన్ని నిలదీయాలి!



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు,
9951865223,






ఎక్సైజ్ డ్యూటీ అనేది కేంద్ర ప్రభుత్వం విధించే పన్ను, ఇది పెట్రోల్ మరియు డీజిల్ ధరలలో ప్రధాన భాగంగా ఉంటుంది. ఈ పన్ను ముడి చమురు ధరలతో పాటు, రాష్ట్రాలు విధించే వ్యాట్ (వాల్యూ యాడెడ్ ట్యాక్స్) కలిసి చివరి రిటైల్ ధరను నిర్ణయిస్తుంది. ప్రస్తుతం (ఏప్రిల్ 2025), ఎక్సైజ్ డ్యూటీ లీటరుకు రూ.2 పెరిగింది, కానీ ఈ భారాన్ని చమురు కంపెనీలు భరించడంతో వినియోగదారులపై ప్రభావం పడలేదు. గతంలో, 2014లో పెట్రోల్పై రూ.9.48 ఉన్న డ్యూటీ ఇప్పుడు రూ.32కి పైగా, డీజిల్పై రూ.3.56 నుంచి రూ.32కి పెరిగింది. ఈ పెరుగుదల వల్ల ప్రభుత్వ ఆదాయం గణనీయంగా పెరిగింది, కానీ ధరలు పెరిగినప్పుడు సామాన్యులపై రవాణా, వస్తుధరల భారం పడుతుంది.


# బండ భారం

## పెట్రోల్, డీజిల్ ఎక్సైజ్ డ్యూటీ పెంపు

**సామాన్యులపై డొమెస్టిక్ గ్యాస్ భారం**

**డొమెస్టిక్ గ్యాస్ ధరలు అంతర్జాతీయ చమురు ధరలు, సబ్సిడీలు, పన్నులపై ఆధారపడతాయి. ప్రస్తుతం ఒక 14.2 కేజీ సిలిండర్ ధర రూ.800-1000 మధ్య ఉంది. గతంలో సబ్సిడీలు ఉండగా, ఇప్పుడు అవి తగ్గడంతో ఈ భారం నేరుగా కుటుంబాలపై పడుతోంది. ఎల్పీజీపై ఎక్సైజ్ డ్యూటీ, జిఎస్టి వంటి పన్నులు పెట్రోల్, డీజిల్ కంటే తక్కువగా ఉన్నప్పటికీ, అంతర్జాతీయ ధరల పెరుగుదల వల్ల వంట ఖర్చులు పెరిగి సామాన్యుల బడ్జెట్పై ఒత్తిడి పడుతోంది.**

కేంద్ర ప్రభుత్వం తాజాగా పెట్రోల్ మరియు డీజిల్పై ఎక్సైజ్ డ్యూటీని లీటర్కు రూ. 2 చొప్పున పెంచిన నిర్ణయం ఆర్థిక వ్యవస్థలో కీలక చర్చనీయాంశంగా నిలిచింది. అయితే, ఈ డ్యూటీ పెంపు ఉన్నప్పటికీ, రిటైల్ ధరలలో ఎటువంటి మార్పు ఉండదని, అంటే సామాన్య ప్రజలపై ఇంధన ధరల పెరుగుదల భారం పడదని ప్రభుత్వం స్పష్టం చేయడం ఊరటనిచ్చే అంశం. ఈ నిర్ణయం ఒకవైపు ప్రభుత్వ ఆదాయ వనరులను బలోపేతం చేయాలనే లక్ష్యాన్ని సూచిస్తుండగా, మరోవైపు సామాన్యుడి జీవన వ్యయంపై ఒత్తిడి పడకుండా చూసే సమతుల్య విధానాన్ని ప్రతిబింబిస్తోంది. ఈ నేపథ్యంలో, ఈ నిర్ణయం యొక్క సానుకూల, ప్రతికూల అంశాలను విశ్లేషిం చడం ద్వారా దాని దీర్ఘకాల ప్రభావాన్ని అంచనా వేయవచ్చు.



**ఆర్థిక నేపథ్యం మరియు ప్రభుత్వ లక్ష్యం**

ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో, అంతర్జాతీయ చమురు మార్కెట్లో ధరల అస్థిరత, ద్రవ్యోల్బ ణ ఒత్తిడి, మరియు దేశీయ ఆర్థిక సవాళ్లు ప్రభుత్వ ఆదాయ వనరులపై తీవ్ర ప్రభావం చూపు తున్నాయి. ఈ సమయంలో ఎక్సైజ్ డ్యూటీ పెంపు ద్వారా అదనపు ఆదాయాన్ని సమీకరించుకోవడం ప్రభుత్వానికి అనివార్యంగా మారింది. ఈ నిర్ణయం ద్వారా సంవత్సరానికి గణనీయమైన ఆదాయం ఆర్జించే అవకాశం ఉంది, దీనిని మౌలిక వసతుల అభివృద్ధి, సామాజిక సంక్షేమ కార్యక్రమాలు, లేదా ఆర్థిక లోటును తగ్గించడానికి వినియోగించవచ్చు. అయితే, ఈ ఆదాయాన్ని ఎలా ఉపయోగించనున్నారనే దానిపై ప్రభుత్వం స్పష్టమైన ప్రణాళికను వెల్లడించడం లేదు, ఇది ప్రజల్లో అనుమానాలకు తావిస్తోంది.

**సామాన్యుడిపై భారం లేకపోవడం ఎలా?**

ఎక్సైజ్ డ్యూటీ పెంపు సాధారణంగా రిటైల్ ధరల పెరుగుదలకు దారితీస్తుంది, ఇది సామాన్య ప్రజల జీవన వ్యయాన్ని పెంచుతుంది. కానీ, ఈసారి ఆ భారాన్ని ఆయిల్ కంపెనీలపై వేసి, రిటైల్ ధరలను స్థిరంగా ఉంచాలని నిర్ణయించడం ద్వారా ప్రభుత్వం సామాన్యుడి పక్షాన నిలిచినట్లు కనిపిస్తోంది. ఇది ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచడంలో కూడా సహాయపడవచ్చు, ఎందుకంటే ఇంధన ధరలు రవాణా, వస్తువుల ఉత్పత్తి వంటి అనేక రంగాలపై ప్రత్యక్ష ప్రభావం చూపుతాయి. ఈ చర్య తాత్కాలికంగా ప్రజలకు ఊరటనిచ్చినప్పటికీ, దీర్ఘకాలంలో దీని సాధ్యాసాధ్యాలపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**ఆయిల్ కంపెనీలపై ఒత్తిడి**

ఈ నిర్ణయం వల్ల ఆయిల్ కంపెనీలు అదనపు భారాన్ని మోయాల్సి వస్తుంది. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు స్థిరంగా ఉన్నందున, కంపెనీలు ఈ భారాన్ని భరించగలవని ప్రభుత్వం భావిస్తున్నట్లు కనిపిస్తోంది. కానీ, భవిష్యత్తులో చమురు ధరలు పెరిగితే, ఈ కంపెనీలు ఆర్థిక ఒత్తిడిలో పడే అవకాశం ఉంది. అలాంటి పరిస్థితిలో, ఈ భారాన్ని ప్రజలపైకి బదిలీ చేయక తప్పని పరిస్థితి వస్తే, ఈ నిర్ణయం యొక్క ప్రయోజనం సందేహాస్పదమవుతుంది. అంతేకాక, ఆయిల్ కంపెనీల ఆర్థిక ఆరోగ్యం దెబ్బతినడం వల్ల దీర్ఘకాలంలో ఇంధన సరఫరా వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం కూడా ఉంది.

**దీర్ఘకాల వ్యూహం అవసరం**

ప్రస్తుత నిర్ణయం తాత్కాలిక ఉపశమనం కల్పించినప్పటికీ, ఇంధన ధరల సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం దీర్ఘకాల వ్యూహాన్ని రూపొందించాలి. పునరుత్పాదక ఇంధన వనరులను ప్రోత్సహించడం, ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచడం, మరియు ఇంధన సబ్సిడీలను సమర్థవంతంగా నిర్వహించడం వంటి చర్యలు ఈ దిశగా ముందడుగు వేయగలవు. అంతర్జాతీయ చమురు ధరలపై ఆధారపడటాన్ని తగ్గించడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థను మరింత స్థిరంగా మార్చవచ్చు. అలాగే, ఎక్సైజ్ డ్యూటీ నుంచి వచ్చే ఆదాయాన్ని ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు వినియోగిస్తే, ఈ నిర్ణయం పట్ల ప్రజల విశ్వాసం మరింత పెరుగుతుంది.

**పారదర్శకత యొక్క ప్రాముఖ్యత**

ఈ నిర్ణయం యొక్క విజయం ప్రభుత్వం యొక్క పారదర్శకతపై ఆధారపడి ఉంటుంది. ఎక్సైజ్ డ్యూటీ పెంపు ద్వారా సమీకరించిన నిధుల వినియోగం గురించి ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించడం ద్వారా అనుమానాలను తొలగించవచ్చు. అలాగే, ఆయిల్ కంపెనీలతో చేసుకున్న ఒప్పందాలు, ధరల స్థిరీకరణ విధానాల గురించి వివరణ ఇవ్వడం కూడా అవసరం. ప్రజలకు భరోసా కల్పించడంతో పాటు, ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడుకోవడం ఈ చర్య యొక్క నిజమైన లక్ష్యంగా ఉండాలి.

మొత్తంగా చూస్తే, పెట్రోల్ మరియు డీజిల్పై ఎక్సైజ్ డ్యూటీని రూ. 2 చొప్పున పెంచి, రిటైల్ ధరలను స్థిరంగా ఉంచాలనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయం ఒక సమతుల్య ప్రయత్నంగా కనిపిస్తోంది. ఇది తాత్కాలికంగా సామాన్యుడికి ఊరటనిచ్చినప్పటికీ, దీర్ఘకాలంలో దీని ప్రభావం ఆయిల్ కంపెనీల ఆర్థిక స్థితి, అంతర్జాతీయ చమురు ధరలపై ఆధారపడి ఉంటుంది. ఈ నిర్ణయాన్ని సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు, భవిష్యత్ ఇంధన విధానాలపై దృష్టి సారించడం ద్వారా ప్రభుత్వం ఈ చర్యను సార్థకం చేసుకోవచ్చు. పారదర్శకత, ప్రజా విశ్వాసం, మరియు ఆర్థిక స్థిరత్వం ఈ నిర్ణయం యొక్క విజయానికి మూలస్తంభాలుగా నిలవాలి.

**పెట్రోల్, డీజిల్పై ఎక్సైజ్ డ్యూటీ:**

ఎక్సైజ్ డ్యూటీ అనేది కేంద్ర ప్రభుత్వం విధించే పన్ను, ఇది పెట్రోల్ మరియు డీజిల్ ధరలలో ప్రధాన భాగంగా ఉంటుంది. ఈ పన్ను ముడి చమురు ధరలతో పాటు, రాష్ట్రాలు విధించే వ్యాట్ (వాల్యూ యాడెడ్ ట్యాక్స్) కలిసి చివరి రిటైల్ ధరను నిర్ణయిస్తుంది.

**ప్రస్తుత పరిస్థితి (ఏప్రిల్ 2025):**

తాజా సమాచారం ప్రకారం, కేంద్ర ప్రభుత్వం ఇటీవల పెట్రోల్ మరియు డీజిల్పై లీటరుకు రూ.2 చొప్పున ఎక్సైజ్ డ్యూటీని పెంచింది. అయితే, ఈ భారాన్ని వినియోగదారులపై వేయకుండా, చమురు కంపెనీలు భరించేలా నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. దీని వల్ల రిటైల్ ధరలు పెరగవు, కానీ ప్రభుత్వ ఆదాయం పెరుగుతుంది.

**గత ఉదాహరణలు:**

2014లో పెట్రోల్పై ఎక్సైజ్ డ్యూటీ లీటరుకు రూ.9.48 ఉండగా, ఇప్పుడు అది రూ.32కి పైగా పెరిగింది. అదేవిధంగా, డీజిల్పై రూ.3.56 నుంచి రూ.32కి పెరిగింది. ఈ పెరుగుదల వల్ల కేంద్ర ప్రభుత్వం 2014-15లో పెట్రోల్పై రూ.29,279 కోట్లు, డీజిల్పై రూ.42,881 కోట్లు సంపాదించింది, మరియు ఈ మొత్తం గత కొన్ని సంవత్సరాల్లో గణనీయంగా పెరిగింది.

**ప్రభావం:** ఎక్సైజ్ డ్యూటీ పెరిగినప్పుడు, సాధారణంగా ధరలు పెరిగి వాహనదారులు, రవాణా వ్యయం మీద ఆధారపడే వ్యాపారాలపై భారం పడుతుంది. అయితే, ఈసారి చమురు కంపెనీలు భరించడం వల్ల సామాన్యులపై ప్రత్యక్ష భారం తప్పింది.

# సౌత్‌కు డేంజరే!

సంఖ్యాబలంతో లోక్ సభ, రాజ్యసభలో వక్ఫ్ అమెండ్ మెంట్ బిల్లు-2025ను ఎన్డీఏ ప్రభుత్వం ఆమోదింపజేసుకున్నది. జేడీయూ, తెలుగుదేశం పార్టీ వంటి మిత్రపక్షాల సహకారంతో భారతీయ జనతాపార్టీ రెండు సభల్లోనూ బిల్ పాస్ అయ్యేలా జాగ్రత్తలు తీసుకున్నది. ఆ తర్వాత రాష్ట్రపతి ఆమోదం తెలపడంతో ఈ బిల్లు చట్టరూపం దాల్చింది. అయితే వక్ఫ్ బిల్లు విషయంలో దూకుడుగా వెళ్లిన బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ.. డీలిమిటేషన్ విషయంలోనూ అలాగే వ్యవహరించే అవకాశముంది. ఎన్డీఏ, ఇండియా ఏ కూటమిలో ఉన్నా.. సౌత్ స్టేట్స్ కలిసికట్టుగా పోరాడకపోతే... దక్షిణాది రాష్ట్రాలకు, అక్కడి ప్రజలకు తీరని నష్టం జరిగే ప్రమాదముంది. 2011 లేదా 2025లో చేపడుతారని భావిస్తున్న జనాభా లెక్కల ప్రకారం పునర్విభజన జరిగితే ఎంపీ స్థానాల సంఖ్య 800 నుంచి 1000 వరకు పెరగొచ్చు. అయితే ఈ ప్రక్రియలో ఉత్తరాది రాష్ట్రాలు ఎంతో లాభపడుతుండగా, దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గే ప్రమాదమున్నది. దీంతో భవిష్యత్తులో దక్షిణాది గళానికి విలువలేకుండాపోతుంది.

**సీట్ల సంఖ్య ఇలా..**

1951-52లో దేశ జనాభా 36 కోట్లు. అప్పుడు లోక్ సభ సీట్లు 489. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన జరిగిన 1971లో దేశ జనాభా 54 కోట్లు. అప్పుడు సీట్ల సంఖ్యను 545కు పెంచారు. 1976లో కుటుంబ నియంత్రణ కార్యక్రమం జోరుగా సాగుతున్నది. తాము జనాభాను నియంత్రిస్తే లోక్ సభ స్థానాల సంఖ్య తగ్గే ప్రమాదముందని అప్పట్లోనే దక్షిణాది రాష్ట్రాలు అనుమానం వ్యక్తం చేశాయి. దీంతో 1976లో ఎమర్జెన్సీ సమయంలో లోక్ సభ సీట్ల సంఖ్యకు మరో 25 ఏళ్లపాటు 1971 జనాభా లెక్కలనే పరిగణనలోకి తీసుకోవాలని 42వ రాజ్యాంగ సవరణచేశారు. 2001లో నియోజక వర్గాల పునర్విభజన జరగాల్సి ఉన్నా.. అప్పట్లో ప్రధానిగా ఉన్నా వాజ్ పేయి 84వ రాజ్యాంగ సవరణ చేశారు. లోక్‌సభ స్థానాల సంఖ్యను పెంచకుండా పునర్ వ్యవస్థీకరణ చేశారు. కొన్ని జనరల్ స్థానాలను ఎస్సీ, ఎస్టీ వర్గాలకు కేటాయించి.. వారి ప్రాతినిధ్యం పెంచారు. లోక్ సభ సీట్ల సంఖ్య పెంపు అంశాన్ని 2026కి వాయిదా వేశారు. దీంతో మూడో సారి అధికారంలోకి వచ్చిన బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ 2026లో ఎలాగైనా నియోజకవర్గాలను పునర్విభజించాలని భావిస్తున్నది. ప్రస్తుతం 2011 సెన్సెస్ మాత్రమే అందుబాటులో ఉన్నాయి. కరోనా కారణంగా 2021 జనగణనను వాయిదా వేశారు. కేంద్ర ప్రభుత్వం 2025లో జనగణన చేస్తుందనే ప్రచారం సైతం జరుగుతున్నది. జనగణనకు ఇంకా ఏడాది సమయం ఉన్నందున, 2021లో చేపట్టాల్సిన జనగణనను పూర్తి చేసి నియోజకవర్గాలను పునర్విభజిస్తారా? లేదా 2011 డేటాను పరిగణనలోకి తీసుకొని పునర్విభజన చేస్తారా అనేది కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వ నిర్ణయంపై ఆధారపడి ఉన్నది.

ఉత్తరాది రాష్ట్రాలు లాభపడేది ఇలా..

ఉత్తర్‌ప్రదేశ్‌లో ప్రస్తుతం సీట్ల సంఖ్య 80. పునర్విభజనతో ఆ రాష్ట్రంలో సీట్ల సంఖ్య 160కి పైగా పెరిగే అవకాశముంది. అంటే సీట్ల సంఖ్య దాదాపు రెట్టింపు అవుతుంది. ఆ రాష్ట్ర ప్రాతినిధ్యం 14.7% నుంచి 16 శాతానికి పెరుగుతుంది. రాజస్థాన్ లో ప్రస్తుతం 25 ఎంపీ సీట్లు ఉండగా, అవి కూడా 52కి పెరుగుతాయని అంచనా. ఇక్కడ కూడా సీట్లు రెట్టింపు అవుతున్నాయి. అలాగే బిహార్, ఇతర ఉత్తరాది రాష్ట్రాల్లో సీట్లు కూడా గణనీయస్థాయిలో పెరిగే అవకాశాలున్నాయి.



**దక్షిణాది నష్టపోయేది ఇలా..**

1952లో పార్లమెంట్ స్థానాల సంఖ్య 489 కాగా, ఇందులో దక్షిణాది వాటా 25.35 శాతం. 1967లో సీట్ల సంఖ్య 522కి కాగా, దక్షిణాది వాదా 24.13 శాతానికి పడిపోయింది. 1977లో సీట్ల సంఖ్య 545 కు చేరగా, దక్షిణాది సీట్ల వాటా 23.85 శాతానికి పడిపోయింది. అయితే ప్రస్తుతం డీలిమిటేషన్ తో తెలంగాణ లోక్ సభ సీట్ల సంఖ్య 17 నుంచి 39కి పెరిగే అవకాశముంది. అంటే పెరుగుదల 48 శాతం మాత్రమే. దీని ద్వారా పార్లమెంటులో తెలంగాణ ప్రాతినిధ్యం 3.1 శాతం నుంచి 3.3 శాతానికి చేరుకుంటుంది. అదే ఆంధ్రప్రదేశ్ ను తీసుకుంటే సీట్ల సంఖ్య 25 నుంచి 52కు పెరుగుతుండగా, ఏపీ వాటా మాత్రం 4.6 శాతం నుంచి 4.3 శాతానికి పడిపోతుంది. తమిళనాడులో 28 శాతం సీట్లు పెరగనుండగా.. కేరళలో కేవలం ఒక్క శాతం మాత్రమే సీట్లు పెరిగే అవకాశం ఉంది. ఇలా అయితే పార్లమెంటులో తమిళనాడు ప్రాతినిధ్యం 7.2 శాతం నుంచి 6.4 శాతానికి, కేరళ ప్రాతినిధ్యం 3.7 శాతం నుంచి 2.9 శాతానికి పడిపోతుంది.

**ఆందోళనకు కారణాలేమిటి?**

జనాభా ఆధారంగా డీలిమిటేషన్ జరిగితే ఉత్తరాదిలోని నాలుగైదు రాష్ట్రాల్లో సత్తా చాటగలిగిన పార్టీలు దేశంలో అధికారంలోకి వచ్చే అవకాశాలు ఎక్కువ. దీంతో దక్షిణాది రాష్ట్రాలు తమ హక్కులు కోల్పోయే ప్రమాదముంది. ఇప్పటికే జాతీయ భాష అంటూ హిందీని నెత్తిన రుద్దే ప్రయత్నం చేస్తున్నారు. అంతేకాకుండా నిధుల విషయంలోనూ మొదటి నుంచీ అన్యాయం జరుగుతున్నది. పార్లమెంటులో దక్షిణాది ప్రాతినిధ్యం తగ్గితే కేంద్రం నుంచి న్యాయం జరిగే అవకాశాలు చాలా తక్కువ.

**పోరాడితేనే..**

డీలిమిటేషన్ తో జరిగే నష్టంపై ఆందోళనలతో దక్షిణాదికి చెందిన మెజార్టీ పార్టీలు ఏకమై జేఏసీగా ఏర్పడి పోరాటానికి సిద్ధమయ్యాయి. ఇప్పటికే తమిళనాడులో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించి నిర్వహించారు. తెలంగాణ, కేరళ, పంజాబ్ ముఖ్యమంత్రులు రేవంత్‌రెడ్డి, పినరయి విజయన్, భగవంత్ మాన్, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీ.కె. శివకుమార్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇందులో పాల్గొన్నారు. ఒడిశా మాజీ సీఎం నవీన్ పట్నాయక్ సైతం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ మీటింగుకు హాజరయ్యారు. ఇక్కడ పలు తీర్మానాలను ఆమోదించి కేంద్రం ముందు ఉంచారు. ఇందులో ముఖ్యమైనది పార్లమెంట్ నియోజకవర్గాల సంఖ్యను మరో 25 ఏళ్లు మార్చకూడదు. అనంతరం డీ లిమిటేషన్ ను వ్యతిరేకిస్తూ తెలంగాణ అసెంబ్లీ సైతం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. జేఏసీ రెండో సమావేశాన్ని తెలంగాణలో నిర్వహించడానికి నిర్ణయం తీసుకున్నారు. అయితే పార్లమెంట్ లో వక్ఫ్ బిల్లుకు మద్దతు తెలిపిన ఏపీకి చెందిన తెలుగుదేశం, జన సేనతోపాటు అనుకూలంగానో, వ్యతిరేకంగానో ఎలా ఓటు వేశారో తెలియని గందరగోళంలో ఉన్న జగన్ పార్టీ సైతం ఈ జేఏసీలో యాక్టివ్ గా కనిపించడం లేదు. సీట్ల వాటాలో దక్షిణాదికి నష్టం జరిగితే అందులో ఆంధ్రప్రదేశ్ కూడా ఉంటుందని ఆ రాష్ట్ర రాజకీయ పార్టీల నాయకులు గుర్తించాలి. లేకపోతే ఆయా పార్టీల అధినేతలు ప్రజల ముందు ముద్దాయిగా నిలబడాల్సి ఉంటుంది.



ఫిరోజ్ ఖాన్,
సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్,
9640466464

# మళ్ళీ చిగురిస్తున్న

## భారత్-శ్రీలంక బంధాలు



భారత్-శ్రీలంక మధ్య సుదీర్ఘ చారిత్రక స్నేహ సంబంధాలు ఉన్నాయి. మానవీయ విపత్తులు, ఆర్థిక సంక్షోభాలు వచ్చినప్పుడల్లా ఒక పెద్దన్నగా భారత్ ముందుండి శ్రీలంకకు మద్దతు ఇచ్చిన దాఖలాలు అనేకం ఉన్నాయి. అయితే, గత దశాబ్దంలో మహిందా రాజపక్సే పరిపాలనలో ఈ ద్వైపాక్షిక సంబంధాల్లో కొన్ని అపోహలతో పగుళ్లు ఏర్పడ్డాయి. ఆ సమయంలో శ్రీలంక తొందరపాటుతో చైనా వైపు మొగ్గుచూపింది. ముఖ్యంగా "బెల్ట్ అండ్ రోడ్ ప్రాజెక్టు"లో భాగంగా "హంబంటొట పోర్టు"ను 99 సంవత్సరాల లీజుకు ఇవ్వడం చైనాకు వ్యూహాత్మక ఆధిక్యం ఇచ్చింది. దీని వల్ల శ్రీలంక భయంకరమైన అప్పుల వలలో చిక్కుకుంది.

ఈ సంక్షోభ పరిస్థితుల నుంచి విముక్తి పొందేందుకు శ్రీలంక ప్రజలు ఇటీవల మార్క్సిస్ట్ నాయకుడు 'అనుర కుమార దిసానాయికె' ను ప్రధానిగా ఎన్నుకున్నారు. ఆయన డిసెంబర్ 2024లో ఢిల్లీకి వచ్చినప్పుడు, భారత భద్రతకు వ్యతిరేకంగా తమ భూభాగాన్ని వాడనివ్వమని స్పష్టంగా హామీ ఇచ్చారు. ఇదే విషయాన్ని నిన్నటికి నిన్న ప్రధాని మోదీ శ్రీలంక పర్యటనలో కూడా ఆయన పునరుద్ఘాటించారు.

ఈ పర్యటనలో జరిగిన ఒప్పందాలు ద్వైపాక్షిక సంబంధాలకు కొత్త ఊపునిచ్చాయి. మోదీకి శ్రీలంక ప్రభుత్వం అత్యున్నత పౌర పురస్కారమైన "మిత్ర విభూషణ" ను అందజేయడం గౌరవదాయక పరిణామం. ఈ పురస్కారం భారత ప్రధాని ప్రదర్శిస్తున్న చొరవకు గుర్తింపుగా నిలిచింది. శ్రీలంకను మద్దతు ఇచ్చే దేశంగా భారత్ ఒక విశ్వసనీయ మిత్రుడిగా నిలుస్తోంది.

భౌగోళికంగా శ్రీలంక భారతీయ సముద్ర జల మార్గాల మధ్య కీలక స్థానంలో ఉంది. ఈ కారణంగా ఇది జియోపాలిటిక్స్‌లో వ్యూహాత్మకంగా కీలక ప్రాంతం. ఈ ఖాళీని చైనా పూర్తిగా ఆక్రమించకుండా ఉండేందుకు భారత్ జాగ్రత్తగా అడుగులు వేస్తోంది. ఈ దిశగా ఇటీవల జరిగిన రక్షణ ఒప్పందం ద్వారా భద్రతాపరమైన సహకారం మరింత బలపడనుంది. ప్రత్యేకించి త్రికోణమలె ప్రాంతాన్ని యుఏఈ తో కలిసి ఎనర్జీ హబ్‌గా అభివృద్ధి చేయాలన్న నిర్ణయం, 120 మెగావాట్ల సోలార్ ప్రాజెక్ట్ నిర్మాణం...ఇవన్నీ శ్రీలంక విద్యుత్ అవసరాలను తీర్చడంలో మైలురాళ్లుగా నిలుస్తాయి. ఆరోగ్యం, విద్య, వ్యవసాయం వంటి రంగాల్లోనూ ఇరు దేశాల మధ్య సహకార ఒప్పందాలు కుదిరాయి.

అయితే, భారత మత్స్యకారులపై శ్రీలంక నౌకాదళం తరచూ కాల్పులు జరిపిన ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇది రెండు దేశాల మధ్య మానవతా కోణంతో పరిష్కరించాల్సిన అంశం. ప్రధాని మోదీ సూచించినట్లుగా, ఈ విషయంలో శ్రీలంక ప్రభుత్వం దయాగుణంతో మానవతా దృక్పథంతో స్పందించాల్సిన అవసరం ఉంది.

2022లో శ్రీలంక తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నప్పుడు చైనా దాని భద్రతలకే ప్రాధాన్యత ఇచ్చి పక్కకు నిలబడ్డది. అదే



సమయంలో భారత్ మాత్రం నాలుగు బిలియన్ డాలర్ల ఆర్థిక సహాయాన్ని అందించి చక్కటి మిత్రధర్మాన్ని చాటింది. 2024 చివర నాటికి భారత్ గత ఆరు నెలల్లో %వి%100 మిలియన్లకు పైగా రుణాలను గ్రాంట్‌లుగా మార్చిన విషయాన్ని మోదీ ప్రకటించారు. ఈ చర్యలు శ్రీలంక పునరుద్ధరణకు తోడ్పడే ప్రయత్నాల్లో భాగమే.

ఇటీవలి పర్యటనలో ప్రధాని మోదీ శ్రీలంక తూర్పు ప్రావిన్సుల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి రూ.240 కోట్ల స్థానిక కరెన్సీ మద్దతునిచ్చేందుకు హామీ ఇచ్చారు. అంతేగాక, ఇప్పటికే ఉన్న రుణాలపై వడ్డీ భారం తగ్గించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అయితే ఈ సహకారం నిరంతరం కొనసాగాలంటే, శ్రీలంక ప్రభుత్వం అక్కడి తమిళుల ఆకాంక్షలను గౌరవించాలి. చట్టసమితి ప్రకారం ప్రావిన్సియల్ కౌన్సిల్ ఎన్నికలు నిర్వహించాల్సిన అవసరం ఉంది.

ఇక్కడ ఓ విమర్శనాత్మక కోణాన్ని కూడా గమనించాలి ు చైనా శ్రీలంకపై పెట్టుబడుల పేరిట వ్యూహాత్మక నియంత్రణ సాధించాలనే యత్నం చేసింది. ఈ రీతిలో శ్రీలంకను "డెబ్ ట్రాప్ డిప్లమసీ"లోకి నెట్టి, అంతర్గత రాజకీయాలకు కూడా ముడిపెట్టింది. ఇప్పుడు భారత్ ఈ ఖాళీని భర్తీ చేయడానికి కేవలం ఆర్థికంగా కాదు, మానవీయంగా కూడా ముందుకు వస్తోంది. కానీ దీన్ని రాజకీయంగా గౌరవప్రదంగా నిర్వహించాల్సిన బాధ్యత శ్రీలంక ప్రభుత్వం మీదే ఉంది. భారత్ చేసిన ఈ సహాయాన్ని ప్రగాఢ మైత్రీ బంధంగా మార్చాలి.

మొత్తానికి, మోదీ పర్యటన ద్వైపాక్షిక సంబంధాలకు కొత్త దిశనిచ్చింది. భద్రత, ఆర్థిక అభివృద్ధి, మానవ సంబంధాల పరంగా భారత్-శ్రీలంక మధ్య తిరిగి విశ్వాసం నెలకొంటోంది. అయితే ఇది స్థిరంగా ఉండాలంటే, పరస్పర గౌరవం, మానవతా విలువలు మార్గదర్శిగా నిలవాలి. ఇదే నిజమైన మిత్రత్వానికి పునాది అవుతుంది.



డాక్టర్ కోలాహలం
రామ్ కిశోర్
9849328496.

# కేసిఆర్ స్క్రిప్ట్ రాసి పంపుతే.. బండి చదువుతున్నట్టు ఉంది

**బిజెపిని బండి జనతా పార్టీ చేసుకో.. కానీ మా నాయకులను అంటే ఊరుకోం**

**సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఫైర్**



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 07 (జనంసాక్షి)**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రవర్తిస్తున్న తీరు ఉట్టికి అందనోడు ఆకాశంను అందుకోవాలని చూసినట్టు ఉందని సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఎద్దేవా చేశారు. సోమవారం రోజు స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కరీంనగర్ అభివృద్ధి చేత కాదు కానీ ఎప్పుడు ఏదో ఒక వివాదాస్పద వ్యాఖ్యలు మాట్లాడి వార్తల్లో ఉండాలని చూస్తాడని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పై బండి సంజయ్ కుమార్ చేసిన వాఖ్యలను ఖండించారు. బండి వాఖ్యలను చూస్తుంటే కెసిఆర్ రాసి పంపిన స్క్రిప్ట్ ను చదువుతున్నట్టు ఉందని గతంలో బండి బిజెపి అధ్యక్షుడి గా ఉన్నప్పుడు అవసరం లేకున్నా కరీంనగర్ లోని గల్లీలో ఉన్న బిజెపి ఆఫీస్ లో బండి నిరాహార దీక్ష చేపడితే నిరాహార దీక్ష చేపట్టిన రెండు గంటలకే అప్పటి కెసిఆర్ ప్రభుత్వం గ్యాస్ కట్టర్లతో ఫైర్ ఇంజన్లతో హంగామా చేశారని అదంతా బండి కి మైలేజీ రావాలని మ్యాచ్ ఫిక్సింగ్ తో జరిగినట్టు ఉందని అన్నారు. అదే విధంగా ఇప్పుడు బండి మళ్లీ బిజెపి అధ్యక్షులు కావాలని కెసిఆర్, బండి ఆడుతున్న నాటకంలాగా ఉందని నరేందర్ రెడ్డి మండిపడ్డారు. బిజెపిని బండి జనతా పార్టీ చేసుకో మాకు అభ్యంతరం లేదు కానీ మా నాయకుల చిత్త శుద్ధి పై మాట్లాడితే ఊరుకునేది లేదని నరేందర్ రెడ్డి హెచ్చరించారు. రాష్ట్రంలో కులగణన చేసి బిసి రిజర్వేషన్ కు శాసన సభలో బిల్లు ఆమోదం చేపించిన ఘనత మా నాయకులదని నీకేమాత్రం చిత్త శుద్ధి ఉన్నా కేంద్ర ప్రభుత్వంచే అనుమతి ఇప్పించాలని డిమాండ్ చేశారు. జాతీయ పార్టీ అయిన బిజెపి లో జాతీయ స్థాయిలో నిర్ణయం లేకుండానే మీకు మంత్రి పదవి వచ్చిందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో తీసుకునే నిర్ణయాలను ప్రశ్నించడానికి మీరెవరు అని నరేందర్ రెడ్డి ప్రశ్నించారు. సమావేశంలో ఎండి తాజ్, కొరివి అరుణ్ కుమార్, శ్రవణ్ నాయక్, చర్ల పద్మ, జీడీ రమేష్, సాయిరాం, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, మాసుం ఖాన్, బషీర్, భారీ, వాసు, శ్రీధర్ రెడ్డి, కీర్తికుమార్ పాల్గొన్నారు.

**రాజ్యాంగాన్ని మనం పరిరక్షించుకోవాలి**

జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర రాంనగర్ టెలిఫోన్ క్వార్టర్స్ నుండి ప్రారంభమై 14,15,37,55,56,59,60 డివిజన్ల మీదుగా ముఖరంపుర జ్యోతిబా పూలే గ్రౌండ్ వరకు కొనసాగింది. ఈపాదయాత్రను ఉద్దేశించి సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... డా.బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అందరికి సమాన హక్కులు కల్పించి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిందని దాన్ని కొన్ని పార్టీల మూర?పు పాలన వల్ల దాన్ని పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడ్డదని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్, తాజుద్దీన్, మల్లికార్జున రాజేందర్, పెద్దిగారి తిరుపతి, కొట్టే ప్రభాకర్, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్, తమ్మిడి ఎజ్రా, జ్యోతిరెడ్డి, కీర్తి కుమార్, రాజశేకేర్, జూపాక సుదర్శన్, మూల జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

# పథకాలపై అడిగి.. రేషన్ బియ్యంతో భోజనం చేసి..



**ఓ పేదింట్లో సహపంక్తి భోజనం చేసిన ఎమ్మెల్యే సత్తన్న..**

**ప్రజల ఆశీర్వాదం ఉన్నంతకాలం సన్న బియ్యం పంపిణీ ఉంటుందని వ్యాఖ్య..**

**హర్షం వ్యక్తం చేసిన అజంనగర్ గ్రామస్థులు..**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి)**

: వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల్లో భాగంగా సోమవారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు భూపాలపల్లి మండలంలోని అజంనగర్ కు వెళ్లారు.. ఆకస్మికంగా ఓ పేదింట్లోకి వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా అని ఆరా తీశారు.. నాయకపు పోడు గిరిజన తెగకు చెందిన తోట చంద్రమౌళి, సరిత దంపతుల ఇంట్లో ప్రభుత్వం అందించిన సన్నబియ్యం వండడంతో ఆ కుటుంబసభ్యులతో కలిసి నేలపై కూర్చునిసహపంక్తి భోజనం చేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల ఆశీర్వాదం ఉన్నంతకాలం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ఉంటుందని అన్నారు. పేదలందరికీ పూర్తి స్థాయిలో ఆహార భద్రత కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ధనవంతులు తినేటటువంటి సన్నబియ్యం పేదవాళ్లు తినాలనే ఉద్దేశ్యంతోఉగాది పండుగ రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగింద న్నారు.దొడ్డు బియ్యం తినలేకుండా ఉండడంతో ఆ బియ్యం దళారుల పాలై ఇతర రాష్ట్రాలకు తరలించి అక్రమ వ్యాపారం చేసేవారని, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని ఆలోచించి, దళారి వ్యవస్థను కంట్రోల్ చేయలేని పరిస్థితిలో ఉందని, పేదవాళ్ళు బియ్యం తినలేని పరిస్థితులో ఉన్నందువల్ల సన్న బియ్యం ఇవ్వాలని ఈ పథకానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఈ పథకం పనితీరును తెలుసుకుని, మెరుగు పరుచుకోవడం కోసం ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, అదికారులతో కలిసి పేదల ఇళ్లలో లక్షభోజనాలు చేయడం జరుగుతుందన్నారు. పేదల ఇళ్లలో భోజనం చేయడం, వారికళ్లలో ఆనందాన్ని చూడడం సంతృప్తిని చ్చిందని పేర్కొన్నారు. సన్న బియ్యం పథకం ఎప్పటికీ అమలవ తుందన్నారు. ఆజంనగర్ గ్రామంలో మొదటిసారి స్వయంగా సన్నబియ్యం లబ్దిదారుడి

ఇంట్లో వారి కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందని, సంతృప్తి ఇచ్చిందని ఎమ్మెల్యే అన్నారు. భోజన అనంతరం ఎమ్మెల్యే జీఎస్సార్, చంద్రమౌళి – సరిత కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలను అందజేశారు. ఆజంనగర్ లో ఎమ్మెల్యే భోజనం చేయడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు పౌరసరాఫరాల డీఓ రాములు, సివిల్ సప్లయ్ అధికారి శ్రీనాథ్, ఆర్టీఏ మెంబర్ సుంకరి రాంచంద్రయ్య, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ బకాయి నిధులను వెంటనే విడుదల చేయాలి

**ప్రజావాణి లో కలెక్టర్ కు వినతి**

**ట్రస్మా రాష్ట్ర గౌరవాధ్యక్షులు, బిఎఎస్ పాఠశాలల సంఘం రాష్ట్ర కార్యదర్శి యాదగిరి శేఖర్ రావు**

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 07 (జనంసాక్షి)**



: రాష్ట్రవ్యాప్తంగా 33జిల్లాల్లో దాదాపు 180 బెస్ట్ అవైలబుల్ స్కూళ్లను ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ప్రైవేట్ స్కూళ్లలో విద్య అభ్యాసం కొరకు నిర్వహిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కూళ్ల లో మొత్తం 25వేల మంది చదువుకుంటున్నారు. ఇందులో 18వేల మంది ఎస్సీ క్యాటగిరీ, 7వేల మంది ఎస్టీ క్యాటగిరీ విద్యార్థులున్నారు. (ఎస్సీ హరిజనలకు 12వేల హాస్టల్ సీట్లు, డే స్కాలర్స్ 6వేల సీట్లు, ఎస్టీ గిరిజనులకు 7వేలు సీట్లు) గత రెండు సంవత్సరాలుగా బెస్ట్ అవైలబుల్ పాఠశాలల ఫీజు బకాయి నిధులు విడుదల కాకపోవడంతో సోమవారం రోజు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో బెస్ట్ అవైలబుల్ స్కూల్ కరస్పాండెంట్లు ప్రజావాణిలో కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కరీంనగర్ జిల్లా ప్రజావాణిలో బెస్ట్ అవైలబుల్ పాఠశాలల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , ట్రస్మా రాష్ట్ర గౌరవాధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక ఇప్పటికీ 2సంవత్సారాల నుండి 200 కోట్ల నిధులు విడుదల చేయాల్సి ఉండగా కాంగ్రెస్ ప్రభుత్వంలో వున్న మంత్రులు, ఎమ్మెల్యేలు తమకు అనుకూలంగా ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కూల్లకు కేవలం 50కోట్లు మాత్రమే నిధులు కేటాయింపులు చేసుకున్నా రుని, ఇంకా 150 కోట్లు నిధులు మంజూరు చేయాల్సి ఉండగా ఇప్పటికీ జాడే లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి పాఠశాలలో చదువు తున్నది హరిజన గిరిజన పిల్లలే కాబట్టి ఇలాంటి తారతమ్యాన్ని చూపించడం తగదని, పేద విద్యార్థులకు లబ్ధి చేకూర్చే ఇలాంటి పథకానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడం శోచనీయం అని అన్నారు. ఇది విద్యా వ్యవస్థకు గొడ్డలి పెట్టు లాంటిదని, ఇప్పటికైనా 150కోట్ల నిధులను విడుదల చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వారు అన్నారు. రెండు సంవత్సరాలుగా నిధులు విడుదల కాకపోవడంతో బెస్ట్ అవైలబుల్

స్కూల్ నిర్వాహకులు ఆందోళనకు గురవుతున్నారని, ఫీజు బకాయిల విడుదల కోసం రాష్ట్ర మంత్రులను ఎవరిని కలిసిన ప్రయోజనం లేకుండా పోయిందని, గత రెండు సంవత్సరాలుగా హాస్టల్ విద్యార్థుల కోసం చేసిన అప్పులకు వడ్డీ చెల్లించలేక, బిల్డింగ్ రెంట్లు కట్టలేక, ఉపాధ్యాయుల జీతాలు చెల్లించలేక చాలా ఇబ్బందులకు గురవుతున్నామని యాదగిరి శేఖర్ రావు అన్నారు. ప్రభుత్వం ఫీజు బకాయిలు విడుదల చేయలేని పరిస్థితుల్లో తక్షణమే బెస్ట్ అవైలబుల్ పాఠశాలల బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలని బెస్ట్ అవైలబుల్ పాఠశాలల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాదగిరి శేఖర్ రావు అన్నారు.

# శిక్షణ భాగస్వామ్య సంస్థల నుండి దరఖాస్తులు

**ఈ నెల 12 వరకు పెంపు జిల్లా మైనార్టీ శాఖ అధికారి ఎం.పి.రమేష్ బాబు.**

**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 7 (జనం సాక్షి) :**

గద్వాల జిల్లా నిరుద్యోగ క్రిస్టియన్ యువతకు వివిధ కోర్సులలో శిక్షణ ఇచ్చుటకు గుర్తింపు పొందిన శిక్షణ భాగస్వామ్య సంస్థల నుండి దరఖాస్తుల స్వీకరణ తేదీని ఈనెల 12వ తేదీ వరకు పొడిగించినట్లు జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ అధికారి యం.పి. రమేష్ బాబు ప్రకటనలో తెలిపారు.ట్రైనింగ్ ఎంప్లాయిమెట్, ప్లేస్మెంట్ ప్రోగ్రాం పథకంలో భాగంగా 10వ తరగతి, ఆపై తరగతులు చదివిన క్రిస్టియన్ నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చుట కొరకు ఎన్ ఎస్ డి సి,టి ఏ ఎస్ కె, ఇ జి ఎం ఎం, ఎం ఇ పి ఎం ఎ, ఎన్ ఐ ఎం ఎస్ ఎం ఇ ద్వారా గుర్తింపు పొందిన శిక్షణ భాగస్వామ్య సంస్థల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తులను మేనేజింగ్ డైరెక్టర్, తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, హైదరాబాద్ కార్యాలయంలో సమర్పించాల్సిందిగా కోరారు. ఇతర వివరాలకు 7013032567 ను సంప్రదించాల్సిందిగా తెలిపారు.

# పుష్కరాల పనులు మే 4లోపు పూర్తి చేయాలి

**భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**కాళేశ్వరం,ఏప్రిల్07,(జనం సాక్షి) :**



నిర్మాణంలో ఉన్న పుష్కరాల పనులన్ని మే 4వ తేదీ వరకు పూర్తి చేయాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం మహదేవ్ పూర్ మండలం కాళేశ్వరం లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పర్యటించారు. మే నెలలో నిర్వహించే సరస్వతి పుష్కరాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలించారు. మొదటగా వి ఐ పి ఘాట్ వద్ద జరుగుతున్న ర్యాంప్ నిర్మాణం, సరస్వతి దేవి విగ్రహ ఏర్పాటుకు జరుగుతున్న నిర్మాణ పనులను, శాశ్వత ప్రాతిపదికన నిర్మిస్తున్న మరుగు దొడ్ల పనులను పరిశీలించి, అక్కడి నుండి ప్రధాన ఘాట్ వద్ద జరుగుతున్న మరుగుదొడ్ల పనులను, విద్యుత్ స్థంబాల ఏర్పాటు, పుష్కర ఘాట్లలో స్నానఘట్టాలు, నిర్మాణ పనులను ఆర్ డబ్ల్యు ఎస్ ద్వారా నిర్మిస్తున్న మంచినీటి ట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఈ.ఓ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మే నెలలో కాళేశ్వరం లో నిర్వహించే సరస్వతి పుష్కరాలకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయడం జరుగుతుందని కొన్ని చోట్ల శాశ్వత ప్రాతిపదికన పనుల నిర్మాణాలు చేపట్టడం జరిగిందని త్వరిత గతిన నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా మరుగు దొడ్లు, మంచి నీరు, పుష్కర ఘాట్లలో స్నానఘట్టాలు, బట్టలు మార్చుకునే గదులు, చలువ పందిళ్ళ ఏర్పాటు చేయాలని మే 4వ తేదీ వరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తేవాలని పేర్కొన్నారు. చేపట్టిన పనులలో నాణ్యత ప్రమాణాలు తప్పక పాటించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయ లక్ష్మి, డీపీఓ నారాయణ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇరిగేషన్ అధికారులు, దేవస్థానం ఈ.ఓ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద..**

**వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 7(జనంసాక్షి) :**



ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, వరంగల్ ఆర్డీవో సత్యపాల్ రెడ్డి,డిఆర్డిఓ కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, హౌసింగ్ పిడి గణపతిలు ప్రజల నుండి పలు సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించి సత్వరమే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించడమైనది. ప్రజావాణి లో వివిధ శాఖల వారీగా స్వీకరించిన దరఖాస్తులు 93 కాగా వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ సమస్యలపై 41 దరఖాస్తులు రాగా, మిగతా శాఖలకు సంబంధించిన 52 దరకాస్తులు స్వీకరించారు. ముఖ్యమంత్రి ప్రజా దర్బార్ నుండి జిల్లాకు వచ్చిన వినతులు సంబంధిత శాఖ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని , లేని పక్షంలో సంబంధిత దరకాస్తుదారునికి అర్థమయ్యేలా వివరించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో వారం వారం నిర్వహించే ప్రజావాణి లో ప్రజలు వివిధ సమస్యల పై వచ్చిన దరఖాస్తులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని గ్రీవెన్స్ లాగిన్ లో ఎక్కువ మొత్తం పెండింగ్ లో ఉన్న శాఖ అధికారులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వేసవిలో తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలని , గ్రామాలు, పట్టణాల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. వేసవి తాగునీటి సమస్యలు ఎక్కడా సమస్య రాకుండా అప్రమత్తంగా ఉంటూ, తక్షణమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.నీటి ఎద్దడి ఏర్పడితే ప్రత్యామ్నాయంగా చర్యలు చేపట్టాలని, ట్యాంకర్ల ద్వారా మంచినీరు సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా మంచి నీరు వృథా చేయొద్దని, ఈ విషయంలో ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. వేసవి కాలంలో తీవ్రంగా ఎండ ప్రభావం ఉన్నందున ప్రతి గ్రామంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని జిల్లా పంచాయతీ అధికారిణి ఆదేశించారు.జిల్లాలో పొలాలకు సాగు నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి సూచించారు. అన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**ములుగు ప్రతినిధి, ఏప్రిల్ 07(జనంసాక్షి):**




పెండింగ్ లో ఉన్న ప్రజావాణి అర్జీలను వచ్చే వారంలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 35 మంది తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్నారు. అట్టి అర్జీలను సత్వరమే పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులను అయన ఆదేశించారు. ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 35 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 12 గృహ నిర్మాణ శాఖకు 02, పెన్షన్ 03, ఉపాధి కల్పనకు 01, ఇతర శాఖలకు సంబంధించినవి 17 దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అందరి భాగస్వామ్యంతోనే రాజ్యాంగ పరిరక్షణ

**మాజీ మంత్రి డాక్టర్ ఏ.చంద్రశేఖర్**

**న్యాల్ కల్, ఎప్రిల్ 07, (జనం సాక్షి)**




: రాజ్యాంగ పరిరక్షణకు పార్టీలకు అతీతంగా ప్రజా నీకం భాగస్వామ్యు లు అవ్వాల ని, ప్రపంచం లోనే భారత రాజ్యాంగం ఎంతో ఆదర్శనీయమని మాజీ మంత్రి, జహీరా బాద్ ఇంచార్జ్ డాక్టర్ ఏ.చంద్రశేఖర్ అన్నారు. సోమవారం మండలంలోని ముంగి గ్రామంలో ఏఐసీసీ పిలుపు మేరకు.."జై బాబు, జై భీమ్, జై సబిధాన్" కార్యక్రమంలో భాగంగా రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి యువత, యువకులపై ఉందని, రాజ్యాంగ పరిరక్షణకు ప్రజలందరూ ముందుకు రావాలని మాజీ మంత్రి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కే.భాస్కర్ రెడ్డి, న్యాల్ కల్ సహకార సంఘం చైర్మన్ సిద్ధి లింగయ్య స్వామి, పార్టీ శ్రేణులు శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ రెడ్డి, జాదవ్ శేఖర్, సక్కులాల్, తారా సింగ్, జైపాల్ రెడ్డి, సిద్ధారెడ్డి, ఆబేద్, తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి నియోజకవర్గంలో 3500 ఇళ్లు మంజూరు

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

**పాలకుర్తి, ఏప్రిల్ 07(జనంసాక్షి)**



రాష్ట్ర ప్రభుత్వం నిలువ నీడలేని నిరుపేదలందరికి ఇం దిరమ్మ ఇళ్లు మంజూరి చేస్తుందని, స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. సోమవారం మండలం లోని పైలెట్ ప్రాజెక్టు క్రింద తీగారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేదలందరికి ఇళ్లు మంజూరి చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి దృడ నిశ్చయంతో ఉన్నట్లు ఆమె తెలిపారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేస్తామని, ఆ తర్వాత పార్టీలకతీతంగా అభివృద్ధి పనులు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా పాలన ప్రభుత్వంలో అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేసి ప్రభుత్వ పథకాలు మంజూరి చేసున్నట్లు పేర్కోన్నారు. నియోజకవర్గంలో మొత్తం 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరి అయ్యాయని తెలిపారు. తీగారం గ్రామాన్ని పైలట్ ప్రాజెక్ట్ ఎంపిక కావడం వల్ల గ్రామంలోని పేదలందరికి ఇళ్లు మంజూరి చేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ పథకం రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించేందుకు సీఎం ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో బీఆర్ఎస్ పార్టీ కుటుంబాలకు చెందిన వారికే పథకాలు మంజూరి చేశారని ఆరోపించారు. ప్రజా ప్రభుత్వంలో అర్హులైన నిరుపేదలందరికి పథకాలు వర్తించేలా పని చేస్తానని హామి ఇచ్చారు. డిఆర్డిఓ పి డి వసంత, తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రాములు, మార్కెట్ కమిటి చైర్పర్సన్ లావుడ్యా మంజుల, భాస్కర్, రాపాక సత్యనారాయణ, గిరగాని కుమారస్వామి, ఎర్రబెల్లి రాఘవరావు, వీరమనేని యాకాంతరావు, పోగు శ్రీనివాస్, చిలువేరు కృష్ణమూర్తి, మాదాసు హరీష్, బై కానీ ఐలేష్, మొగుళ్ల కుమార్, గాదపాక భాస్కర్, ఎండి,మదార్, ఆదినారాయణ, గోనె మహేందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# తాళి తెగనమ్మి'తే'!

**గద్వాల్ రూరల్, ఏప్రిల్ 7 (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని వాట్సాప్ గ్రూప్లలో తాళి తెగనమ్మితే అని చెక్కర్లు కొడుతోంది. కుదరితే ఒకలా కుదరకపోతే మరోలా జర్నలిస్టుల ముసుగులో రాబందులా పీడిస్తున్న కొందరు వ్యక్తులు ఆఖరికి పుస్తెలు చైన్ కూడా వదలని వైనం మానవత్వం మరుస్తున్న జర్నలిస్టులు జర్నలిస్టులను రాబందులు అనే పదాన్ని వాడటం కొంత ఇబ్బందికరమైన సందర్భం అయినప్పటికి రాబందులు అనక తప్పడం లేదు. కొందరు జర్నలిజం ముసుగులో రాబందుల్ల వ్యవహరిస్తున్నారు జర్నలిజం విలువలు దిగజారుస్తున్నారు అలాంటి వారి కోసం ఈ పదం వాడక తప్పదు మరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో జర్నలిజంది కీలకపాత్ర సమాజంలో జరుగుతున్న మంచి చెడులను విశ్లేషించి ప్రజలకు సమాచారం అందించడం.. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా నిలిచి ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందించడం జర్నలిస్టుల, జర్నలిజం ప్రధాన బాధ్యత. కాని జర్నలిజంలో ఇటీవల కొన్ని దుష్పరిణామాలు సంభవిస్తున్నాయి. ప్రధాన పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలు ఒకవైపు తన పాత్ర నిర్వహిస్తుండగా రోజురోజుకు విస్తరిస్తున్న సోషల్ మీడియా, యూట్యూబ్ కుడా మీడియా రంగంలో ప్రముఖ పాత్ర పోషిస్తుంది. అయితే కొంత మంది జర్నలిజాన్ని భ్రష్టు పట్టించే చర్యలకు పాల్పడుతున్నారు. ఈ చర్యలు సమాజాన్ని చెడు వైపు నడిపిస్తున్నది. జర్నలిస్టుల విలువలను దిగజార్చుతున్నాయి. ఇది సమాజానికి, పత్రిక, మీడియా స్వేచ్ఛకు మంచిది కాదు. పత్రిక, మీడియా స్వేచ్ఛ ముసుగులో కొందరు వ్యక్తులు, సంస్థలు బరితెగించి వ్యవహరిస్తున్నారు. తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం, ప్రజలను బ్లాక్ మెయిల్ చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల జిల్లా కేంద్రంలో కొందరు జర్నలిస్టులు కనీస విలువలు మరిచి వ్యవహరిస్తున్నారని, బాధితులు ఆరోపించారు. ఓ కేసు విషయంలో బాధితులను లక్షలలో డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అందుకు ససేమిరా ఎంతో కొంత ఇచ్చేందుకు ముందుకు రాగ అడిగినంత ఇవ్వకుంటే కథ వేరుందిలే అని బెదిరింపులకు పాల్పడారు. ఇచ్చిన సమయం ముగుస్తుండటంతో డబ్బులు లేవు అనగా మహిళ మెడలో పుస్తెలు తాడు ఇచ్చేయాల్సిందిగా హుకుం జారీ చేశారు. సదరు బాధితులు ఇచేదేమి లేదు పో అని గట్టిగా జవాబు ఇచ్చినట్లు జిల్లా కేంద్రంలో చర్చించుకుంటున్నారు. తమకు అడ్డూ,అదుపు లేనట్లు కొందరు వ్యక్తులు వ్యవహరించడం వారి ప్రధాన కర్తవ్యంగా మలచుకుని డబ్బు ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. అవినీతి,అక్రమాలపై పోరాడాలని,సామాన్య ప్రజలను వేధింపులకు గురిచేయొద్దని ప్రజాస్వామ్యంలో ఫోర్త్ పిల్లర్ అయినా మీడియా మాధ్యమాల ప్రజా ప్రతినిధులే పంచాయితీలు చేయడానికి చేసిన తదుపరి తమకు వాటా ఇవ్వాలని అడగడం చాలా దారుణమని ప్రజలు ప్రజాస్వామిక వాదులు చర్చించుకుంటున్నారు.

# బుద్ధవనాన్ని సందర్శించనున్న మిస్ వరల్డ్ పోటీదారులు

- ఆసియా దేశాలకు చెందిన 30 మంది ప్రపంచ సుందరి పోటీదారుల రాక
- కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ బ్యూరో, ఏప్రిల్ 7 (జనం సాక్షి) :** బుద్ధపూర్ణిమ సందర్భంగా మే 12న నాగార్జునసాగర్ వద్ద ఉన్న బుద్ధవనాన్ని సందర్శించనున్న మిస్ వరల్డ్ పోటీదారుల రాక సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మిస్ వరల్డ్ పోటీ దారుల రాక ఏర్పాట్ల విషయమై సోమవారం సాయంత్రం ఆమె తన ఛాంబర్ లో పర్యాటక,రెవెన్యూ, పోలీస్, తదితర అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆసియా దేశాలకు చెందిన 30 మంది ప్రపంచ సుందరి ఫోటిదారులు బుద్ధపూర్ణిమ సందర్భంగా నాగార్జునసాగర్ వద్ద ఉన్న బుద్ధ వనానికి రానున్నారని, ఇందులో భాగంగా ఆరోజు సాయంత్రం 4:30 నుండి 7:30 వరకు విజయ విహార్, బుద్ధ వనంలలో వారు గడిపే అవకాశం ఉందని తెలిపారు. ముందుగా వీరు హైదరాబాద్ నుండి వచ్చే దారిలో చింతపల్లి వద్ద కాసేపు విశ్రాంతి తీసుకుని బుద్ధవనానికి బయలుదేరుతారని, అనంతరం బుద్ధ వనంలో జాతక వనం పరిశీలిస్తారని, అనంతరం బుద్ధుని ధ్యాన మందిరంలో ధ్యానంలో పాల్గొంటారని, అందువల్ల వారికి ఎలాంటి లోటు పాట్లు కలగకుండా చూసుకోవాలని ఆమె ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం తీసుకోవాల్సిన ఏర్పాట్లపై రెవెన్యూ అధికారులకు అలాగే బందోబస్తుపై పోలీసులు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. పాసులు ఉన్న వారిని తప్ప ఇతరులు ఎవరిని బుద్ధ వనంలోకి అనుమతించకూడదని చెప్పారు. విజయ్ విహార్‌లో వారు విశ్రాంతి తీసుకునేందుకు రూములు సిద్ధం చేయాలని, ఒకవేళ నాగార్జునసాగర్ డ్యామును చూసేందుకు వచ్చినట్లయితే అక్కడ ఏర్పాట్లు చేయాలని చెప్పారు. మున్సిపల్ సిబ్బంది తాగునీరు,దారి పొడవున పారిశుధ్యం నిర్వహించాలన్నారు.



ప్రపంచ సుందరి పోటీలో పాల్గొనేవారు తిరిగే అన్ని ప్రదేశాలను ముందే తిరిగి పరిశీలించాలని, సిసిటీవీలు ఏర్పాటు చేయాలని, మెడికల్ టీం, ఫైర్ టీములు ఏర్పాటు చేయాలని, ఆహారం, తాగునీరుతో పాటు, అన్ని విషయాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రత్యేకించి ఒక్కో ప్రదేశం వద్ద ఒక సీఐ స్థాయి అధికారిని ఇన్చార్జిగా నియమించాలని పోలీసు అధికారులతో కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసేందుకు సిద్ధంగా ఉండాలని ఆమె పునరుద్ఘాటించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, బుద్ధవనం ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ సూధన్ రెడ్డి, మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్, మిర్యాలగూడ మున్సిపల్ అధికారులు,రెవెన్యూ అధికారుల తోపాటు,జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ స్వాతి,ఫారెస్ట్ అధికారులు, తదితరులు హాజరయ్యారు.

# ట్రైబల్ మ్యూజియంను ప్రారంభించిన గవర్నర్

- పిఓ రాహుల్ కు గవర్నర్ అభినందనలు
- గిరిజన సాంప్రదాయంతో స్వాగతం

**భద్రాచలం, ఏప్రిల్ 7 (జనంసాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:- భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ట్రైబల్ మ్యూజియంను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ప్రారంభోత్సవ వేడుకకు హాజరైన రాష్ట్ర గవర్నర్ కు ఐటీడీఏ వద్ద గిరిజన సాంప్రదాయంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా ట్రైబల్ మ్యూజియంలో ఏర్పాటు చేసిన వివిధ వస్తువులను చూసి గవర్నర్ ఐటిడిఏ పిఓ రాహుల్ ను ప్రత్యేకంగా అభినందించారు. భావితరాలకు ఈ మ్యూజియం ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. గిరిజనులు ఇంకా అన్ని విధాల అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. మరింతగా ఈ మ్యూజియంను ఆధునికరించాలని తెలుపుతూ మ్యూజియంలోని కళాఖండాలను తయారుచేసిన గిరిజనులు వాటిని సందర్శకులకు విక్రయించి మరింత ఉపాధి పొందేలా చూడాలని పిఓ కు సూచించారు. అనంతరం గిరిజన మహిళలు తయారు చేసిన వంటకాలను చవిచూసి తప్పనిసరిగా ఈసారి ఇక్కడకు వచ్చినప్పుడు తనివి తీర వాటిని భుజిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో బి.రాహుల్, ఐటీడీఏ ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, ఐటీడీఏ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అమరవాయిలో ట్విన్నింగ్ ఆఫ్ స్కూల్స్ కార్యక్రమం

**మల్దకల్, ఏప్రిల్ 7 (జనంసాక్షి) :** ట్విన్నింగ్ ఆఫ్ స్కూల్స్ కార్యక్రమం ద్వారా పాఠశాలల నిర్వహణా తీరులో గణనీయమైన మార్పులు వస్తాయని మండల నోడల్ అధికారి నరేష్ అన్నారు. సోమవారం అమరవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ట్విన్నింగ్ ఆఫ్ స్కూల్స్ కార్యక్రమంలో మండలంలోని మేకలసోంపల్లి, నీలిపల్లె ప్రాథమికోన్నత పాఠశాలలు సద్దలోనిపల్లి, పెద్దపల్లి, మంగంపేట, అమరవాయి బూడిదపాడు, ప్రాథమిక పాఠశాలల నుండి 11మంది ఉపాధ్యాయులు 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ప్రార్థన సమయానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరయ్యారు. పాఠశాలలో ఉన్న సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్ ,తరగతులలో ఉన్న సబ్జెక్టు సంబంధించిన అంశాలు ,లైబ్రరీ, కిచెన్ గార్డెన్ తయారు చేసిన విధానం, తరగతి గదులలో ఉన్న ఇంటర్ ఆక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ బోర్డుల గురించి తెలుసుకున్నారు. గద్వాల జిల్లా క్వాలిటీ కో ఆర్డినేటర్ ఎస్తేర్ రాణి హాజరు కాగా ట్విన్నింగ్ ఆఫ్ స్కూల్స్ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు నేర్చుకున్న అనేక అంశాలను పాఠశాల అభివృద్ధి,పనితీరులో మెరుగు పడేలా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విష్ణు,అనిత, ధనుంజయ, అరుణ, ఈరన్న, ఉపాధ్యాయులు శిరీష, లలిత, భీముడు, విక్టోరియా, అరుణ, శ్వేత,లక్ష్మి,ఆంజనేయులు, సునీల్, తిమ్మప్ప,శ్రీనివాస్ నాయుడులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- శాసనసభ్యులు మందుల సామేలు

**తుంగతుర్తి, ఏప్రిల్ 7 (జనం సాక్షి) :** రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాల ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు సోమవారం మండల పరిధిలోని వెలుగు పల్లి. తుంగతుర్తి. సింగారం తండా గ్రామంలో రైతు సేవా సహకార సంఘం ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి. ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న కాంగ్రెస్ పార్టీ పిసిసి సభ్యులు గుడిపాటి నరసయ్య. తాసిల్దార్ దయానందం. ఎంపీడీవో శేషు కుమార్. జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ. మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ జిల్లా కాంగ్రెస్ నాయకులు సుంకరి జనార్ధన్ నల్లు రామచంద్రారెడ్డి. సొసైటీ డైరెక్టర్లు కేతిరెడ్డి రవీందర్ రెడ్డి. ఉప్పుల రాంబాబు. పెదబోయిన అజయ్. దాసరి శ్రీను. కలకోట్ల తోపాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలకు ఆహ్వానం




**సిద్దిపేట బ్యూరో, ఏప్రిల్ 7 (జనంసాక్షి) :** షెడ్యూల్ కులాలలోని విద్యార్థిని విద్యార్థులను ఉన్నత చదువులు చదివేల ప్రోత్సహించడమే ప్రధాన లక్ష్యంగా షెడ్యూల్ క్యాస్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ పనిచేస్తుందని సొసైటీ అధ్యక్షుడు మహంకాళి అన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో సొసైటీ సభ్యులు పొన్నమల్ల రాములుతో కలిసి మాట్లాడారు. షెడ్యూల్ క్యాస్ట్ విద్యార్థిని విద్యార్థులైన పదవ తరగతి ఇంటర్ డిగ్రీ పీజీ ఆపై తరగతులు చదువుతున్న విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సొసైటీ ఆధ్వర్యంలో ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. అందులో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున ఈ పురస్కారాలు అందిస్తామని, ప్రతి విద్యార్థికి నగదు, ప్రశంసా పత్రం విద్యార్థులకు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో సొసైటీ సభ్యుల రామస్వామి, సత్యకృష్ణ చంద్రం, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర గవర్నర్‌కు ఘన స్వాగతం పలికిన మంత్రి తుమ్మల

**బూర్గంపహాడ్, ఏప్రిల్ 7 (జనంసాక్షి) :** భద్రాచలంలో సోమవారం జరిగే శ్రీరామ మహాపట్టాభిషేకానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ బూర్గంపహాడ్ మండలం సారపాకలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద హెలికాప్టర్లో దిగిన ఆయనకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్ పి రోహిత్ రాజ్ పుష్పగుచ్ఛాలు అందించి ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం గవర్నర్‌కు వారంతా శాలువాలు కప్పి సత్కరించారు. అనంతరం ఆయన ఐటీసీ అతిథి గృహానికి చేరుకున్నారు. కొద్దిసేపటి తర్వాత పోలీసు గౌరవ వందనం స్వీకరించి, భద్రాచలంలో జరిగే శ్రీరామ పట్టాభిషేక కార్యక్రమానికి తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ముజాహిద్, ఎంపీడీవో అమలారెడ్డి, స్థానిక అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నేత్రపర్వంగా రామయ్య పట్టాభిషేకం





- పట్టు వస్త్రాలు సమర్పించిన గవర్నర్

**భద్రాచలం, ఏప్రిల్ 7 (జనంసాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:- దక్షిణ అయోధ్యగా బాసిల్లుతున్న భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం సన్నిధి మిథిలా ప్రాంగణంలో సోమవారం నిర్వహించిన పట్టాభిషేకం వేడుక నేత్రపర్వంగా సాగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. తొలుత భద్రాచలం రామాలయం లోని అర్చక స్వాములు రామాలయ ప్రాంగణంలోని భద్రుని మండపంలో స్వామివారి పాదుకులకు అభిషేకం జరిపి రాజలాంఛనాలతో పవిత్ర గోదావరి జలాలతో, మేళ తాళాల నడుమ మంగళ వాయిద్యాలు మారు మ్రోగుతుండగా ఊరేగింపుగా శిల్పకళా శోభిత కళ్యాణమండపంపై ఆసీనులను చేసి విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం నిర్వహించారు. గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించి ఆద్యాంతం పట్టాభిషేక మహోత్సవాన్ని కనులారా తిలకించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, భద్రాచలం ఐటీడీఏ పిఓ రాహుల్, రామాలయం ఈవో రమాదేవి తదితరులు పాల్గొన్నారు. గవర్నర్ పర్యటన నేపథ్యంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆధ్వర్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు.

# ప్రభుత్వ ప్రాధాన్య పథకాల అమల్లో జాప్యం లేకుండా చూడాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ బ్యూరో ఏప్రిల్ 7 (జనం సాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన్య పథకాల అమలులో జాప్యం లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ తర్వాత జిల్లా అధికారులతో నిర్వహించిన సమ్మిళిత సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమైన కార్యక్రమాల నిర్వహణలో మండల ప్రత్యేక అధికారులను భాగస్వామ్యం చేయాలన్నారు తాగునీటికి ఎక్కడ సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని, ప్రత్యేకించి ఆర్డబ్ల్యూఎస్,మిషన్ భగీరథ అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. వయోవృద్ధులు, దివ్యాంగులకు నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమానికి ఇదివరకే నిర్దేశించినట్లుగా సంబంధిత అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. దేవరకొండ డివిజన్లో పౌష్టికాహార ప్రాముఖ్యత పై మరోసారి సదస్సు నిర్వహించడం జరుగుతుందని, స్థానిక శాసనసభ్యులను ఇందులో భాగస్వామ్యం చేయడం జరుగుతుందని,ఇందుకు సంబంధించి ప్రణాళిక రూపొందించాలని జిల్లా సంక్షేమ అధికారిని ఆదేశించారు. ఈ నెల 8 నుండి 10 రోజులపాటు పోషణ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదని, ఈ కార్యక్రమంలో భాగంగానే మహిళలు, గర్భిణీలు, పిల్లలు, బాలింతలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం ఆరోగ్య జాగ్రత్తలపై గిరిజన ప్రాంతాల్లోని మహిళలకు తెలియజేసే విధంగా మరోసారి అవగాహన నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లు,ధాన్యం కొనుగోలు కేంద్రాలు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. అంతేకాక టీఎస్ ఐ-పాస్ కింద వచ్చిన దరఖాస్తులను ఆమోదించారు. అధనపు కలెక్టర్ జె. శ్రీనివాస్,ఇంచార్జి డిఆర్ఓ వై.అశోక్ రెడ్డి,స్పెషల్ కలెక్టర్ నటరాజ్, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వరరావు, జిల్లా అధికారులు, తదితరులు హాజరయ్యారు.

# ప్రజా పాలనతో ప్రజలకు మేలు

- 13 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేత
- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**ఆళ్లపల్లి, ఏప్రిల్ 7 (జనంసాక్షి) :** ప్రజా పాలనలో ప్రజలకు మేలు జరుగుతుందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండలంలో పర్యటించారు. ముందుగా రాయిపాడు గ్రామపంచాయతీలో ఇల్లు మంజూరు అయిన లబ్ధిదారుల ఇళ్లను శంకుస్థాపన చేశారు. అనంతరం అనంతోగు గ్రామపంచాయతీ కిన్నెరసాని వాగు మీద 9.51 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న చెక్ డ్యాం పనులను పరిశీలించారు. నాణ్యమైన కట్టడాలు కట్టాలని పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. అనంతోగు గ్రామంలోని రేషన్ షాపు నందు ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. లబ్ధిదారులకు బియ్యం అందజేశారు. 13 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యకర్త సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామ నరసయ్య ,మాజీ ఎంపీపీలు పడిగ సమ్మయ్య, పెండకట్ల పాపారావు ,మాజీ సర్పంచ్ గలిగే సమ్మక్క, కాంగ్రెస్ ప్రచార కమిటీ అధ్యక్షులు వాసం శ్రీకాంత్, యూత్ అధ్యక్షులు వాసం శ్రీనాథ్, మండల సీనియర్ నాయకులు ఎండి అతహర్, పాయం సత్యనారాయణ, తాళ్లపల్లి వెంకన్న, సుతారి కృష్ణ, కేక్కెర్ల సునీత, పర్వీన్, చంద్రం, ఉల్లోజ్ భరత్, బూర్ల రవి,రాము తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**సూర్యాపేట ప్రతినిధి, ఏప్రిల్ 7 (జనంసాక్షి) :** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తెజస్ నంద్‌లాల్ పవార్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబుతో కలిసిప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 50 ఫిర్యాదులు సమర్పించారని, శాఖల వారిగా వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన విన్నపాలను పరిష్కరించడంలో కొన్ని శాఖలు తగు చర్యలు తీసుకోవడం లేదని, జిల్లాలో ఇప్పటి వరకు ప్రజావాణి ద్వారా 3462 దరఖాస్తులు రాగా వాటిలో 2780 దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందని, 682 దరఖాస్తులు వివిధ కారణాల వల్ల పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ సతీష్ కుమార్, జడ్పి సిఈఓ వివి అప్పారావు, సిపిఓ ఎల్.కిషన్, డిఎంహెచ్ఓ డాక్టర్ కోటా చలం, కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డి, డిటిడిఓ శంకర్ , డిసిఓ పద్మ , ఎస్సీ అభివృద్ధి అధికారి లత పాల్గొన్నారు.




# శ్రీరామనవమి వేడుకలు విజయవంతం పట్ల హర్షం వ్యక్తం

- కలెక్టర్ జితేష్ వి పాటిల్, దేవాదాయ కమిషనర్

**భద్రాచలం, ఏప్రిల్ 7 (జనంసాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:- శ్రీరామనవమి, మహా పట్టాభిషేకం వేడుకలు అత్యంత వైభవో పేతంగా జరగడం పట్ల జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ హర్షం వ్యక్తం చేశారు. వేడుకలకు పెద్ద ఎత్తున భక్తులకు ఏర్పాట్లు చేసేందుకు అధికారులకు కేటాయించిన విధులను సమన్వయంతో పూర్తి చేసి భక్తుల మన్ననలు పొందారని ఆయన తెలిపారు. ఉత్సవాలు దిగ్విజయంగా జరుగుటలో భక్తులు ఎప్పటికప్పుడు జిల్లా యంత్రాంగపు సలహాలు, సూచనలు పాటిస్తూ సహకరించారని అన్నారు. మహోత్సవ వేడుకల సమాచారం ఎప్పటి కపుడు భక్తులకు అందించిన పాత్రికేయులను కలెక్టర్ అభినందించారు.





# 985 కోట్లతో గొల్లపల్లి రిజర్వాయర్ ఏర్పాటు

- ఏదుల రిజర్వాయర్ నుంచి నియోజకవర్గానికి లింకు కెనాల్ ఏర్పాటు
- త్వరలోనే నియోజకవర్గానికి మరో వెయ్యి కోట్ల అభివృద్ధి పనులు
- పదివేల కోట్లతో నిరుద్యోగ యువతకు రుణ సదుపాయం
- మీ ఇంటి బిడ్డగా పని చేస్తా నియోజకవర్గాన్ని అభివృద్ధి పరుస్తా
- చెక్కుల పంపిణీ కార్యక్రమంలో వనపర్తి శాసనసభ్యులు తుడి మేగారెడ్డి



**వనపర్తి బ్యూరో, ఏప్రిల్ 7 (జనంసాక్షి) :** వనపర్తి నియోజకవర్గంలో త్వరలోనే రూ.985 కోట్లతో గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మాణం చేపట్టనున్నట్లు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు.సోమవారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మిలో, షాది ముబారక్, సీఎంఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత పాలకులు వనపర్తి నియోజకవర్గంలో అభివృద్ధి కంటే అవినీతి ఎక్కువగా చేశారని, సమవుజ్జి గురించి మాట్లాడేవారు అవినీతిలో కాకుండా అభివృద్ధిలో సమవుజ్జిగా ఉంటే ఎంతో బాగుండేదన్నారు.తాను ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి నేటి వరకు 15 నెలల కాలంలో 1000 కోట్ల అభివృద్ధి పనులు చేశానని మరో 1000 కోట్ల అభివృద్ధి పనులకు త్వరలోనే శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి పనులను చూసి ఓర్వలేని కొందరు నాయకులు సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారాలను ప్రచారం చేస్తున్నారని అలాంటి వారి గురించి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పట్టించుకోవాల్సిన అవసరం లేదని సూచించారు. నియోజకవర్గంలో నిర్మించిన ఏదుల రిజర్వాయర్ తో ఒక్క చుక్క నీరు కూడా నియోజకవర్గానికి రాదని అలాంటి ఏదుల రిజర్వాయర్ నుంచి లింకు కెనాల్ ఏర్పాటుచేసి వనపర్తి నియోజకవర్గంలోని పలు మండలాలకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. మహిళల భాగస్వామ్యంతో 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి సంబంధించిన సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించేందుకు ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్బులతో పాటు, మండలానికో అధునాతన పాఠశాలలను నిర్మించబోతున్నామన్నారు. ఈ సందర్భంగా వనపర్తి నియోజకవర్గ పరిధిలోని 207 లబ్ధిదారులకు, 2,07,24,012 కోట్ల రూపాయల విలువగల చెక్కులను అందజేశారు.అదేవిధంగా 791 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు 2,07,63000 విలువగల చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు ఆయా గ్రామాల నాయకులు, పార్టీ శ్రేణులు, పెద్దలు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సి ఎం ఆర్ ఎఫ్ లబ్ధిదారులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హ్యాబిటేషన్లలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి బ్యూరో, ఏప్రిల్ 7 (జనంసాక్షి) :** వరి కోతలు ప్రారంభమైన అన్ని గ్రామ పంచాయతీలు, హ్యాబిటేషన్లలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సోమవారం సాయంత్రం కలెక్టర్ ఛాంబర్లో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. వరి కోతలు ప్రారంభమైన అన్ని హ్యాబిటేషన్లలో కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని సూచించారు. కొనుగోలు కేంద్రంలో తేమ యంత్రాలు, తూకం యంత్రాలు, టర్పాలిన్ లు, గన్ని బ్యాగులు, ధాన్యం శుభ్రం చేసే మిషన్లు లేదా ఫ్యాన్లు ఖచ్చితంగా ఉండాలని ఆదేశించారు. కోపరేటివ్ అధికారి, డిఆర్డీఓ, వ్యవసాయ అధికారులు, మార్కెటింగ్ అధికారి కొనుగోలు కేంద్రాలను సందర్శించి కనీస సదుపాయాలు ఉన్నాయా లేవా చూసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో దాదాపు 462 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు ప్రణాళికలు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం జిల్లాలో ఆత్మకూరు, కొత్తకోట, అమరచింత, మదనపూర్ కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయి. సేకరించిన ధాన్యాన్ని మిల్లులకు కేటాయించే విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మిల్లును తహసిల్దార్, సివిల్ సప్లై అధికారులు స్వయంగా సందర్శించి మిల్లు సామర్థ్యం, పని చేస్తుందా లేదా అన్ని సదుపాయాలు ఉన్నాయా, బ్యాంక్ డిపాజిట్ వంటి అన్ని చూశాక ధృవీకరణ అనంతరం మాత్రమే మిల్లుకు ధాన్యం కేటాయించాలని ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లు జరిగిన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. యాసంగిలో వనపర్తి జిల్లాలో 148, 596 ఎకరాల్లో వరి సాగు చేయడం జరిగింది. ఇందుకు గాను 4.29 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేయడం జరిగింది. ఇందులో స్థానిక అవసరాలు, నేరుగా మిల్లులకు అమ్ముకోవడం వంటివి పోను దాదాపు 2.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలను రానున్నట్లు తెలిపారు. మొత్తం ధాన్యం కొనుగోలు చేసి సరిగ్గా ఉన్న మిల్లులకు కేటాయింపు పోను మిగిలిన ధాన్యాన్యాన్ని గోదాముల్లో నిక్షిప్తం చేసే విధంగా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సివిల్ సప్లై అధికారులను ఆదేశించారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, జిల్లా పౌర సరఫరాల అధికారి విశ్వనాథ్, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద నాయక్, పిడిడి ఆర్డిఓ ఉమాదేవి, మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్, కోపరేటివ్ అధికారి బి. రాణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



**సంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 7 (జనం సాక్షి) :** ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులకు ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 65 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వెదికే ప్రజావాణి అని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సోమవారం వచ్చిన 65 ప్రజావాణి అర్జీలలో ధరణి కి సంబంధించిన భూ సమస్యలు , ఆసరా పెన్షన్లు , ఇరిగేషన్, భూ సర్వే, గ్రామ పంచాయతి, ఇతర శాఖలకు సంబంధించిన సమస్యలపై దరఖాస్తులు సమర్పించారని తెలిపారు. మండలాలకు సంబంధించిన పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై పిర్యాదులను పరిశీలించారు. ఆన్లైన్ రికార్డు చెక్ చేసి, ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేసి రిపోర్ట్ పంపించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మాధురి, డి ఆర్ ఓ పద్మజ రాణి,జడ్పీ సీఈవో జానకి రెడ్డి జిల్లా వైద్య అధికారిని గాయత్రి వివిధ శాఖల జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ సర్కార్‌కు ప్రజలే బుద్ధి చెప్పాలి

- అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
- ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**నాగలిగిద్ద, ఏప్రిల్ 7 (జనం సాక్షి) :** మహాత్ముల ప్రతిష్టలను దెబ్బతీయాలని చూస్తున్న బిజెపి ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్తారని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం నగల్ గిద్ద మండల పరిధిలోని దామరగిద్ద గ్రామంలో నిర్వహించిన జై బాబు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు. ముందుగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాత్ముల ప్రతిష్టలను దెబ్బతీయాలని చూస్తున్న బిజెపి ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు. రిజర్వేషన్లను బీసీ, ఎస్సీ, ఎస్టీ, ప్రజలకు ప్రతి ఒక్కరికి ఎన్నికల్లో అవకాశం కలిగించాలని ఉద్దేశంతో రిజర్వేషన్ తెచ్చి ప్రతి ఒక్క సామాజిక వర్గానికి న్యాయం చేసింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే అన్ని వర్గాలకు అన్ని కులాలకు చెందిన పార్టీ అని అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తుందన్నారు. స్వతంత్ర సమరయోధులు మహాత్మా గాంధీ లాంటి వారిపై బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టలన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ,పండరినాథ్ పాటిల్, గణపతి రావు పాటిల్, శరణప్ప షేరీకర్,కుషాల్ రావు, కొట్ట రవీందర్, బస్వరాజ్ పాటిల్,వీరన్న, దత్తు, విజప్ప, శరణప్ప, మలిగే రాజు, నర్సింలు, సల్మాన్, టెంట్ హౌస్ రఘు,విజయ్ కుమార్, శ్రీకాంత్ పీఏసిఏస్ చైర్మెన్, అంజి రెడ్డి వైస్ చైర్మన్,సచిన్ పాటిల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు,అనిల్ పాటిల్ మాజీ సర్పంచ్, రూప్ సింగ్ మాజీ జడ్పీటీసీ,అంబేద్కర్ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# లక్ష్మీనరసింహస్వామి దేవాలయ అభివృద్ధికి కృషి

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మాగనూర్, ఏప్రిల్ 7 (జనం సాక్షి) :** శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయం అభివృద్ధికి కృషి చేస్తానని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తెలిపారు .సోమవారం రోజు తెల్లవారుజామున మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో ఆంజనేయస్వామి జాతర సందర్భంగా జరిగిన రథోత్సవ కార్యక్రమంలో పాల్గొని అనంతరం మండల కేంద్రంలోని శ్రీలక్ష్మి నరసింహస్వామి ఆలయాన్ని సందర్శించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శాలువాలు పూల బొకేలు దండాలు ఏమి వద్దని విద్యార్థులకు అవసరమయ్యే నోట్ బుక్స్ పెన్నులు అందజేయాలని సూచించారు. అనంతరం లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో పూజలు చేశారు .నూతనంగా నిర్మించనున్న కళ్యాణమంటపాన్ని దేవాలయం ఆవరణ ముందు ఉన్న కోనేరును పరిశీలించారు. ఎన్నో ఏళ్ల నుండి ఉన్న కోనేరు ను కాపాడుకోవాలని సూచించారు . ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద్ గౌడ్ ఆలయ కమిటీ అధ్యక్షులు వాబయ్య కోశాధికారి ఆలం కుంట ఆంజనేయులు నాయకులు వాకిటి శ్రీనివాస్ దండు ఆనంద్. కే కృష్ణయ్య డీజిల్ సాయిబన్న బులిమేని పరశురాం తదితరులు పాల్గొన్నారు.

# రాజోలిలో క్రైస్తవుల నిరసన ర్యాలీ

- పాస్టర్ ప్రవీణ్ మృతిపై ఆందోళన
- క్రైస్తవులపై దాడులను అరికట్టాలని తహసీల్దార్‌కు వినతి




**రాజోలి, ఏప్రిల్ 7 (జనంసాక్షి) :** తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టించిన పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ రాజోలి మండల కేంద్రంలో క్రైస్తవులు సోమవారం శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఆర్డిటి కాలనీ నుండి ర్యాలీగా ప్రారంభమై గాంధీచౌక్, బస్టాండ్, తహసీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకొని ప్రవీణ్ మృతిపై సమగ్ర విచారణ జరిపించి, క్రైస్తవులపై దాడులు అరికట్టాలని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ప్లకార్డులతో నిరసన తెలిపారు. క్రైస్తవ పాస్టర్లు సులోమాన్, దేవన్న, బాబు రావు, దానయ్య, ఆదాము మాట్లాడుతూ..తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, హోమంత్రులు, పోలీస్ శాఖ అధికారులు, ప్రవీణ్ మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రవీణ్ పగడాల మృతి విషయంలో కొంతమంది వక్రభాష్యాలు చెబుతున్నారు. ఆయన వ్యక్తిగత జీవితాన్ని తప్పుగా చిత్రీకరించే ప్రయత్నాలను సహించేది లేదని, సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న అసత్య ప్రచారాలను అడ్డుకోవాలి. ప్రవీణ్ కుటుంబాన్ని, ఆయన్ను అభిమానించే క్రైస్తవులను మానసిక వేదనకు గురి చేయడం బాధాకరమని అన్నారు. అనంతరం తహసీల్దార్ రామ్మోహన్ కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ క్రైస్తవ సంఘాల నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు, ఆయా గ్రామాల గ్రామస్తులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం గొప్ప పథకం

- పారిశుద్ధ్య కార్మికుని ఇంట్లో సహపంక్తి భోజనం చేసిన జిల్లా కలెక్టర్



**కొల్చారం, ఏప్రిల్ 7 (జనం సాక్షి) :** జిల్లా కలెక్టర్ సన్న బియ్యం ద్వారా లబ్ధి పొందిన కుటుంబాలకు ఈ పథకం ప్రయోజనాలు తెలుసుకోవడానికి క్షేత్రస్థాయి సందర్శనలో భాగంగా సోమవారం మెదక్ జిల్లా కొల్చారం మండలం రాంపూర్ లో విస్తృతంగా పర్యటించి సన్న బియ్యం పథకం లబ్ధిదారులతో స్వయంగా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం సన్నబియ్యం లబ్ధిదారు దుర్గ రాజు గృహంలో కుటుంబ సభ్యులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. భోజన సమయంలో కుటుంబంతో ఆత్మీయంగా మమేకమై వారి కుటుంబ పరిస్థితులు, జీవన విధానాన్ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దుర్గరాజు కుటుంబ సభ్యులు సన్న బియ్యం పథకం మా కుటుంబానికి ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. సన్న బియ్యం అన్నంతో కడుపునిండా అన్నం తింటున్నామని, ఎంతో మంది నిరుపేదలకు ఈ పథకం ఉపయోగ పడుతుందని తెలిపారు. మానవతా దృక్పథంతో నడిపిస్తున్న గొప్ప పథకం" అని రాష్ట్ర ప్రభుత్వానికి వారు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో 520 రేషన్ షాపులకు గాను 07 లక్షల మంది లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ జిల్లాలో సమర్థవంతంగా అమలవుతుందని తెలిపారు. సన్న బియ్యం సరఫరా చేయడం వల్ల రుచికరమైన భోజనం చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నాణ్యత గల సన్న బియ్యం పంపిణీ పై ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. గతంలో దొడ్డు బియ్యం రేషన్ షాపుల ద్వారా తీసుకుని దొడ్డు బియ్యం క్వాలిటీ బాగోలేక రీసైకిలింగ్ చేయడం, వేరే వారికి అమ్మడం జరిగేదని తెలిపారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదని రాష్ట్ర ప్రభుత్వం వీటన్నిటికీ చెక్ పెడుతూ సన్న బియ్యం కార్యక్రమాన్ని ముందుకు తీసుకువచ్చిందని తెలిపారు. క్షేత్రస్థాయిలో సన్న బియ్యం పథకం ద్వారా లబ్ధిదారుల స్పందన తెలుసుకోవడానికి కుల్చారం మండలం రాంపూర్ గ్రామ సందర్శించడానికి రావడం జరిగిందని కలెక్టర్ వివరించారు. సన్న బియ్యం పథకం ద్వారా ప్రతి ఒక్కరూ రుచికరమైన భోజనం చేస్తున్నామని అధిక డబ్బులు వెచ్చించి బియ్యాన్ని బయట కొనుగోలు చేయకుండా ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని లబ్ధిదారు స్వయంగా కలెక్టర్కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, తాసిల్దార్ మహమ్మద్ గఫర్‌మియా, ఎంపీడీవో రఫీకున్నిసా, ఎంపీఓ కృష్ణవేణి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు నెల్లి రాజు, మాజీ ఉపసర్పంచ్ మంగమ్మ సంబంధిత ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేదవాన్ని ఆదుకోవడమే కాంగ్రెస్ లక్ష్యం



- ఎంపీ సురేష్ కుమార్ శెట్కర్
- ఎమ్మెల్యే పట్లోళ్ల డాక్టర్ సంజీవరెడ్డి

**నారాయణపేట ప్రతినిధి, ఏప్రిల్ 7 (జనంసాక్షి) :** ప్రతి పేదవానీ ఆదుకోవడమే కాంగ్రెస్ లక్ష్యం అని జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కర్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి ఖేడ్ నియోజకవర్గం ఇన్చార్జి ధనలక్ష్మి అన్నారు. సోమవారం నారాయణఖేడ్ మండలం రుద్రారం, పగిడిపల్లి గ్రామాల్లో ఏఐసీసీ ఆదేశాల మేరకు అత్యంత ప్రతిష్టకంగా దేశవ్యాప్తంగా తీసుకున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత రాజ్యాంగ పరిరక్షణకై , స్వతంత్ర సమరయోధులు మహాత్మా గాంధీ లాంటి వారిపై బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టి ఆ మహాత్ముల యొక్క ప్రతిష్టలను దెబ్బతీయాలని చూస్తున్న బిజెపి సర్కార్ కు బుద్ధి చెప్పాలని అన్నారు. పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోం మంత్రి అయిన అమిత్ షా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై వారు రచించిన రాజ్యాంగంపై చేసిన ఆరోపణల దృష్ట్యా మనందరం అర్థం చేసుకోవాలన్నారు. అనంతరం రుద్రారం గ్రామంలోని రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ షెట్కర్ , పిసిసి సభ్యులు కే. శ్రీనివాస్, వినోద్ పాటిల్, శ్రీకాంత్ రెడ్డి,బాబాఖాన్, జనార్ధన్, తాహెర్ ఆలీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు,రమేష్ చౌహాన్,పండరి రెడ్డి,నారాయణ మాజీ ఎంపీటీసి,కిషన్ నాయక్,శివరాజ్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, సంగమేశ్వర్, శంకర్ ముదిరాజ్, రుద్రరం గ్రామ పెద్దలు గ్రామ యువకులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కుదేలైన మార్కెట్

## 2,500 పాయింట్లకు పైగా కుప్పకూలిన సెన్సెక్స్

- ప్రపంచ మార్కెట్లపై ట్రంప్ టారిఫ్‌ల ఎఫెక్స్
- కుప్పకూలుతున్న స్టాక్ మార్కెట్లు
- 22 వేలకు పడిపోయిన నిఫ్టీ

**భారత స్టాక్ మార్కెట్‌లో సోమవారం భారీ పతనమైంది, ఇది ఇటీవలి సంవత్సరాల్లో అత్యంత తీవ్రమైన క్షీణతలలో ఒకటిగా చెప్పవచ్చు. సెన్సెక్స్ సుమారు 2,227 పాయింట్లు పడిపోయింది, అదే సమయంలో నిఫ్టీ 5% కంటే ఎక్కువ నష్టపోయి, ఒక దశలో 21,950 స్థాయికి చేరుకుంది. ఈ ఉదయం వర్తక సమయంలోనే పెట్టుబడిదారులు దాదాపు రూ.20.16 లక్షల కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్‌ను కోల్పోయారు, ఇది ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ఒత్తిడిని సూచిస్తుంది. ఈ భారీ క్షీణతకు ప్రధాన కారణంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన కొత్త టారిఫ్‌లను చెప్పవచ్చు, ఇవి ప్రపంచ వాణిజ్య యుద్ధ భయాలను రేకెత్తించాయి.**

**ముంబాయి, (జనంసాక్షి) :**
ట్రంప్ టారిఫ్‌లు అనేక దేశాలపై విధించిన భారీ సుంకాలను సూచిస్తాయి, ఇందులో భారతదేశం కూడా పరోక్షంగా ప్రభావితమవుతుంది. ఈ టారిఫ్ లు చైనాపై 34%, జపాన్‌పై 24%, వియత్నాంపై 46%, యూరోపియన్ యూనియన్‌పై 20% వంటి రేట్లతో విధించబడ్డాయి. ఈ నిర్ణయం అంతర్జాతీయ వాణిజ్య సంబంధాలను గందరగోళంలోకి నెట్టడం తో, గ్లోబల్ మార్కెట్లు కూడా తీవ్రంగా స్పందించా యి. అమెరికాలో %ాఢూ% 500 సూచీ 3.36% పడిపోగా, డౌ జోన్స్ 3.11% నష్టపోయింది. ఆసియా మార్కెట్లలో హాంకాంగ్ 13%, తైవాన్ 10%, జపాన్ నిక్కీ 225 సూచీ 2.8% వరకు క్షీణించా యి. ఈ పరిస్థితి 1987లోని బ్లాక్ మండే సంఘట నను గుర్తుచేస్తోందని కొందరు విశ్లేషకులు అభిప్రాయపడ్డారు.

భారతదేశంలో ఈ ప్రభావం అనేక రంగాలపై కనిపించింది. టాటా గ్రూప్ స్టాక్స్ ఒక్క రోజులోనే రూ.1 లక్ష కోట్లకు పైగా నష్టపోయాయి, ఇందులో ట్రెంట్ షేర్లు 19% వరకు పడిపోయి, మార్చి 2020 తర్వాత అతిపెద్ద ఒక్కరోజు నష్టాన్ని చవిచూశాయి. ఇతర ప్రముఖ సంస్థలైన ఆపిల్, నైక్ వంటివి కూడా అమెరికా మార్కెట్లలో భారీ నష్టాలను ఎదుర్కొన్నాయి. ఈ టారిఫ్‌ల వల్ల ఎగుమతులపై ఆధారపడే భారతీయ కంపెనీలు, ముఖ్యంగా ఐటీ, ఫార్మా, ఆటోమొబైల్ రంగాలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కోవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ గ్లోబల్ ఆర్థిక అనిశ్చితి నేపథ్యంలో, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మానిటరీ పాలసీ కమిటీ ఈ రోజు నుంచి మూడు రోజుల సమావేశాన్ని (ఏప్రిల్ 7-9) ప్రారంభించింది. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టినప్పటికీ, ఈ కొత్త ఆర్థిక సంక్షోభం వల్ల రేపో రేటులో 25 బేసిస్ పాయింట్ల తగ్గింపు జరిగే అవకాశం ఉందని మార్కెట్ అంచనా వేస్తోంది. ఈ నిర్ణయం ఏప్రిల్ 9న ప్రకటించబడుతుంది, ఇది మార్కెట్ స్థిరత్వంపై కీలక ప్రభావం చూపవచ్చు.

ట్రంప్ ఈ టారిఫ్‌లను "అమెరికా ఫస్ట్" విధానంలో భాగంగా సమర్థి స్తున్నారు, అయితే దీనిని "ఆర్థిక నాశనానికి దారితీసే చర్య"గా విమర్శకులు హెచ్చరిస్తు న్నారు. భారతదేశంలో ఈ పరిస్థితి వల్ల వస్తుధరల పెరుగు దల, రవాణా వ్యయాలు పెరగడం వంటి సమస్యలు తలెత్తవచ్చు. ఈ సంక్షోభం దీర్ఘకాలంలో ఆర్థిక మాంద్యానికి దారితీసే ప్రమాదం ఉందని ఆర్థికవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గోల్డ్‌మన్ సాచ్స్ వంటి సంస్థలు అమెరికా ఆర్థిక వృద్ధి అంచనాలను 1.0% నుంచి 0.5%కి తగ్గించాయి, ఇది గ్లోబల్ ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడిని మరింత పెంచుతోంది.

పెట్టుబడిదారులు ఈ పరిస్థితిలో సురక్షిత ఆస్తులైన బంగారం, జపాన్ యెన్, స్విస్ ఫ్రాంక్ వైపు మొగ్గు చూపుతున్నారు. బంగారం ధర ఔన్సుకు డా2,895.75కి చేరగా, చమురు ధరలు కూడా తగ్గుముఖం పట్టాయి (బ్రెంట్ క్రూడ్ డా. 68.83కి పడిపోయింది). ఈ సంఘటనలు ఆర్థిక వ్యవస్థలో స్థిరత్వం కోసం కేంద్ర బ్యాంకులు తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని సూచిస్తున్నాయి. ఈ స్టాక్ మార్కెట్ పతనం కేవలం సంఖ్యల సమస్య కాదు, ఇది గ్లోబల్ వాణిజ్యం, స్థానిక ఆర్థిక వ్యవస్థలపై దీర్ఘకాల ప్రభావాన్ని చూపే సంకేతం. పెట్టుబడిదారులు, వ్యాపారవేత్తలు జాగ్రత్తగా ఉండాలని, ఆర్బీఐ నిర్ణయాలను దృష్టిలో ఉంచుకోవాలని సూచించబడుతోంది.

వాణిజ్య యుద్ధ భయాలు మార్కెట్లను కుదిపేశాయి. ట్రంప్ సుంకాల మోత మోగిస్తే.. చైనా సైతం 'ఢీ' అంటూ టారిఫ్ సమరంలోకి దూకడంతో ఈ వాణిజ్య భయాలు మరింత తీవ్రమయ్యాయి. దీంతో ప్రపంచవ్యాప్తంగా వృద్ధిపై ఆందోళనలు, మాంద్యం పరిస్థితులు తలెత్తొచ్చన్న భయాలు ప్రపంచ మార్కెట్లలో సునామీలాంటి వాతావరణం నెలకొంది. మన మార్కెట్లూ ఆ సునామీలో కొట్టుకుపోయాయి. రిలయన్స్, హెచ్‌ఎఫ్ సీ బ్యాంక్ వంటి ప్రధాన షేర్లు నష్టపోగా.. కుబేరుల సంపద ఆవిరైపోయింది. మెటల్ స్టాక్స్ తీవ్ర అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఆరంభంలో ఓ దశలో 4 వేల పాయింట్ల నష్టాన్ని చవిచూసిన సెన్సెక్స్ కాస్త కోలుకుని 2,226 పాయింట్ల నష్టానికి పరిమితమైంది. నిఫ్టీ 742 పాయింట్ల నష్టంతో 22,150 ఎగువన ముగిసింది.అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో ఉదయం 71,449.94 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 75,364.69) దాదాపు 4వేల పాయింట్ల నష్టంతో ప్రారంభమైంది.

## మొబైల్ యాప్లోనే ఓటీపీతో యాక్సిస్ బ్యాంక్ శ్రీకారం



**ముంబయి:** ఓటీపీ పేరుతో జరిగే మోసాలు పెరుగుతున్న వేళ ప్రైవేటు రంగానికి చెందిన యాక్సిస్ బ్యాంక్ కొత్త ఆలోచనతో ముందుకొచ్చింది. 'ఇన్-యాప్ మొబైల్ ఓటీపీ' సేవలను ప్రారంభించింది. ఎస్సెమ్మెస్ల కోసం టెలికాం నెట్వర్క్ల ఆధారపడాల్సిన అవసరం లేకుండా చేస్తుంది. యాప్ లోనే ఒక నిర్దిష్ట సమయం కోసం వన్టైమ్ పాస్వర్డ్ను జనరేట్ చేస్తుంది. బ్యాంకింగ్ లావాదేవీల్లో మోసాలను అరికట్టేందుకు తీసుకుంటున్న అనేక చర్యల్లో భాగంగా దీన్ని తీసుకొచ్చినట్లు యాక్సిస్ బ్యాంక్ ఓ ప్రకటనలో తెలిపింది.
సిమ్స్వాప్ మోసాలు, ఎస్సెమ్మెస్ ఓటీపీలతో ఫిషింగ్ అటాక్లకు పాల్పడుతున్న ఉదంతాల నేపథ్యంలో తాము ఇన్ యాప్ మొబైల్ ఓటీపీని తీసుకొచ్చినట్లు బ్యాంక్ తెలిపింది. ఇంటర్నెట్ బ్యాంకింగ్ లాగిను, లావాదేవీలకు ఈ మొబైల్ ఓటీపీ వినియోగించుకోవచ్చని పేర్కొంది. ప్రపంచ వ్యాప్తంగా ఈ సేవలు పనిచేస్తాయంది. ముఖ్యంగా ఇతర దేశాలకు తరచూ వెళ్లొచ్చే వారికి ఈ సదుపాయం ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొంది. అలాగే, అకౌంట్ యాక్టివిటీకి సంబంధించి రియల్టైమ్ లాగిన్, లావాదేవీ ప్రయత్నాలను తెలుసుకోవచ్చని యాక్సిస్ బ్యాంక్ తెలిపింది.

## మరో పావు శాతం వడ్డీ కోత

### నేటి నుంచి ఆర్‌బీఐ ఎంపీసీ సమావేశం

ముంబై: కీలక రెపో రేటును రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) మరో పావు శాతం తగ్గించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ద్రవ్యోల్బణం 4% కన్నా దిగిరావడమే ఇందుకు కారణం. దీనికి తోడు అమెరికా ప్రతీకార సుంకాలు విధించిన నేపథ్యంలో వృద్ధిని ఉద్దీపింప చేయాల్సిన అవసరం సైతం ఉంది. ఈ నేపథ్యంలో సోమవారం నుంచి మూడు రోజుల పాటు సమావేశమవుతున్న ద్రవ్య విధాన కమిటీ (ఎంపీసీ) బుధవారం ప్రకటించనున్న నూతన ఆర్థిక సంవత్సరపు తొలి పాలసీలో రెపో రేటును మరో పావు శాతం తగ్గించే ఆస్కారం ఉందని ఆర్థిక నిపుణులంటున్నారు. ఫిబ్రవరి పాలసీలో 0.25 శాతం తగ్గింపుతో ప్రస్తుతం రెపో రేటు 6.25 శాతం వద్ద ఉంది. ఈసారి మరో పావు శాతం తగ్గించినట్లయితే 6 శాతానికి దిగొస్తుంది. ఫలితంగా గృహ, వినియోగ, పారిశ్రామిక రుణాలపై వడ్డీ రేట్లు మరింతగా తగ్గి అన్ని వర్గాలకు ఊరట లభిస్తుంది.



| నెక్ గుడ్ల ధరలు | ఫామ్‌గేట్ | డజన్ |
|---|---|---|
| హైదరాబాద్ | ₹ 410 | ₹ 49.2 |
| వరంగల్ | ₹ 412 | ₹ 49.4 |

**బంగారం ధరలు** (10 గ్రాములు)
హైదరాబాద్
₹ 87,680 (24 క్యారెట్లు)
₹ 80,373 (22 క్యారెట్లు)

చెన్నై
₹ 80,300 (22 క్యారెట్లు)
₹ 87,600 (24 క్యారెట్లు)

**వెండి ధరలు** (కేజీ)
హైదరాబాద్
₹ 88,950

## పెట్రో ధరలు పెంచారు

కేంద్రం పెట్రోల్, డీజిల్‌పై సోమవారం ఎక్సైజ్ సుంకాన్ని ఒక్కొక్కటి రూ. 2 చొప్పున పెంచుతున్నట్లు ప్రకటించింది. దీనికి సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నిర్ణయం భారతదేశంలోని ప్రధాన చమురు మార్కెటింగ్ కంపెనీల షేర్ ధరలలో గణనీయమైన తగ్గుదలకు దారితీసింది. కీలకమైన ఒఎంసిలు, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్, హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్, దేశవ్యాప్తంగా పెట్రోలియం ఉత్పత్తుల రిటైల్ మార్కెటింగ్, పంపిణీకి ప్రధాన భూమిక వహిస్తాయి. ఈ ప్రకటన తర్వాత, ఆయా ఆయిల్ కంపెనీల స్టాక్ ధరలు భారీగా తగ్గాయి

**ఏయే కంపెనీలు ఏ మేరకు తగ్గాయి:**
బిపిసిలు: 6.24% తగ్గాయి
హెచ్‌పిసిలు: 4.31% తగ్గాయి
ఐఓసి: 5.99% తగ్గాయి

ఏప్రిల్ 8, 2025 పెట్రోల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని లీటరుకు రూ. 13 కు పెంచుతామని, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని లీటరుకు రూ. 10 కు పెంచుతామని ప్రభుత్వం ప్రకటించింది. ఎక్సైజ్ సుంకం పెరుగుదల ఈ ఒఎంసిల లాభదాయకతపై ప్రభావం చూపుతుందని పెట్టుబడిదారులు భావిస్తున్నారు. ఎందుకంటే అధిక సుంకాలు సాధారణంగా వినియోగదారుల ఖర్చులను పెంచుతాయి. అదే సమయంలో డిమాండ్‌ను తగ్గించే అవకాశం ఉంది. ఈ చర్య స్టాక్ మార్కెట్‌లో మరింత అస్థిరతకు దారితీస్తుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా పెట్రోలియం రంగంలో ప్రత్యక్షంగా పాల్గొన్న కంపెనీలకు. ఎక్సైజ్ సుంకం పెంపు అంటే వినియోగదారులకు అధిక ఖర్చులు, ఇది ఇంధన డిమాండ్ తగ్గడానికి దారితీస్తుంది. ఇది బిపిసిఎల్, హెచ్‌పిసిఎల్, ఐఓసి వంటి చమురు మార్కెటింగ్ కంపెనీల లాభదాయకతను ప్రభావితం చేస్తుంది. అందుకనే ఆయా కంపెనీల షేర్ ధరలు పడిపోయాయి.

## పసిడి పరుగుకు బ్రేక్..



పసిడి ధరలు కొనుగోలుదారులకు భారీ ఊరటనిచ్చాయి. భారీ అమ్మకాలు, ప్రపంచ మార్కెట్‌లో డిమాండ్ లేమి నేపథ్యంలో బంగారం ధరలు సోమవారం భారీగా తగ్గుముఖం పట్టాయి. దేశ రాజధాని ఢిల్లీ నగరంలో పుత్తడి ధర రూ.1550 తగ్గి.. తులం ధర రూ.91,450కి చేరుకుందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ వెల్లడించింది. గత శుక్రవారం 99.9 ప్యూరిటీ గోల్డ్ తులానికి రూ.93వేలు పలికింది. ఇక 99.5 ప్యూరిటీ గోల్డ్ సైతం సోమవారం రూ.1550 తగ్గి రూ.91వేలకు చేరుకుంది. వరుసగా ఐదోరోజు వెండి ధర తగ్గింది. రూ.3వేలు తగ్గి.. కిలో రూ.92,500కి చేరుకుంది. హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ కమోడిటీస్ సెగ్మెంట్ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ మాట్లాడుతూ స్టాక్ మార్కెట్‌తో పాటు ఇతర రంగాల్లో భయాందోళనల మధ్య ధరలు తగ్గుముఖం పట్టాయన్నారు. ప్రస్తుతం బంగారం, వెండిపై ఒత్తిడి కొనసాగుతుందన్నారు. గత ఐదు సెషన్లలో కిలో వెండి ధర రూ.10,500 తగ్గిందన్నారు. ఇక ప్రపంచవ్యాప్తంగా స్పాట్ గోల్డ్ ధర ఔన్సుకు 10.16 డాలర్లు తగ్గి 3,027.20 డాలర్లకు చేరింది. ఎల్‌కేపీ సెక్యూరిటీస్ కమోడిటీ అండ్ కరెన్సీ సెగ్మెంట్ వైస్ ప్రెసిడెంట్ అండ్ రీసెర్చ్ అనలిస్ట్ జతిన్ త్రివేది మాట్లాడుతూ.. పెరుగుతున్న వాణిజ్య ఉద్రిక్తతల మధ్య అమెరికా ఎలాంటి చర్యలు తీసుకుంటుందోనని పెట్టుబడిదారులు ఆసక్తిగా చూస్తున్నారన్నారు. రాబోయే యూఎస్ కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ డేటా వడ్డీ రేటు తగ్గింపు అంచనాలను రూపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని, ఇది ప్రపంచవ్యాప్తంగా గోల్డ్ దశ, దిశను ప్రభావితం చేస్తుందని పేర్కొన్నారు. ఈ వారంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పాలసీ మీటింగ్‌ని సైతం ఇన్వెస్టర్లు నిశితంగా పరిశీలిస్తారన్నారు. అయితే, సోమవారం ఆసియా మార్కెట్‌లో స్పాట్ వెండి ధరలు 1.65 శాతం పెరిగి ఔన్స్‌కు 30.04 డాలర్లకు చేరాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ ప్రకటన, చైనా ప్రతీకార సుంకాలు మార్కెట్ సెంటిమెంట్‌ను ప్రభావితం చేసిందని కోటక్ సెక్యూరిటీస్ పేర్కొంది.

# వక్ఫ్ సవరణలు - అసత్య ప్రచారాలు- ముస్లిం సమాజం భయాలు

ముస్లిం సమాజ హితం అన్న అందమైన ముసుగు తొడిగి వ చట్టం 19955) నిన్నటి రోజు పార్లమెంట్ ఆమోదించిన సవరణలు అన్ని కూడ ఏకపక్షంగా, వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో ముస్లింల పాత్ర తగ్గించి, ముస్లిమేతరులు ముఖ్యముగా ప్రభుత్వ తాబేదార్ల జోక్యం పెంచి, తద్వారా లక్షల ఎకరాల వర్ఫ్ భూములు బడా వ్యాపారవేత్తలకు కట్టబెట్టడానికి మార్గం సుగమం చేసినట్లు అయ్యింది. ఇట్టి వక్ష సవరణలు పార్లమెంట్లో ప్రవేశపెట్టకముందే, బి.జె.పి. పార్టీ తనదైన శైలిలో వాట్సాప్ యూనివర్శిటి ద్వార వర్ఫ్ ఆస్తులపై, నక్కర్దుపై తీవ్రమైన దుష్ప్రచారం చేసి. జనబాహుల్యంతో వర్క్ బోర్డు అంటే ఒక భూమాఫియా గా, హిందువుల ఆస్తులను, దేశ ఆస్తులను కబళించే ఒక రాక్షస సంస్థగా చిత్రీకరించడంలో కొంతమేర సఫలం అయ్యింది.
దేశంలోని ముస్లిమేతరులకే కాకుండా 95% ముస్లీం ప్రజలకు కూడ " వక్ర" అంటే, "వక్ఫ్" అంటే "మన యె వక్ర" అంటే, " ముతవల్లి" అంటే తెలువది. వక్స్ బోర్డుయొక్క కూర్పు, వబోర్డు విధులు, బాధ్యతలు, వక్స్ ట్రిబ్యునల్ కూర్పు, విధులు తెలువకపోవడం వలన చాలా మంది వాట్సాఫ్ యూనివర్శిటి దుష్ప్రచారానికి లోను అయిపోయారు.
"వ" అన్నది ఇస్లాం ధర్మములో ఒక అంతర్భాగము. ఒక వ్యక్తి తన మరణాంతరం కూడ తనకు పుణ్యం లభించాలన్న ఆశయంతో తన ఆస్థిని " అల్లా" పేరిట దానం ఇవ్వడాన్ని "వ" అంటారు. అట్టి దాతను వాకిఫ్" అంటారు. ఆస్థి దానం ఇచ్చిన వ్యక్తి అట్టి ఆస్థిని ఏ అవసరం కొరకు ఉపయోగించాలనో తన జీవిత కాలంలోనే నిర్దేశిస్తాడు. అట్టి నిర్దేశాన్ని " మనాయె వ " అంటారు. ఉదాహరణకు ఒక వ్యక్తి తన ఆస్థిని పీరీల పండగ నిర్వహణ కొరకు దానం ఇస్తే అట్టి అస్థిని లేదా ఆస్థి యొక్క సంపదను కేవలం వీరీల కొరకు మాత్రమే ఉపయోగించాలి. కానీ అట్టి ఆస్థిని దాని నుండి వచ్చే డబ్బును మజీదు లేదా దర్జా లేదా అనాథ శరణాలయ నిర్వహణ కొరకు ఉపయోగించరాదు. మనాయ్ వర్భ్ అన్నది వర్క్ యొక్క బలము మరియు బలహీనత దీనిని అడ్డుపెట్టుకొని ఇప్పుడు బి.జే.పి ప్రభుత్వం లక్షల ఎకరాల వర్క్ భూముల వలన ఏ ముస్లిం పేదలకు లాభం జరిగింది అని దుష్ప్రచారం చేస్తు ముస్లిం సమాజంలో కూడా అయోమయం
ఇస్లాం మతం పుట్టినప్పటి నుండి వర్ష వర్భ్ విధానం, ఇస్లాం మతంతో పాటే భారతదేశంలోకి ప్రవేశించింది. అనగా సుమారు 800 నం నుండి భారత ముస్లిం ప్రజలు గూడ తమ అములను మజీదు దరా అశూరి ఖాన, జనాధ శరణాలయం ఈ గౌరకు దానం ఇస్తూ వస్తున్నారు. ఇది నిరంతర ప్రక్రియ. తదితరాల నిర్మాణం మరియు నిర్వహణ
దేశ స్వాతంత్ర్య అనంతరం ఇట్టి వక్ఫ్ ఆస్తుల నిర్వహణను క్రమబద్ధీకరించాలన్న ఉద్దేశంతో మొదటిసారి 1954లో వర్క్ చట్టం రూపొందించబడినది. అట్టి చట్టాన్ని అనుసరించి 1964లో మొదటిసారి సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ ఏర్పాటు అయినది. అట్టి చట్టం మరియు సెంట్రల్ కౌనిలక్కు లోబడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొదటిసారి వర్క్ సర్వే కమీషన్ ఏర్పాటు అయినది. అట్టి సద్య కమీషనర్ గా సీనియర్ ఐ.ఏ.ఎస్. అధికారిని నియమించినది. సర్వే కమీషన్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రతి గ్రామములో సుమారు 20 నరాలు పర్యటించి అప్పటికీ వున్న మజీదులను, అశూర భావాలను దర్గాలను, ఇద్రిస్థాన్లను సర్వే చేసి, కొంతలు చేసి, నక్షాలు గీసి, అట్టి మజీదులు, దర్గాం నిర్వాహకుల వివరాలు నమోదు చేసినది. అంతే కాకుండా అట్టి సుజీదులు, దర్గాల నిర్వహం కొరకు వున్న వ్యవసాయ, వ్యవసాయేతర అస్తుల వివరాలు అన్ని రెవెన్యూ రికార్డులతో సరిచూసి అట్టి ఆస్థులపై ఎవరికైనా అభ్యంతరాలు వుంటే తెలుపుటకు తగు సమయం ఇచ్చిన తరువాత ఏలాంటి అభ్యంతరాలు దాని ఆస్తులను వర్భ్ ఆస్థులుగా ప్రకటిస్తూ 1991లో రాష్ట్ర ప్రభుత్వం రాజపత్రం (గెజిట్) ప్రచురణ చేసింది.
వ ఆస్తుల సర్వే అభ్యంతరాల స్వీకరణ గెజిట్ ప్రచురణ అంతా కూడా ఆయా రాష్ట్ర ప్రభుత్వాల అధ్వర్యంలో సీనియర్ ఐ.ఏ.ఎస్. అధికారి నేతృత్వంలో ఏర్పాటు అయిన వక్ఫ్ సర్వే కమీషన్లు చేసినాయి.
ఆ తరువాత 1995 లో నూతన వక్ఫ్ చట్టం పార్లమెంట్ ఆమోదించినది. ప్రస్తుతం బి.జె.పి/ఎన్.డి.ఏ. ప్రభుత్వానికి అట్టి 1995 వక్ఫ్ చట్టంలోని చాలా సెక్షన్లు నచ్చక వాటిని తొలగిస్తూ. సవరణలు చేస్తూ వక్ఫ్ సవరణ బిల్లు 2024 ప్రవేశపెట్టి తమ మద్దతుదారుల సహకారంతో ముస్లిం ప్రజల, సంఘాల, విపక్షాల అభ్యంతరాలను తోసిపుచ్చి, అర్ధరాత్రి 3 గంటలకు ఆమోదించుకున్నది.
ఇట్టి సవరణలు తొలగింపులు మార్పులు చేర్పులపై ముస్లిం సమాజానికి వున్న అభ్యంతరాలను ఒకసారి పరిశీలిద్దాం.
సెక్షన్ 3 ఆఫ్ వక్ఫ్ ఆర్జ్ 1995 ను సవరించి Sec 3(i) (ca) (C) మరియు Sec 3(ఱ) (ca) చేర్చి ప్రస్తుతం వున్న వక్స్ బోర్డులను విభజించి "జగాఖాని వక్ష బోర్డు మరియు "బొహోరా"ల కొరక ప్రత్యేక వర్జ్ బోర్డులను ఏర్పాటు చేయడం అన్నది ముస్లిం సమాజంలో దీనిక తేవడానికి ఉద్దేశించినది మాత్రమే అని ఇది విభజించి పాలించు సూత్రానికి పరాకాష్ట అని ముస్లింలు నమ్ముతున్నారు.
సెక్షన్ 30 సవరించి Sec 3(i) (ca) (C) లో వితంతువులు, విడాకులు పొందినవారు మరియు అనాథల పోషణ అది చేరడం "మనషాప్ వర్భ్ నుండి డినియెట్ కావడమే అవుతుంది.
Sec (3) ను సవరించి 5 సం: పూర్వం నుండి ఇస్లాం ఆచరిస్తున్న వ్యక్తి మాత్రమే తన ఆస్థిని వ చేయగలడు అని చేర్చడం దేశం యొక్క సెక్యులర్ స్ఫూర్తికి విరుద్ధమైనది. మరియు కొత్తగా ఎవరు కూడా తమ ఆస్థిని వర్భ్ చేయకుండా నివారించడానికి మాత్రమే ఉద్దేశించినది. చాలా సందర్భాల్లో గ్రామాల్లో ముస్లిమేతరులు కూడ వారు నమ్మిన దర్గాకు తమ ఆస్థిని దానం ఇచ్చియున్నారు. అంతే కాకుండ గ్రామ భూస్వాములు అక్కడి పేద ముస్లింల అభ్యర్థన మేరకు ఖబ్రస్థాన్లకు, మజీదలకు భూములు దానం ఇచ్చిన సందర్భాలు కోకొల్లలు. ఒక వ్యక్తి తన ఆస్థిని ఎవరికి దానం ఇవ్వవచ్చో ఇవ్వరాదో కూడా ప్రభుత్వం నిర్దేశించడం ఆ వ్యక్తియొక్క ప్రాథమిక హక్కులకు భంగకరం.
సెక్షన్ (4) 1995 వక్త్ ఆర్ట్ ప్రకారం ఒక ఆస్తిని వగా నిర్ధారన కొరకు రాష్ట్ర ప్రభుత్వం సర్వే కమీషనర్ను నియమించాలన్న నిబంధన తొలగించి జిల్లా కలెక్టర్కు అధికారాలు కట్టబెట్టడం అంటే నిర్ధారణ ఆలస్యం చేయడంతో పాటు, వక్ఫ్ బోర్డుకు మరియు ప్రభుత్వానికి ఏదైన సందర్భంలో వివాదం వచ్చినప్పుడు కలెక్టర్ ద్వారా ప్రభుత్వ అనుకూల నిర్ణయాలు తీసుకోవడం కొరకు మాత్రమే అని ముస్లిం సమాజం యొక్క భయం. ప్రభుత్వ ప్రతినిధిగా వుండే జిల్లా కలెక్టర్ ప్రభుత్వ అనుకూల తీర్పు మాత్రమే ఇస్తారని నమ్మకం. అంతే కాకుండా హిందూ ఎండోమెంటు చట్టం Sec. 43 ప్రకారం ఎండోమెంట్ కమీషనర్కు హిందూ ఎండోమెంట్ రిజిష్టర్ చేసే అధికారం వున్నప్పుడు, జిల్లా కలెక్టర్కు హిందూ ఎండోమెంట్ రిజిష్టర్ చేసే అధికారం లేనపుడు, ఒక వర్భ్ ఆస్తి రిజిస్ట్రేషన్ కొరకు మాత్రమే వక్ఫ్ కమీషనర్ను తొలగించి జిల్లా కలెక్టర్కు అధికారం ఇవ్వడం ముస్లింలపట్ల వివరాపూరితం.
1995 వ చట్టం Sec. 6 & 7 ప్రకారం వక్ఫ్ గెజిట్ ప్రచురణ అయిన తరువాత అట్టి ఆస్థిపై ఎవరికైనా అభ్యంతరం వుంటే వారు ఒక్క సం: లోపు వక్ఫ్ ట్రిబ్బునల్లో ఫిర్యాదుకు అవకాశం వున్నది. దానిని సవరించి ప్రస్తుత సవరణ బిల్లు ఫిర్యాదు కాలాన్ని (2) నెం.కు పెంచడం 3వ ఆస్తులపై వివాదాలకు అవకాశం ఇప్పడమే
1995 వ చట్టం సెక్షన్ 14 ప్రకారం రాష్ట్ర వక్ఫ్ బోర్డుకు ముస్లీం యం.ఎల్.ఏ, ముస్లీం యంపి, ముస్లీం యం.ఎల్.సి, ముతవల్లిలు మరియు ముస్లీం అడ్వకేట్ల ఎన్నిక నిర్వహించి వర్భ్ బోర్డు ఏర్పాటు అవుతుంది. అంతేకాకుండా ప్రభుత్వం ఒక ముస్నీ, ఒక సియా మరియు ఒక ముస్లీం మహిళను రాష్ట్ర




వర్ఫ్ బోర్డులో నామినేట్ చేస్తుంది. ప్రస్తుత సవరణను అనుసరించి ఇద్దరు ముస్లిమేతరులను ప్రభుత్వం నామినేట్ చేసే అధికారం కట్టబెట్టడమన్నది ముస్లింల మతపరమైన అల నిర్వహణలో ముస్లింమేకరును చొప్పించి ముస్లింల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీయడమే.
హిందూ దేవాలయాల్లో స్వీపర్ పోస్టులో కూడ అన్య మతస్తులు వుండకూడదు. వాదించేసార్లి, రాష్ట్రస్థాయిలో (11) మందితో ఏర్పాటయ్యే వక్ఫ్‌బోర్డులో (7) గురు మరియు కేంద్రస్థాయిలో (22) మందితో ఏర్పాటయ్యే వర్భ్ కౌన్సిల్లో 11 మంది ముస్లిమేతరులను ప్రభుత్వం నామినేట్ చేసే అవకాశాన్ని కల్పించడాన్ని సమర్థించుకుంటుంది.
1995 వక్ర చట్టం సెక్షన్ 20(A) ప్రకారం వక్ఫ్ బోర్డు సభ్యులు వ బోర్డుపై చైర్మన్ పై అవిశ్వాస తీర్మాణం ప్రవేశపెట్టి తొలగించే అధికారం వున్నది. కాని ప్రస్తుత సవరణలో అట్టి సెక్షన్ 20 (A) ను తొలగించడం, ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. ఒక్కసారి చైర్మన్ అయిన వ్యక్తి ఎన్ని అవకతవకలకు పాల్పడ్డా అతడిని తొలగించే అధికారం సభ్యులకు లేకుండా చేసినారు.
వ చట్టం 1995 సెక్షన్ 23 ప్రకారం డిప్యూటీ సెక్రటరి హెూదాకు తగ్గకుండా వున్న ముస్లిం వ్యక్తిని మాత్రమే వర్భ్ బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్గా వుండాలని నిర్దేశిస్తుంది. ప్రస్తుతం అని పెక్షన్ను సవరించడం వలన ముస్లిమేతరులు కూడ వచ్చిర్దు పి.ఇజ్. అయ్యే అవకాశం కల్పించినారు. హిందూ ఎండోమెంట్ ఆర్ట్ సెక్షన్ 152 ప్రకారం కేవలం హిందువులు మాత్రమే ఎండోమెంట్ డిపార్టెమెంట్ ఉద్యోగాలకు అర్హులు. అంతేకాకుండా వారు మతం మారితే వారికి వున్న ఎండోమెంట్ కమీషనర్, అసిస్టెంట్ కమీషనర్ తదితర పదవులు కోల్పోతారు అని కూడ స్పష్టంగా వున్నది. ముస్లిం వక్ఫ్ బోర్డులో ముస్లిమేతరులకు ఉన్నత పదవులు కట్టబెట్టడం వివక్షాపూరితం
వ చట్టం 1995 సెక్షన్ 40 ప్రకారం ఏదేని ఆస్థి కాదా? అన్న వివాదం వచ్చినప్పుడు అట్టి విషయమై విచారణ జరిపి నిర్ణయం తీసుకునే అధికారం వద్దుకు వున్నది. వర్దు నిర్ణయంపై ఎవరికైనా అభ్యంతరం వుంటే వారు వర్భ్ ట్రిబ్యునల్కు ఆశ్రయించవచ్చు. వర్ఫ్ ట్రిబ్యునల్ తీరుపై కూడ అభ్యంతరం వుంటే, హైకోర్టును కూడా ఆశ్రయించవచ్చు. కాని ఏ ఆస్థి అయినా వర్క్ బోర్డు తనదని పేర్కొంటే అది వక్స్ బోర్డుదే అవుతుందని, వర్భ్ బోర్డు నిర్ణయాన్ని సవాలు చేసి అధికారం లేదని సెక్షన్ 40 పై తీవ్ర దుష్ప్రచారం చేసి దానిని ప్రస్తుత సవరణతో తొలగించినారు. మరియు Wakf By User అంటే, ఏదైన పురాతన మసీదు, దర్గా వుంటే దానిని పరిశీలించి వాడకం వలన అది వర్క్ గా ప్రకటించే అధికారాన్ని తొలగించి, ప్రతి మసీదుకు దర్గాకు, ఖబ్రస్థాను. వక్ఫ్ ఆస్థికి దస్తావేజులు కోరడం వలన వందల సంవత్సరాల నుండి నమాజ్ తదితర ముస్లిం మతపరమైన కార్యక్రమాలు నిర్వహిస్తు వర్భ్ సంస్థల ఆధీనంలో వున్న ఆస్తులపై వివాదాలకు అవకాశం కల్పించినారు.
1995 వక్త్ ఆర్ట్ సెక్షన్ 52.A ప్రకారం ఎవరైన వక ఆస్తిని అక్రమిస్తే వారికి కఠిన కారాగాద శిక్ష విధించవచ్చు అన్న పదాన్ని నూతన సవరణలో తొలగించడం వలన వక్స్ ఆస్థుల ఆక్రమణదారులను ఎర్ర తివాచి పరచడమే అవుతుంది.
1995 వ ఆర్ట్ సెక్షన్ 83 ప్రకారం ముగ్గురు సభ్యులతో వున్న ఏర్పాటయ్యే వక్ఫ్‌ట్రిబ్యునర్లో ఇస్లామిక్ చట్టం తెలిసిన ఒక వ్యక్తి వుండడాన్ని తొలగించి కేవలం ఇద్దరు వ్యక్తులతో వక్ఫ్ ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలని సర్వీసులో ఉన్న జిల్లా జడ్జి స్థానంలో రిటైర్డ్ జిల్లా అడ్జిని నియమించాలని సవరణ చేయడం వక్త్ ట్రిబ్యునల్ను నిర్వర్యం చేయడమే.
సెక్షన్ 143 హిందూ ఎండోమెంట్ చట్టం మరియు సెక్షన్ 52. A. ఆఫ్ లాంటి పబ్లిక్ ట్రస్ట్ ఆర్ట్ మరియు Sec. 107, 108, 108A ఆఫ్ వద్ద ఆర్ట్ 1985 ప్రకారం పదని హిందూ ఎండోమెంట్లకు గాని, వు గాని చెందిన ఆస్థి అక్రమణకు గురి అయితే అట్టి ఆక్రమణను తొలగించడానికి నిమిటేషన్ ఆర్ట్ 1963 వర్తించదు అని పై (3) చట్టాలు చెపుతున్నాయి. కాని ప్రస్తుత నవరణ ద్వార ఒక వక్ఫ్ చట్టంలోని సెక్షన్ 107, 108, 106A తొలగించడం వలన వర్స్ ఆస్తుల ఆక్రమణదారులు లిమిటేషన్ ఆర్ట్ 1963 ప్రకారం తమ కబ్జాను శాశ్వతపరుచుకొని తద్వార వర్భ్ ఆస్థులు అన్యాక్రాంతం కావడానికి పూర్తి అవకాశం కల్పించింది. Sec. 1083 ను సవరించి వక్ఫ్ రూల్జ్ తయారు చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాల నుండి కేంద్రం గుంజుకోవడం కూడ దేశ ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధం.ఒక్క ముస్లీం వ్యక్తికి కూడ తమ పార్టీ తరపున అసెంబ్లీకి గాని, పార్లమెంట్ కు గాని టికెట్ ఇవ్వని భారతీయ జనతా పార్టీ ప్రతి సందర్భంలో, ప్రతి అంశాన్ని హిందూ ముస్లీం మధ్య విభజన తేవడానికి ప్రయత్నించే భారతీయ జనతా పార్టీ వక్ఫ్ సవరణలను ముస్లిం సమాజ హితం కొరకు ప్రవేశపెట్టినామని ప్రకటించినంత మాత్రాన వారిని ఎవరు నమ్మడానికి సిద్ధంగా లేరు. నిన్న పార్లమెంట్లో తమను తాము సెక్యులర్ పార్టీలుగా చెప్పుకునే తెలుగుదేశం, జె.డి.యు. పార్టీలు సవరణలకు గుడ్డిగా మద్దతు పలకడం దేశంలోనే ముస్లీం సమాజాన్ని బాధించిన అంశం.
కేవలం ముస్లింల మతపరమైన అంశాలు, జిల్లా పేరిట దానం ఇచ్చిన భూముల వ్యవహారాలు చూసే వక్ఫ్‌బోర్డు. అట్టి వక ఆస్తులను వక్ఫ్ బోర్డును నియంత్రించే చట్టాన్ని సద్విరం చేస్తూ తెచ్చిన సవరణను కొంతమంది ముస్లింమేతరులు ఎందుకు సమర్థిస్తున్నారో వబోర్డు నిర్వీర్యం కావడం వలన వక్ఫ్ ఆస్తులు అన్యాక్రాంతం కావడం వలన వారికి వచ్చిన లాభమేమిటో అర్థం కావడం లేదు. వీరందరు భారతీయ జనతా పార్టీ వార్తాప్ యూనివర్శిటీ ద్వారా చేసిన దుష్ప్రచార బాధితులు అనిపిస్తున్నది.
దేశూతాన్ని కోరేవారు మతాల మధ్య ఐకృత కోడేవాడు ప్రజాస్వామికవాదులు, సెక్యులర్ వాదులు ఎవరు కూడ ప్రస్తుత ప్రభుత్వం వర్భ్ చట్టం 1995 తెచ్చిన ఏ ఒక్క సవరణను ఆమోదించడం లేదు.

**(మహ్మద్ జమీలొద్దీన్ అహ్మద్)**
**అడ్వకేట్ కరీంనగర్ ఇంటి నెం.6-89,**
**కొత్తపల్లి హవేలి, 8686211566**

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
08 ఏప్రిల్ 2025

# దేవాలయం దగ్గర రక్షణ చర్యలు చేపట్టాలి

**మహిళా కమిషన్ ద్వారా విచారణ చేపట్టాలి**

**బాధిత మహిళకు ప్రభుత్వం న్యాయం చేయాలి**

**పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్**

**ఉర్కొండ, ఏప్రిల్ 7 (జనంసాక్షి)**



: మండలంలోని గ్యాంగ్ రేప్ కు సంబంధించి దేవాలయం దగ్గర సరియైన రక్షణ చర్యలు చేపట్టకపోవడం వల్లనే ఈ సంఘటన జరిగిందని పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ తెలియజేశారు. నాగర్ కర్నూల్ జిల్లా ఉర్కొండ మండలంలోని ఉరుకొండ పేట దగ్గర దైవ దర్శనానికి వచ్చిన మహిళపై సామూహిక అత్యాచారం జరిగిన సంఘటన గురించి సోమవారం రోజు పౌర హక్కుల సంఘం కమిటీ నాయకులు ఘటన జరిగిన ప్రదేశాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అత్యాచార ఘటన గురించి నిజ నిర్ధారణ చేసి అందులో ఉన్న సత్యాలను వెలికి తీయడం కోసం రావడం జరిగిందని, ఘటన గురించి పోలీసు వారిని గ్రామస్తులను, అర్చకులను, దేవాలయ కమిటీ, ఆలయ సిబ్బందిని ఘటన గురించి అడిగి తెలుసుకోవడం జరిగిందని తెలియజేశారు. గ్రామస్తులను ప్రజాప్రతినిధులను విచారించగా నిందితులకు గ్రామంలో అలాంటి నేరా చరిత్ర లేదు అని తెలిసిందన్నారు. దేవాలయ పరిసర ప్రాంతాలలో గుట్టలు, కొండలు భయానక వాతావరణం ఉందని, ఆ ప్రాంతంలో ఖాళీ మద్యం సీసాలు ఉన్నాయని తెలియజేశారు.దేవాలయం దగ్గర అర్చకులు, కమిటీ సభ్యులు సంఘటనతో మాకు ఏమి సంబంధం సంఘటన దేవాలయానికి చాలా దూరంలో జరిగిందని విధంగా సమాధానం ఇచ్చారని తెలియజేశారు. ముఖ్యంగా యువత వ్యసనాలకు బానిసలై దైవ దర్శనానికి వచ్చినటువంటి మహిళలు, దిక్కులేని వాళ్లు, కొత్తగా పెళ్లయిన వారు, అక్కడ సేద తీర్చడానికి వెళితే ఇదే అదునుగా వారిని బెదిరించి నేరాలు చేస్తున్నారని, మద్యం ఏరులై పారుతుందని దీన్ని కట్టడి చేసే బాధ్యత పోలీసు వారి పైన ఎంతైనా ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పౌర హక్కుల జిల్లా కార్యదర్శి జక్క బాలయ్య, ఉపాధ్యక్షులు బి బాలయ్య ,జిల్లా కార్యదర్శి రాములు, కమిటీ సభ్యులు కిషోర్, వెంకటేష్ ,జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీల ఆగడాలను పింక్ బుక్ లో నమోదు చేస్తున్నాం

**బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు అధైర్య పడొద్దు**

**సన్నాహక సమావేశంలో మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి**

**ఆర్మూర్, ఏప్రిల్ 7 (జనంసాక్షి) :**




బిఆర్ఎస్ పార్టీ నాయకులను కాంగ్రెస్, బిజెపి నాయకులు వేధిస్తున్న వారి పేర్లను పింక్ బుక్ లో నమోదు చేస్తున్నానని, బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడగానే వారి భరతం పడతామని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి హెచ్చరించారు. ఆర్మూర్ లోని ఎమ్మార్ గార్డెన్ లో ఈ నెల 27న వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ రజకోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని నియోజకవర్గ ముఖ్య నాయకులు,కార్యకర్తలతో సన్నాహక సమావేశం సోమవారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఆర్మూర్ నియోజకవర్గంలో వినయ్ రెడ్డి, రాకేష్ రెడ్డి బంధువుల, అనుచరుల ఆగడాలు మితిమీరాయని వాక్యానించారు. వినయ్ రెడ్డి బంధువు చిట్టి రెడ్డి, అతని అనుచర వర్గం కార్యాలయలను పంచుకుంటూ,ఇసుక దందా వ్యాపారం చేస్తున్నారన్నారు. రాకేష్ రెడ్డి బంధువు విజయ్, వారి అనుచరులు అక్రమాలు చేస్తూ నల్ల మట్టి దందాకు తెరలేపారన్నారు. ఇలాంటి వ్యాపారాలపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్నించారు .ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోడీ పాలనకు కోవర్టుగా పనిచేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఎంపీ అరవింద్, బండి సంజయ్ కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై నోరు మెదపడం లేదన్నారు. కాంగ్రెస్,బిజెపిలు ఒక్కటేనని, ప్రజల్ని మోసపూరిత వాగ్దానాలతో నిండా ముంచుతున్నారని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు అధైర్య పడోద్దని తాను అండగా ఉంటానని ధీమా ఇచ్చారు. వరంగల్ సభకు పార్టీ శ్రేణులు ప్రజలను పెద్ద సంఖ్యలో తరలించాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో ఆర్మూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గ ఇంచార్జి రాజేశ్వర్ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షు లు పూజ నరేందర్,నందిపేట్ మండల అధ్యక్షులు మచ్చర్ల సాగర్,కౌన్సిలర్లు గంగ మోహన్ చక్రు, లింబాద్రి గౌడ్,మధర్,మాజీ ఎంపీపీలు మస్త ప్రభాకర్, వాకిడి సంతోష్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీలు సుక్కి సుధాకర్,

దేవేందర్,మాజీ పీఏసీఎస్ చైర్మన్ లు కార్తీక్ రెడ్డి,బంటు మహిపాల్, పార్టీ సీనియర్ నాయకులు నక్కల భూమేష్, వెల్మల్ రాజన్న, శ్రీనివాస్ గౌడ్ లతో పాటు బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు

## ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ బలోపేతానికి కృషి : జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి ఏప్రిల్ 07 (జనంసాక్షి) :**




ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా "ఆరోగ్యకరమైన ఆరంభాలు ఆశాజనక భవితవ్యాలు" అనే నినాదంతో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ లోని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన కార్యక్రమ గోడ ప్రతులను జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్రావు, జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా? హరీష్రజ్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, ముఖ్య ప్రణాళిక అధికారి జి. సత్యం, అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... 1948 ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏర్పాటు చేయబడినందున ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా పునరుత్పత్తి శాతం తగ్గుతుందని, ఈ పరిస్థితి ఆందోళన స్థాయిలో ఉన్నందున మాతా శిశు సంరక్షణ అత్యంత ముఖ్యమైన అంశంగా తీసుకొని ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. తల్లి-బిడ్డలను ఒకే యూనిట్గా తీసుకొని సేవలు అందించాలని, దేశ సుస్థిర, సుసంపన్న భవిష్యత్తు నిర్మాణానికి, మానవ జాతి మనుగడకు తల్లి-బిడ్డలు అత్యవసరమని, మాతృ, నవజాత శిశువులు, 5 సం?ల లోపు పిల్లల మరణాలను తగ్గించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. మాతా శిశు సంరక్షణలో దేశంలో తెలంగాణ, రాష్ట్రంలో మంచిర్యాల జిల్లా ముందు స్థానంలో ఉందని, జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా చేపట్టిన ఆరోగ్య కార్యక్రమాలలో తల్లి-బిడ్డ ఆరోగ్యంలో ఎంతో మార్పు వచ్చిందని, ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభయాన్, జనని శిశు సంరక్షణ, జనని సురక్ష యోజన, ఆరోగ్యలక్ష్మి, రాష్ట్రీయ బాల స్వాస్థ, సురక్షిత మాతృత్వం కార్యక్రమాల ద్వారా సాధారణ ప్రసవాలను ప్రోత్సహించడం, సిజేరియన్లను తగ్గించడం, నవజాత శిశు సంరక్షణ కోసం ప్రత్యేక ఎస్.ఎన్.సి.యు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడం, హైరిస్క్ గర్భవతులను గుర్తించి ప్రత్యేక వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రజలందరు ప్రభుత్వ ఆసుపత్రులలో, ఆశ, ఆరోగ్య కార్యకర్తల ద్వారా వైద్య సేవలు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు అనిత, ప్రసాద్, కృపాబాయి, సీతారామరాజు, మాస్మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన జీవనశైలిని పెంపొందించుకోవాలి




**వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యం.సాయి కుమార్**

**వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 7 (జనంసాక్షి):**

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం" సందర్భంగా ప్రభుత్వ బాలుర పరిశీలక గృహంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. సోమవారం ఈ వైద్య శిబిరంలో హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి క్షమాదేశ్ పాండే, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి.శ్రీనివాసరావు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం.యశస్విని, డెంటల్ స్పెషలిస్ట్ డాక్టర్ భరత్, పరిశీలక గృహం సూపరింటెండెంట్ శ్రీదేవి, గృహ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. న్యాయమూర్తులు మాట్లాడుతూ "ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతీరోజూ కొంత సమయం వ్యాయామం చేయాలని, ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయరాదని పేర్కొన్నారు. ముఖ్యంగా ఆరోగ్యంగా ఉండాలంటే చెడు అలవాట్లకు (ధూమపానం, మత్తు పదార్థాలు లాంటివాటికి) దూరంగా ఉండాలని పేర్కొన్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని పెంపొందించడంలో మరియు వ్యాధులను నివారించడంలో ఆరోగ్య అవగాహన చాలా అవసరమని తెలిపారు. బాలురకు ఆరోగ్యంపై అవగాహనతో పాటూ, న్యాయ సేవా సంస్థ విధులు, ఉచిత న్యాయవాదిని సమకూర్చుట, బాలల హక్కులు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాలురకు టూత్ బ్రష్ లు పంపిణీ చేశారు.

# మా భూమికి సమానమైన భూములు ఇవ్వాలి

## కొంగరకలాన్ రైతుల డిమాండ్

**హైదరాబాద్ (జనంసాక్షి)**



మా భూములకు భూములు ఇవ్వాలి లేదంటే ప్రభుత్వం నష్ట పరిహారం పెంచి మా భూములకు రేటు ఇవ్వాలని కొంగరకలాన్ రైతులు డిమాండ్ చేశారు. ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని ఓఆర్ఆర్ ఎగ్జిట్ నెంబర్ 13 నుంచి స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ వరకు 300 అడుగుల గ్రీన్ఫీల్డ్ రోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వం భూమిని సేకరిస్తుంది. కొంగరకలాన్ గ్రామంలో రోడ్డు వెడల్పులో భూములు కోల్పోతున్న 22 మందికి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆదేశాల మేరకు భూసేకరణ అధికారులు గత నెల 25వ తేదీన నోటీసులు పంపిణీ చేశారు. దీంతో కొంగరకలాన్ గ్రామంలో హెచ్ఎండీ ఏ ఏఈ రాజీవ్, రంగారెడ్డి జిల్లా భూసేకరణ అధికారి రాజుతో కలిసి ఇబ్రహీంపట్నం రెవెన్యూ అధికారులు గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రైతులు తమ గోడు వినిపించారు. తమ భూములకు సమాన విలువైన భూములు ఇవ్వాలని లేదంటే.. నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు అధికారులకు రాతపూర్వకంగా వినతిపత్రం అందజేశారు. వినతి పత్రం తీసుకున్న అధికారులు ఎలాంటి సమాధానం చెప్పకుండానే వెనుదిరిగి వెళ్లిపోయారు. దీంతో కొంగరకలాన్ గ్రామంలో రోడ్డు వెడల్పులో భూములు కోల్పోతున్న 22 మందికి స్పెషల్ డీప్యూటీ కలెక్టర్ భూసేకరణ అధికారులు గత నెల 25 న నోటీసులు పంపిణీ చేసింది.దీంతో సోమవారం రోజునా కొంగరకలాన్ గ్రామంలో హెచ్ ఎం డి ఏ ఏఈ రాజీవ్, రంగారెడ్డి జిల్లా భూసేకరణ అధికారి రాజు తో కలిసి ఇబ్రహీంపట్నం రెవిన్యూ అధికారులు గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు చేశారు.దీంతో గ్రామంలోని గ్రీన్ పీల్డ్ రోడ్డు 300 ఫీట్ల రోడ్డులో భూములు కోల్పోతున్న రైతుల తో గ్రామ సభ ఏర్పాటు చేశారు.దీంతో రైతులు

మా భూములకు భూములు ఇవ్వాలి లేదంటే ప్రభుత్వం నష్ట పరిహారం పెంచి ఇవ్వాలని రైతులు అధికారులకు వ్రాత పూర్వకంగా వినతి పత్రం అందచేశారు.దీంతో వెంటనే అధికారులు రైతుల నుండి తీసుకున్న వినతి పత్రంతో వెనుదిరిగి పోయారు.ఇప్పటికైన ప్రభుత్వం భూములు కోల్పోతున్న రైతుల పై దయతో నష్ట పరిహారం పెంచాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని రోడ్డు ఏర్పాటులో భూములు కోల్పోతున్న రైతులు పాల్గోన్నారు.

# 8 నుంచి నాంపల్లిలో పుస్తక ప్రదర్శన

## ఒక్కో బుక్పై 60 శాతం డిస్కౌంట్

**హైదరాబాద్ (జనంసాక్షి) :** సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ప్రచురణల విభాగం ప్రచురించిన గ్రంథాలను ప్రత్యేక రాయితీతో విక్రయించడానికి పుస్తక ప్రదర్శనను నిర్వహించనున్నట్లు రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 8వ తేదీ నుంచి 17వ తేదీ వరకు నాంపల్లి ప్రాంగణంలో గల పుస్తక విక్రయ కేంద్రంలో ఈ పుస్తక ప్రదర్శన నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతిరోజు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇది తెరిచి ఉంటుందని వెల్లడించారు. ఈ పుస్తక ప్రదర్శలో ప్రతి పుస్తకంపై 60 శాతం వరకు రాయితీ ఇవ్వనున్నట్లు రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు తెలిపారు. ప్రాచీన గ్రంథాలు, సాహిత్యం, నిఘంటువులు, సంగీత, నృత్య గ్రంథాలు, భారత, భాగవతాలు, ప్రబంధాలు, పురాణాలు, పంచకావ్యాలు, ఇతిహాసాలు, చరిత్ర గ్రంథాలు, పోటీ పరీక్షల పుస్తకాలు తగ్గింపు ధరలలో విక్రయానికి సిద్ధంగా ఉంటాయని, సాహితీవేత్తలు, పరిశోధకులు, విద్యార్థులు, భాషా ప్రియులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# గర్భిణులు ఆరోగ్యంగా ఉంటేనే బిడ్డకు ఆరోగ్యం



కరీంనగర్ జిల్లా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంపు

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 07 (జనంసాక్షి) :**

ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్, ఫిజిషియన్స్ అసోసియేషన్ కరీంనగర్ ఆధ్వర్యంలో (స్త్రీలు ఆరోగ్య, నవజాత శిశువు ఆరోగ్యం, సదస్సు, వైద్యులు, వైద్య సిబ్బంది ద్వారా పేద ప్రజలకు అందుబాటులో ఉండేందుకు గవర్నమెంట్ హాస్పిటల్ 41 యూనిట్ల బ్లడ్ డొనేషన్ క్యాంపు నిర్వహించారు. కరీంనగర్ జిల్లా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డా. ఎనమల్ల నరేష్ మాట్లాడుతూ.. ఈ సంవత్సరం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇచ్చిన 5 ఆరంభం ఆశాజనక భవిత అన్నది 2025 సంవత్సర థీమ్ ఆదారంగా విలేకరుల సమావేశం నిర్వహించి పుట్టే బిడ్డ ఆరోషంగా ఉండాలంటే గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంగా ఉండాలని దానికి సరిపడా పోషక ఆహారాన్ని తీసుకుంటు, వైద్యులు చూపించింన విధంగా వ్యాయామాలు చేస్తు రెగ్యులర్గా వైద్యులతో చెకప్ చేయించుకుంటు ప్రెగ్నెన్సీలో వచ్చే ఇబ్బందుల బారి నుండి కాపాడుకుంటూ ఉండాలని తెలిపారు. సీనియర్ స్త్రీల వైద్యురాలు డా. జి.బి.మాధవి మాట్లాడుతూ.. గర్భిణీ స్త్రీల ఆరోగ్యాన్ని అందుతున్న సదుపాయాలను గురించి, చెకప్ చేయించుకుంటూ హాస్పిటల్ లో డెలివరీ అయినప్పుడు మాత్రమే సాధ్యమౌతుందని తెలిపారు. సీనియర్ పిల్లల వైద్యుడు డా. రామ్మోహన్ రావు మాట్లాడుతూ... ప్రపంచ వ్యాప్తంగా ప్రతి 1000 మంది నవజాత శిశువులలో 17 మంది చినిపోతుంటే మనదేశంలో 30 మంది చనిపోతున్నారని దీనికి గాల కారకాలు గర్భంతో వున్న సమంకుంతి తల్లికి వచ్చే ఆరోగా సమస్యల వల్ల అప శుభ్ర పరిసరాల వల్ల ఇన్ఫెక్ష వంటి కారణాల వల్ల చనిపోయారని తెలిపారు. ఫిజిషియన్ అధ్యక్షులు డా. ఇ.విజయ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ... సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్న పోహిత కోర్సు సమయంలో చక్కని ఆరోగ్యం కల బిడ్డకు ప్రాణం ఇవ్వగల మంచి అనుషల పరిస్థితులు ఏర్పరచడం అన్ని వర్గాల సహాయంతో నిత్యం నిమ్స్ తో సృష్టించే ప్రయత్నం చేయడం భాధ్యత, బీపీ, షుగర్, థైరాయిడ్, అధిక బరువు, గుండె సమస్యలు నివారణ, అదుపులో ఉంచడం గురించి తీసుకోవాల్సిన పలు జాగ్రత్తల గురించి ఈ సందర్భంలో వైద్యులు వివరించారు. బ్లడ్ డోనేషన్ క్యాంప్ లో వైద్యులు, వైద్య సిబ్బంది, కలిసి 41 యూనిట్ల రక్తాన్ని ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ కు అందించారు. ఈ కార్యక్రమాన్ని డిఎంహెచ్ఓ సందర్శించి అభినందించారు.

# ఎంపీకి ఉపాధి హామీ క్షేత్రస్థాయి అధికారుల వినతి

**న్యాల్ కల్, ఏప్రిల్ 07 (జనంసాక్షి)**



: మండలంలో ఉపాధి హామీ క్షేత్రస్థాయి (ఫీల్డ్ అసిస్టెంట్) అధికారులు జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షట్కార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. సోమవారం ఝరాసంఘం మండల కేంద్రంలో జరిగిన ఓ ప్రమాణ స్వీకారోస్థవ కార్యక్రమానికి హాజరైన ఎంపీకి మండలంలోని క్షేత్రస్థాయి అధికారులు మూడు (జనవరి, ఫిబ్రవరి, మార్చి) నెలలుగా గౌరవ వేతనాలు అందడం లేదని ప్రణతి పత్రాన్ని అందజేశారు. మండలంలోని 24 క్షేత్రస్థాయి అధికారులకు వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. కార్యక్రమంలో క్షేత్రస్థాయి అధికారులు అబ్బాస్, సుకుమార్, జగన్నాథ్ రెడ్డి, విట్టల్, తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్‌లో మూడేండ్ల బాలిక కిడ్నాప్

**నిజామాబాద్ (జనంసాక్షి)**

నిజామాబాద్‌లో మూడేండ్ల చిన్నారి అపహరణకు గురైంది. నగరంలోని గాంధీ చౌక్ ప్రాంతంలో రోడ్డు పక్కన తన అమ్మమ్మ కలిసి నిస్తున్న చిన్నారిని ఓ దుండగుడు ఎత్తుకొని పోయాడు. పాపను కిడ్నాప్ చేసుకొని తీసుకెళ్తున్న దృశ్యాలు స్థానికంగా ఉన్న సీసీ కెమెరాలు రికార్డు అయ్యాయి. నిజామాబాద్ నాగారం ప్రాంతానికి చెందిన శిరీష బిక్షాటన చేసుకుంటూ జీవిస్తున్నది. ఆమెకు రమ్య అనే మూడేండ్ల కూతురు ఉన్నది. ఆదివారం సాయంత్రం కూతురితోపాటు తన తల్లి పోతవ్వతో కలిసి గాంధీ చౌక్ ప్రాంతానికి వచ్చింది. శిరీష బిక్షాటన నిమిత్తం మరోవైపు వెళ్ళింది. పోతవ్వ తన మనుమరాలితో కలిసి గాంధీ చౌక్ వద్ద ఓ గద్యపై నిద్రించింది. చిన్నారిని గమనించిన దుండగుడు రమ్యను ఎత్తుకొని అక్కడి నుంచి పరారయ్యాడు. బిక్షాటన అనంతరం అక్కడికి వచ్చిన శిరీష తన కూతురు కనిపించకపోవడంతో తల్లి పోతవ్వతో కలిసి చుట్టుపక్కల గాలించింది. బాలిక అచూకీ తెలియకపోవడంతో వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తుచేస్తున్నట్లు ఎస్‌హెచ్ఓ రఘుపతి తెలిపారు. సీసీ ఫుటేజీ ఆధారంగా దుండగుడి కోసం గాలిస్తున్నామని చెప్పారు.

# యువతిపై లైంగికదాడికి యత్నించిన దుండగులు

**మేడ్చల్ (జనంసాక్షి) :** ఎంఎంటీఎస్ రైల్‌లో మహిళపై అత్యాచారయత్నం ఘటన మరువకముందే.. మరో యువతిపై అఘాయిత్యానికి యత్నించారు దుండగులు. ఆదివారం రాత్రి మేడ్చల్ రైల్వే స్టేషన్ పరిధిలో ఓ యువతి ఒంటరిగా వెళ్తున్నది. ఆమెను అడ్డుకున్న దుండగులు.. లైంగికదాడి చేసేందుకు ప్రయత్నించారు. అయితే ప్రతిఘటించిన యువతి.. కామాంధుల నుంచి తనను తానుకాపాడుకునేందుకు అక్కడే ఉన్న రాళ్లతో వారిపై దాడిచేసి అక్కడి నుంచి తప్పించుకున్నది. మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని తనకు జరిగిన దాడిని గురించి వారికి వివరించింది. యువతి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేశారు. అయితే ఘటన రైల్వే స్టేషన్ పరిధిలో జరగడంతో రైల్వే పోలీసులకు బదిలీ చేశారు.

# మా వల్ల కాదు.. ఓయూ డిగ్రీ పరీక్షలు వాయిదా వేయండి

## ప్రైవేటు డిగ్రీ కాలేజీల యాజమాన్యాల విజ్ఞప్తి

**హైదరాబాద్ (జనంసాక్షి)**

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో మంగళవారం నుంచి నిర్వహించే డిగ్రీ సెమిస్టర్ పరీక్షలను తక్షణమే వాయిదా వేయాలని తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కాలేజ్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (టీపీడీపీజీఎంఏ) డిమాండ్ చేసింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ప్రభుత్వం నుంచి రాకపోవడంతో తాము కళాశాలలు నడిపించే పరిస్థితుల్లో లేమని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా పరీక్షలు సైతం నిర్వహించే పరిస్థితి లేదని చెప్పారు. ఈ మేరకు ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేశ్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. అనంతరం అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ.. తమకు నాలుగేళ్లుగా ఫీజు బకాయిలు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. విద్యార్థుల నుంచి ఎటువంటి ఫీజులు వసూలు చేయవద్దని, ఆర్టీఎఫ్ ద్వారా ప్రభుత్వమే ఫీజులు చెల్లిస్తుందని గతంలో చెప్పారని గుర్తు చేశారు. దానిని అనుసరించి విద్యార్థులకు ఉత్తమ బోధన గావిస్తూ అప్పులు చేసి, ఆస్తులు అమ్మి తాము బతుకుతూ తమతోపాటు ఎంతో మందికి ఉపాధి కల్పిస్తున్న యాజమాన్యాలు ఇప్పుడు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని వివరించారు. భవన యజమానుల అద్దె వేధింపులు, వేతనాల కొరకై ఉద్యోగుల ఒత్తిడి, వారి సహాయ నిరాకరణ ఇవన్నీ కాకుండా రోజువారి ఖర్చులకు మరింత సొమ్ము అవసరం పడడంతో ఎంతో కష్టపడాల్సి వస్తుందని చెప్పారు. గతేడాది మార్చి నుంచి ఎన్నో పర్యాయాలు అధికారులు, నాయకులకు తమ గూడు వెళ్ళబోసుకున్నప్పటికీ ఫలితం రాలేదని చెప్పారు. ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం లేకపోవడంతో దసరా సెలవుల అనంతరం (అక్టోబరు 14 నుంచి) యాజమాన్యాలు కళాశాలలను తెరవలేకపోయారని పేర్కొన్నారు. దాంతో అదే నెల17న పేరుకు కొన్ని బకాయిలను విడుదల చేశారని అన్నారు. కనీసం 20 శాతం బకాయిలు కూడా విడుదల చేయకుండా కళాశాలలు ఎలా నడపాలని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై ప్రభుత్వ పెద్దల దృష్టికి సమస్యను తీసుకెళ్లామని చెప్పారు. అందుకే కొన్ని రోజులు పరీక్షలను వాయిదా వేయాలని కోరారు.

# కోహ్లీ కొత్త రికార్డ్

## అర్ధ శతకాలతో మెరిసిన కోహ్లీ, పటీదార్

వాంఖడేలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు టాపార్డర్ దంచి కొట్టింది. ఓపెనర్ విరాట్ కోహ్లీ(67) అర్ధ శతకం సాధించాడు. రజత్ పటిదార్(64) కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. పవర్ ప్లేలో బౌండరీలతో చెలరేగిన కోహ్లీ.. పడిక్కల్‌తో కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. ఆ తర్వాత నాలుగో వికెట్‌కు జితేశ్ శర్మ(40 నాటౌట్)తో కలిసి 69 పరుగులు జోడించిన పటిదార్ జట్టు స్కోర్ 200 దాటించాడు. బుమ్రా వేసిన 20వ ఓవర్లో జితేశ్ సిక్సర్ బాదగా ఆర్సీబీ 5 వికెట్ల నష్టానికి 221 పరుగులు చేసింది. నిరుడు 196 రన్స్‌ను అలవోకగా ఛేదించిన ముంబై.. ఈసారి మళ్లీ గర్జిస్తుందా? లేదా? అనేది మరికాసేపట్లో తెలియనుంది. టాస్ ఓడిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు ముంబై పేసర్ ట్రెంట్ బౌల్ట్ ఆదిలోనే షాకిచ్చాడు. తొలి బంతికి బౌండరీ బాదిన ఫిలిప్ సాల్ట్(4)ను రెండో బంతికే క్లీన్‌బౌల్డ్ చేసి ముంబైకి బ్రేకిచ్చాడు. 4 పరుగులకే తొలి వికెట్ పడిన వేళ.. విరాట్ కోహ్లీ(67) జట్టుపై ఒత్తిడి పడనీయలేదు. దీపక్ చాహర్ బౌలింగ్‌లో 4 కొట్టిన విరాట్.. ఆపై బౌల్ట్ బౌలింగ్‌లోనూ రెండుసార్లు బంతిని బౌండరీకి పంపాడు. విల్ జాక్స్ వేసిన 5వ ఓవర్లో కోహ్లీ ఫోర్ కొట్టగా ఆర్సీబీ స్కోర్ 50కి చేరింది. దీపక్ చాహర్ వేసిన 6వ ఓవర్లో పడిక్కల్ వరుసగా 6, 6, 4 బాదడంతో 20 పరుగులు వచ్చాయి. దాంతో, ఆర్సీబీ పవర్ ప్లేలో వికెట్ నష్టానికి 73 పరుగులు చేసింది.

వాంఖడేలో రికార్డు ఛేదనకు దిగిన ముంబై ఇండియన్స్ ఓపెనర్లను కోల్పోయింది. యశ్ దయాల్ బౌలింగ్‌లో రోహిత్ శర్మ(17) బౌల్డయ్యాడు. ఆ కాసేపటికే రియాన్ రికెల్టన్(17)ను హేజిల్‌వుడ్ ఎల్బీగా వెనక్కి పంపాడు. 38కే రెండు వికెట్లు పడ్డాయి. విల్ జాక్స్(14), సూర్యకుమార్ యాదవ్(6)లు మరోవికెట్ పడకుండా ఆచితూచి ఆడుతున్నారు. హేజిల్‌వుడ్ వేసిన 6వ ఓవర్లో రెండు రన్స్ ఇచ్చాడంతే. దాంతో, పవర్ ప్లేలో ముంబై 2 వికెట్ల నష్టానికి 54 పరుగులు చేసింది. ఛేదనలో ధాటిగా ఇన్నింగ్స్ ఆరంభించిన రోహిత్ శర్మ రెండు ఫోర్లు, ఒక సిక్సర్లు కొట్టాడు. అయితే.. యశ్ దయాల్ బౌలింగ్‌లో బంతిని అంచనా వేయలేక క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. ఆ తర్వాత దూకుడుగా ఆడాలనుకున్న మరో ఓపెనర్ రికెల్టన్ .. హేజిల్‌వుడ్ బౌలింగ్‌లో పెద్ద షాట్ ఆడబోయాడు. కానీ, బంతి మిస్ అయింది. రివ్యూ తీసుకొని మరీ ఆర్సీబీ అతడి వికెట్ సాధించింది.

ఇన్నింగ్స్ తొలి ఓవర్లోనే వికెట్ తీసే అలవాటున్న ట్రెంట్ బౌల్ట్ బెంగళూరుకు ఆదిలోనే షాకిచ్చాడు. రెండో బంతికే డేంజరస్ ఫిలిప్ సాల్ట్(4)ను బౌల్డ్ చేసి ముంబైకి బ్రేకిచ్చాడు. ఈ స్పీడ్‌స్టర్ ఫస్ట్ ఓవర్లోనే వికెట్ తీయడం 31వ సారి. 4 పరుగులకే తొలి వికెట్ పడిన వేళ.. విరాట్ కోహ్లీ() జట్టుపై ఒత్తిడి పడనీయలేదు



18 సీజన్లో భాగంగా ముంబయి ఇండియన్స్ తో ముగిసింది. ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 221 పరుగులు చేసింది. ఓపెనర్ ఫిల్ సాల్ట్ (4) త్వరగానే నిష్క్రమించినప్పటికీ మరో ఓపెనర్ విరాట్ కోహ్లి (67బీ 42 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్సు) చెలరేగాడు. రజత్ పటీదార్ (64బీ 32 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్స్ లు) దంచికొట్టాడు. దేవత్ పడిక్కల్ (37బీ 22 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సు) క్రీజులో ఉన్నంత సేపు మెరుపులు మెరిపించాడు. చివర్లో జితేశ్ శర్మ (40బి, 19 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్స్ లు) విరుచుకుపడ్డాడు. ముంబయి బౌలర్లలో హార్దిక్ పాండ్య 2, ట్రెంట్ బౌల్ట్ 2, విఘ్నేశ్ పుతుర్ ఒక వికెట్ పడగొట్టారు.
టాస్ ఓడి బ్యాటింగ్కు దిగిన ఆర్సీబీ ఇన్నింగ్స్ తొలి ఓవర్లోనే వికెట్ కోల్పోయింది. ఫిల్ సాల్ను ట్రెంట్ బౌల్ట్ క్లీన్బౌల్ట్ చేశాడు. తర్వాత క్రీజులోకి వచ్చిన పడిక్కల్ దూకుడుగా ఆడాడు. బౌల్ట్ బౌలింగ్లో సిక్స్ కొట్టిన అతను.. దీపక్ చాహర్ వేసిన ఆరో ఓవర్లో 6.6.4 రాబట్టాడు. మరోవైపు, కోహ్లి కూడా చెలరేగాడు. బుమ్రా బౌలింగ్లో విరాట్ ఓ సిక్స్ బాదాడు. విఘ్నేశ్ వేసిన 9వ ఓవర్లో కోహ్లి సిక్స్ కొట్టి హాఫ్ సెంచరీ (29 బంతుల్లో) అందుకోగా.. అదే ఓవర్లో పడిక్కల్ ఔటయ్యాడు. దీంతో 91 పరుగుల భాగస్వామ్యానికి (52 బంతుల్లో) తెరపడింది. అనంతరం వచ్చిన పటీదార్ శాంట్నర్ బౌలింగ్లో రెండు భారీ సిక్సు కొట్టాడు. హార్దిక్ వేసిన 15 ఓవర్లో కోహ్లి, లివింగ్టన్ (0) ఔటయ్యారు. మరోవైపు, పటీదార్ దూకుడు కొనసాగించాడు. హార్దిక్ వేసిన 17 ఓవర్లో వరుసగా 6, 6, 4 బాదేశాడు. ఈ ఓవర్లో మొత్తం 23 రన్స్ వచ్చాయి. మరో ఎండ్ల జితేశ్ శర్మ కూడా చెలరేగాడు. బౌల్ట్ వేసిన 19 ఓవర్ లో రెండు సిక్సు బాదాడు. అదే ఓవర్లో చివరి బంతికి పటీదార్.. రికెలన్కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. బుమ్రా వేసిన చివరి ఓవర్లో 8 రన్స్ వచ్చాయి.

### టీ20ల్లో కోహ్లీ రికార్డు

భారత స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ టీ20ల్లో సంచలనం సృష్టించాడు. వరల్డ్ క్లాస్ బ్యాటర్ అయిన విరాట్ ఈ ఫార్మాట్‌లో అత్యంత వేగంగా 13 వేల పరుగుల క్లబ్‌లో చేరాడు. ఈ విధ్వంసక బ్యాటర్ 386 ఇన్నింగ్స్‌ల్లోనే 13 వేల క్లబ్‌లో చేరాడు. ఈ మైలురాయికి చేరుకున్న తొలి భారత ఆటగాడిగా రికార్డు నెలకొల్పాడీ మాజీ సారథి. ఐపీఎల్ 18వ సీజన్‌లో రెచ్చిపోయి ఆడుతున్న ఈ ఆర్సీబీ ఓపెనర్ ముంబై ఇండియన్స్‌పై అర్ధ శతకం బాది ఈ ఫీట్ సాధించాడు.
పొట్టి క్రికెట్‌లో తక్కువ ఇన్నింగ్స్‌ల్లోనే 13 వేల పరుగులు పూర్తి చేసుకున్న ఆటగాళ్ల వెస్టిండీస్ లెజెండ్ క్రిస్ గేల్ ఈ జాబితాలో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. యూనివర్సల్ బాస్ అయిన గేల్ కేవలం 381 ఇన్నింగ్స్‌ల్లోనే టీ20ల్లో 13, 000 రన్స్ బాదేశాడు. ఇంగ్లండ్ మాజీ ఓపెనర్ అలెక్స్ హేల్స్ 474 ఇన్నింగ్సల్లో, పాకిస్థాన్ మాజీ ఆల్‌రౌండర్ షోయబ్ మాలిక్ 487 ఇన్నింగ్సల్లో, కరీబియన్ మాజీ చిచ్చరపిడుగు కీరన్ పొలార్డ్ 594 ఇన్నింగ్స్‌ల్లో ఈ ఘనత సొంతం చేసుకున్నారు.

### చితక్కొట్టిన రజత్, కోహ్లీ..


ముంబైలోని వాంఖడే స్టేడియంలో ముంబైతో జరుగుతున్న మ్యాచ్‌లో ఆర్సీబీ బ్యాటర్లు చెలరేగారు. కింగ్ కోహ్లీ (42 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లతో 67) తనదైన ఇన్నింగ్స్ ఆడి బెంగళూరు భారీ స్కోరుకు బాటలు వేశాడు. బౌండరీలతో విరుచుకుపడ్డాడు. ఆ తర్వాత కెప్టెన్ రజత్ పటిదార్ (32 బంతుల్లో 64) ముంబై బౌలర్లను ఉతికి ఆరేశాడు. దీంతో బెంగళూరు నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 221 పరుగులు చేసింది. పిచ్ నుంచి సహకారం లభించకపోవడంతో ముంబై బౌలర్లందరూ భారీగా పరుగులు సమర్పించుకున్నారు.
టాస్ గెలిచిన ముంబై కెప్టెన్ హార్దిక్ పాండ్యా బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో ఆర్సీబీ బ్యాటింగ్‌కు దిగింది. ఓపెనర్ ఫిల్ సాల్ట్ తొలి ఓవర్లోనే బౌల్ట్ బౌలింగ్‌లో అవుటై వెనుదిరిగాడు. వన్‌డౌన్‌లో బ్యాటింగ్‌కు దిగిన దేవదత్ పడిక్కళ్ (37) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. జోరు మీదున్న పడిక్కళ్‌ను విఘ్నేష్ పుత్తుర్ అవుట్ చేశాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన కెప్టెన్ రజత్ పటిదార్ కూడా తన ట్రేడ్ మార్క్ షాట్లతో అలరించాడు. కోహ్లీని, లివింగ్‌స్టన్‌ను వెంట వెంటనే అవుట్ చేసిన హార్దిక్ పాండ్యా ముంబై జోరుకు బ్రేకులు వేశాడు.
వికెట్లు పడినా పటిదార్ మాత్రం వేగం తగ్గించలేదు. మరోవైపు జితేష్ (40) కూడా కీలక పరుగులు చేశాడు. దీంతో ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 221 పరుగులు చేసింది. ముంబై బౌలర్లలో హార్దిక్ పాండ్యా, బౌల్ట్ రెండేసి వికెట్లు పడగొట్టారు. విఘ్నేష్ పుత్తుర్ ఒక్కో వికెట్ పడగొట్టాడు. జస్ప్రీత్ బుమ్రా తప్ప మిగిలిన బౌలర్లందరూ ఓవర్‌కు 10కి పైగానే పరుగులు చేశారు.



## బంగ్లాదేశ్‌తో రెండు టెస్టుల సిరీస్

జింబాబ్వే టెస్టు జట్టులోకి సీనియర్లు వచ్చేశారు. బంగ్లాదేశ్ పర్యటనలో రెండు టెస్ట్ సిరీస్ కోసం క్రెగ్ ఎర్విన్, సియన్ విలియ మ్స్‌లను స్క్వాడ్‌కు ఎంపిక చేశారు సెలెక్టర్లు. చివరిసారిగా ఫిబ్రవరి లో ఐర్లాండ్‌తో ఆడిన వీళ్లిద్దరు మళ్లీ సుదీర్ఘ ఫార్మాట్‌లో ఆడబోతు న్నారు. ఇక వికెట్ కీపర్, బ్యాటర్ అయిన తఫద్ జాకు రెండేళ్ల తర్వాత పిలుపు వచ్చింది. అయితే.. టాపార్డర్ బ్యాటర్ తకుడ్వన షెను సెలెక్టర్లు పక్కన పెట్టేశారు. దాదాపు నాలుగేళ్ల తర్వాత జింబా బ్వే జట్టు బంగ్లాదేశ్ పర్యటనకు వెళుతోంది. 2020 ఫిబ్రవరిలో బంగ్లా గడ్డపై అడుగు పెట్టిన ఆఫ్రికా జట్టు ఏకైక టెస్టులో ఇన్నింగ్స్ 106 పరుగుల తేడా తో ఓటమి పాలైంది. రెండు టెస్టుల సిరీస్‌లో భాగంగా ఏప్రిల్ 20న జింబాబ్వే, బంగ్లాదేశ్‌ల మధ్య తొలి టెస్టు జరుగనుంది. అనంతరం ఛత్తోగ్రామ్‌లో ఏప్రిల్ 28న రెండో మ్యాచ్ నిర్వహించనున్నారు.
**జింబాబ్వే స్క్వాడ్ :** క్రెగ్ ఎర్విన్(కెప్టెన్), జొనాథన్ క్యాంప్‌బెల్, బెన్ కర్రాన్, ట్రెవొర్ వాండు, వెస్లీ మధీవెర, వెల్లింగ్టన్ మసకజ్జ, విన్సెంట్ మసెకెస, నైశా మయవొ, బ్లెస్సింగ్ ముజరబని, రిచర్డ్ గరవ, విక్టర్ న్యాచి, తఫద్జ్వ సిగా, నికోలస్ వెల్చ్, సియన్ విలియన్స్.

## ఈసీబీ ఆ ఆఫర్ ఇస్తే తిరస్కరించండి



భారత మాజీ కెప్టెన్ మన్సూర్ అలీఖాన్ పటౌడీకి గుర్తుగా ఇచ్చే పటౌడీ ట్రోఫీకి రిటైర్మెంట్ ఇవ్వాలని ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు యోచిస్తున్నట్లు ఇటీవల వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఇంగ్లాండ్ వేదికగా భారత్, ఇంగ్లాండ్ మధ్య జరిగే టెస్టు సిరీస్ విజేతకు ఈ ట్రోఫీని ఇస్తుంటారు. జూన్-జులైలో జరిగే ఐదు టెస్టుల సిరీస్ నుంచే ఈసీబీ తన నిర్ణయాన్ని అమలు చేయనున్నట్లు తెలుస్తోంది. పటౌడీ ట్రోఫీని రిటైర్ చేయడానికి కచ్చితమైన కారణం తెలియదు. అయితే, ఇకపై రెండు దేశాలకు చెందిన వేరే దిగ్గజాల పేరుతో ట్రోఫీ ఇచ్చే అవకాశముంది. ఈ అంశంపై భారత మాజీ కెప్టెన్ సునీల్ గావస్కర్ తాజాగా స్పందించాడు. పటౌడీ ట్రోఫీకి రిటైర్మెంట్ ఇవ్వాలని ఈసీబీ యోచిస్తుండటంపై అసంతృప్తి వ్యక్తం చేశాడు. ఈ క్రమంలో భారత దిగ్గజ ఆటగాళ్లందరికీ ఓ విజ్ఞప్తి చేశాడు.'పటౌడీ ట్రోఫీకి రిటైర్మెంట్ ఇవ్వాలని ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు యోచిస్తోందని ఇటీవల వచ్చిన వార్తలు కలవరపెడుతున్నాయి. ఏదైనా ట్రోఫీకి వ్యక్తుల పేర్లు పెట్టిన తర్వాత రిటైర్మెంట్ ఇవ్వడం గురించి మొదటిసారి వింటున్నా. ఈ నిర్ణయం పూర్తిగా ఈసీబీదే అయినప్పటికీ బీసీసీఐకి సమాచారం ఉండొచ్చు. ఇది భారత్, ఇంగ్లాండ్ క్రికెట్కు పటౌడీలు అందించిన సహకారం విషయంలో నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తోంది. ఇటీవల రిటైర్ అయిన దిగ్గజ ఆటగాళ్ల పేర్లతో కొత్త ట్రోఫీ ఉండవచ్చు. ఒకవేళ ఏ భారత ఆటగాడినైనా ఈసీబీ సంప్రదించినట్లయితే అతను మర్యాదపూర్వకంగా తిరస్కరిస్తాడని ఆశిస్తున్నా. ఇలా చేయడం వల్ల పటౌడీలను గౌరవించినట్లవుతుంది. అంతేకాదు మరణించిన తర్వాత తనకు ఇలాంటి పరిస్థితి ఎదురవకుండా జాగ్రత్త పడొచ్చు' అని గావస్కర్ వివరించాడు.
భారత మాజీ కెప్టెన్ మన్సూర్ అలీఖాన్ పటౌడీ 1961 నుంచి 1975 వరకు 46 టెస్టులు ఆడారు. 2011లో కన్నుమూశారు. 2007 నుంచి ఇంగ్లాండ్లో భారత్, ఇంగ్లాండ్ మధ్య జరిగిన టెస్టు సిరీస్ ను పటౌడీ పేరుతో పిలుస్తున్నారు.

## ఇంగ్లాండ్ వన్డే, టీ20 కెప్టెన్‌గా హ్యారీ బ్రూక్



. పరిమిత ఓవర్ల క్రికెట్కు ఇంగ్లాండ్ కొత్త కెప్టెన్ ను నియమించింది. యువ ఆటగాడు హ్యారీ బ్రూక్ కు వన్డేలు, టీ20ల్లో సారథ్య బాధ్యతలు అప్పగించింది. ఈ మేరకు ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు ప్రకటన చేసింది. ఈ ఏడాది జరిగిన చాంపియన్స్ ట్రోఫీ ఇంగ్లాండ్ పేలవ ప్రదర్శన చేసింది. దీంతో జోస్ బట్లర్ కెప్టెన్సీకి రాజీనామా చేశాడు. ఈ నేపథ్యంలో హ్యారీ బ్రూకన్ను పరిమిత ఓవర్ల కెప్టెన్గా నియమించారు. 2022లో అరంగేట్రం చేసిన 26 ఏళ్ల బ్రూక్ ఇప్పటికే వన్డేలు, టీ20ల్లో వైస్ కెప్టెన్గా వ్యవహరించాడు. ఇంగ్లాండ్కు నాయకత్వం వహించడం తనకు దక్కిన గొప్ప గౌరవమని బ్రూక్ పేర్కొన్నాడు.
ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ 18 సీజన్కు హ్యారీ బ్రూక్ దూరంగా ఉన్నాడు. గత సీజన్లోనూ అతను ఆడలేదు. వరుసగా రెండో ఏడాది ఐపీఎల్ నుంచి తప్పుకోవడంతో బ్రూక్పై రెండేళ్లపాటు నిషేధం విధించిన సంగతి తెలిసిందే. వేలంలో అమ్ముడైన ఆటగాడు ఫిట్గా ఉండి కూడా ఐపీఎలు వరుసగా రెండు సీజన్లు దూరం అయితే.. ఐపీఎల్ నిబంధనల ప్రకారం రెండేళ్ల నిషేధం పడుతుంది. గత ఏడాది తన బామ్మ మరణాన్ని కారణంగా చూపి లీగ్ నుంచి తప్పుకొన్న బ్రూక్.. ఈ ఏడాది ఇంగ్లాండ్ తరఫున ఆడాల్సిన భవిష్యత్ సిరీస్లను దృష్టిలో ఉంచుకుని ఐపీఎల్ నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించాడు. బ్రూక్ 2027లో ఐపీఎల్ లో పాల్గొనవచ్చు.

## నాకు ఫోన్ చేసిన తొలి వ్యక్తి ద్రవిడ్



భారత్ తరఫున ఆడిన ఉత్తమ బ్యాటర్ల లిస్ట్ చూస్తే అందులో కచ్చితంగా ఉండే పేరు రాహుల్ ద్రవిడ్. ముఖ్యంగా టెస్ట్ క్రికెట్ అంటే వెంటనే గుర్తుకొచ్చే ఆటగాడు ద్రవిడ్. అలాంటి ద్రవిడ్ కూడా తన కెరీర్‌లో ఒకసారి ఫామ్ కోల్పోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాడు. తీవ్ర ఒత్తిడికి గురయ్యాడు. 2007లో ద్రవిడ్ పేలవ ప్రదర్శనతో అందరినీ నిరాశపరిచాడు. ఆ సమయంలో ద్రవిడ్‌తో తన సంభాషణ గురించి అప్పటి ఆస్ట్రేలియా కెప్టెన్, ప్రస్తుతం ఐపీఎల్‌లో పంజాబ్ కింగ్స్ కోచ్ అయిన రికీ పాంటింగ్ మాట్లాడాడు. అప్పటికి ద్రవిడ్ ఎంతో ఉత్తమ క్రికెట్ ఆడాడు. భారత్‌కు ఎన్నో విజయాలు అందించాడు. కానీ, 2007-08 సమయంలో మాత్రం తీవ్ర ఇబ్బంది ఎదుర్కొన్నాడు. మేమిద్దరం మైదానంలోనే ప్రత్యర్థులం. బయట మంచి స్నేహితులం. ద్రవిడ్ ఇబ్బంది పడుతున్న సమయంలో అతడితో ఒకసారి మాట్లాడా. బయట ఏం మాట్లాడుతున్నారో పట్టించుకోకు. నువ్వొక అసాధారణ ప్లేయర్‌వి. నీ ఆటపైనే దృష్టి పెట్టు. కచ్చితంగా చాలా గొప్పగా నీ కెరీర్ ముగిస్తావు అని చెప్పా. ఆ తర్వాత నాకు కూడా అలాంటి పరిస్థితే ఎదురైంది. ఆ సమయంలో నాకు ఫోన్ చేసిన తొలి వ్యక్తి ద్రవిడ్ లి అని పాంటింగ్ చెప్పాడు.
అలాగే రోహిత్, కోహ్లీ గురించి కూడా పాంటింగ్ మాట్లాడాడు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో రోహిత్, కోహ్లీ ఉత్తమ ఆటగాళ్లు. గత కొన్నేళ్లుగా వీరిద్దరూ ఒడిదుడుకులను చూస్తున్నారు. టెస్ట్ క్రికెట్ వీరికి క్లిష్టంగా మారింది. వీరిద్దరూ మరికొంత కాలం క్రికెట్ ఆడాలని కోరుకుంటున్నా అని అన్నాడు. అలాగే ధోనీ రిటైర్మెంట్ గురించి స్పందిస్తూ.. ఆటకు సంబంధించిన ఏ విషయంలోనూ సలహా అక్కర్లేని ఒకే ఒక్క ఆటగాడు ధోనీలి అని పాంటింగ్ పేర్కొన్నాడు.

## మంచుకొండ హత్యాయత్నం కేసు

### సుప్రీం కోర్టులో కొట్టివేత


రఘునాథపాలెం (జనంసాక్షి) :
రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామానికి చెందిన మందారపు సుధాకర్ మందడం మాధవరావు ఎల్లంపల్లి హనుమంతరావులపై నమోదు చేసిన ఆత్యాయత్నం, నేరపూరిత కుట్ర భారత ఆయుధ చట్టం, అభియోగాల క్రింద దాఖలు చేసిన కేసును గత ఏడాది మే 2న తెలంగాణ హైకోర్టు కొట్టు వేయడాన్ని సుప్రీం కోర్టు సోమవారం ధ్రువపరిచింది. ఈ మేరకు సుప్రీం కోర్టు జస్టిస్ ఎంఎం సుంద దేశ్, జస్టిస్ రాజేష్ బిందవ్ తో కూడిన ధర్మాసనం తీర్పు వెలవరించింది, కేసు నమోదు వివరాలు ఇలా ఉన్నాయి భూమి సరిహద్దు తగాదాల విషయంలో హత్య చేసేందుకు రౌడీ షీటర్లు బైరు వెంకన్న దొడ్డ హరీష్ ధర్మవరపు సందేశ్ లకు 30 వేల నగదు ఇచ్చి రెండు పెద్ద కొడవళ్లను సరఫరా చేశారని 2021 ఆగస్టు 8 సిరాస్తి వ్యాపారి తుళ్లూరు శ్రీనివాసరావు ఫిర్యాదు పై ఖమ్మం ఖానాపురం హవేలి పోలీసులు నిందితులుపై పేర్కొన్న అభియోగాల క్రింద కేసు నమోదు చేసారు, ఫిర్యాది శ్రీనివాస్ రావు కి ఎలాంటి గాయాలు కాలేదు. కేసు ఖమ్మం మొదటి అదనపు అసిస్టెంట్ సెషన్స్ కోర్టులో విచారణకు వచ్చింది. ఛార్జ్ షీట్ ను సవాల్ చేస్తూ ముగ్గురు నిందితులు రాష్ట్ర హైకోర్టులో క్రిమినల్ పిటిషన్ దాఖలు చేశారు. ఇరుపక్షాల వాదన విన్న హైకోర్టు ముగ్గురు నిందితులపై అభియోగాలు రద్దు చేస్తూ కేసును కొట్టివేసింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ ఫిర్యాది శ్రీనివాసరావు సుప్రీంకోర్టులో క్రిమినల్ పిటిషన్ దాఖలు చేశారు. ఇరుపక్షాల సుదీర్ఘ వాదనలో విన్న సుప్రీంకోర్టు, తమ గత తీర్పులోని న్యాయ సూత్రాలని, రాష్ట్ర హైకోర్టు తీర్పును పరిశీలించి ముగ్గురు నిందితులపై రాష్ట్ర హైకోర్టు కొట్టు వేస్తూ ఇచ్చిన తీర్పును ధ్రువపరిచింది. ఈ కేసు రాజకీయంగా జిల్లాలో తీవ్ర సంచలనం సృష్టించింది. నిందితుల తరఫున సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయవాదులు సిహెచ్ వెంకటరమణ, డి సోమయాజులు వాదించగా ఖమ్మం కోర్టులో సీనియర్ న్యాయవాది కిలారు బాబ్జి వాదించారు.

# సింగరేణి నీటిబిందువు - జల సింధువు

## సింగరేణి వ్యాప్తంగా 50 మినీ చెరువుల ఏర్పాటు, అభివృద్ధి

- భూగర్భ జలాల పెంపుదలకు ప్రత్యేక ప్రణాళిక
- నీటి కుంటలుగా మూత పడిన ఓ.సి. సంపులు
- ఓవర్ బర్డెన్ గుట్టల మధ్య నీటి తటాకాలు ఏర్పాటుతు
- ఎండకాలంలో కూడా సింగరేణి ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించే ప్రయత్నం
- రెండు కిలోమీటర్ల పరిధిలో సహజ చెరువులు, కుంటల్లో నీటి నిల్వకు చర్యలు
- జీవావరణ వృద్ధికి, జలచరాలు, పశుపక్ష్యాదుల పెరుగుదలకు ఊతం
- సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాలు






ప్రత్యేక ప్రతినిధి, జనం సాక్షి :
పర్యావరణహిత మైనింగ్ ను పాటిస్తూ, కోట్లాది మొక్కలను నాటి దేశవ్యాప్తంగా మంచి పేరు తెచ్చుకున్న సింగరేణి సంస్థ, తాజాగా సింగరేణి ప్రాంతంలో భూగర్భ జలాల అభివృద్ధికి “సింగరేణి నీటిబింధువు – జల సింధువు” అనే నినాదంతో ఒక విశిష్ట పరాయవరణహిత, ప్రజోపయోగ కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించింది. సకల జీవరాసులకు, పంటలకు ప్రాణప్రదమైన నీటి విలువను గుర్తిస్తూ, మైనింగ్ ప్రాంతంలోనూ, ప్రాంతానికి వెలుపల రెండు కిలోమీటర్ల పరిధిలోను 50 మినీ చెరువులను ఏర్పాటు చేయాలని, ప్రస్తుత చెరువులలో పూడికతీత పనులు చేపట్టాలని నిర్ణయించింది. ఈ మేరకు సోమవారం నిర్వహించిన వీడియో సమీక్ష సమావేశంలో సీఎండీ ఎన్.బలరామ్ ఏరియా అన్ని జీఎంలతో, అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జలవనురుల వృద్ధికి కొన్ని మార్గదర్శకాలను ఖరారు చేశారు. ఈ సందర్భంగా సిఎండి ఎన్.బలరామ్ మాట్లాడుతూ సింగరేణి ప్రాంతంలో భూగర్భ జలాలను పెంచడం కోసం, సమీప గ్రామాల ప్రజలకు ఎండాకాలంలో సైతం స్వచ్ఛమైన తాగునీరు అందించడం కోసం, ప్రతి నీటిబొట్టును సద్వినియోగం చేసే చర్యల్లో భాగంగా నీటి బిందువు– జలసింధువు అని నినాదంతో జల వనరుల పెంపుదలకు చర్యలు తీసుకోవాలన్నారు. సింగరేణి చేపట్టనున్న చర్యల వల్ల సింగరేణి ప్రాంతంలో భూగర్భ జలాలు గణనీయంగా పెరుగుతాయని, తాగునీరు, సాగునీటి అవసరాలకు కూడా ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో భూగర్భ జలాల పెంపుదలకు తీసుకోవలసిన చర్యలపై చర్చిం చి ప్రాథమికంగా కొన్ని నిర్ణయా లు తీసుకున్నారు

- సింగరేణి ఓపెన్ కాస్ట్ గనుల్లో ఇప్పటికే బొగ్గు తవ్వగా ఏర్పడిన ఖాళీ సంపుల్లో నీటి శాతాన్ని పెంచాలని, తద్వారా సమీప ప్రాంతాల్లో వాటర్ టేబుల్ (నీటిఫలకం) ను వృద్ధి చేయాలని నిర్ణయించారు.
- ఓపెన్ కాస్ట్ గనుల ఓవర్ బర్డెన్ డంపుల మధ్య ఏర్పడే లోతట్టు ఖాళీ ప్రదేశాలను ఇకపై చిన్నపాటి నీటి తటాకాలుగా తీర్చిదిద్దాలని, వీటిని వర్షపు నీటితో, లేదా ఓపెన్ కాస్ట్ నుండి బయటకు పంపించే నీటితో నింపాలని భావిస్తున్నారు. పైవిధంగా ఏర్పాటు చేసిన జల వనరు కేంద్రాల లోనికి నీరు చేరడానికి, చేరిన నీరు బయటకు పంపించి సద్వినియోగం చేయడానికి కొన్ని సివిల్ నిర్మాణపు పనులు కూడా శాఖాపరంగా చేపట్టాలని నిర్ణయించారు.
- అలాగే సింగరేణి గని ప్రాంతాలకు వెలుపల 2 కిలోమీటర్ల పరిధిలో ఉన్న తరాల నాటి చెరువులు, కుంటలను కూడా అభివృద్ధి చేయాలని, వాటిలో ఎక్కువ నీరు నిలువ ఉంచేందుకు పూడిక తీయడం వంటి పనులు కూడా చేపట్టాలని నిర్ణయించా రు. ఇందుకు స్థానిక గ్రామపంచాయతీలు, స్థానిక సంస్థల అంగీకారాన్ని పొంది, ఈ పనుల్లో స్థానికులు పాల్గొనేలా చూడాలని కూడా నిర్ణయించారు.
- పై చర్యల వల్ల సింగరేణి ప్రాంతంలో భూమి లోపల నీటి ఫలకం పెరిగి జలవనరులు వృద్ధి చెందుతాయని, ఈ నీటిని తాగునీరు, సాగునీటికి కూడా వినియోగించేలా జాగ్రత్తలు తీసుకోవాలని యోచిస్తున్నారు. ఈ తటాకాలు కేవలం జల వనరుల పెంపుదలకు మాత్రమే కాక ఆ ప్రాంత జీవావరణ పరిరక్షణ కూడా ఉపయోగపడతాయని, వీటిలో చేపలు, కప్పలు వంటి జలచరాలను కూడా వృద్ధి చేయవచ్చు అని భావిస్తున్నారు.
- సింగరేణి ఏర్పాటు చేయనున్న ఈ జల వనరుల కేంద్రాల లోని నీటిని శాస్త్రీయంగా ఎప్పటికప్పుడు పరీక్షిస్తూ నాణ్యత పెంపుదలకు చర్యలు తీసుకోవాలని కూడా నిర్ణయించారు
- కేంద్ర ప్రభుత్వ పర్యావరణ శాఖ వారి సూచన మేరకు సింగరేణి సంస్థ ఈ భారీ పర్యావరణహిత పథకాన్ని అమలు చేయటానికి ప్రణాళికలు సిద్ధం చేస్తుంది.
- ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం), ఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్) కె.వెంకటేశ్వర్లు (పా, పి అండ్ పి), హైదరాబాద్ కార్యాలయం నుండి ఈడీ (కోల్ మూమెంట్) ఎస్ డి ఎం.సుభానీ, ఫారెస్ట్ అడ్వైసర్ మోహన్ పరిగెన్ పాల్గొన్నారు.

## మెరుగైన జీవన ప్రమాణాలు.. సామాజిక సంక్షేమం




సామాజిక సంక్షేమం అనేది సమాజంలోని బలహీన వర్గాల భద్రత, అభివృద్ధి మరియు సమానత్వాన్ని లక్ష్యంగా పెట్టుకుని చేపట్టే కార్యక్రమాల సమాహారం. పేదలు, వృద్ధులు, దివ్యాంగులు, అనాథలు, మహిళలు, చిన్నపిల్లలు వంటి వారికి మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడానికి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో పథకాలు అమలు చేస్తున్నాయి. సామాజిక సంక్షేమం ద్వారా విద్య, ఆరోగ్యం, ఉపాధి, నివాసం, ఆహారం వంటి ప్రాథమిక అవసరాలను తీర్చే ప్రయత్నం జరుగుతుంది.
తెలంగాణ రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, పోషణ అభియాన్, విద్యా వాహిని, వకీలమ్మ వంటి పథకాలు సామాజిక సంక్షేమానికి ఉదాహరణలుగా చెప్పవచ్చు. ఈ కార్యక్రమాలు మహిళా సాధికారత, బాలల సంక్షేమం, వృద్ధుల సంరక్షణ, మరియు దివ్యాంగులకు అవసరమైన మద్దతును అందిస్తాయి. అంగన్వాడీ కేంద్రాలు బాలల ఆరోగ్య పరిరక్షణకు మరియు తల్లులకు పోషణకు తోడ్పడుతున్నాయి. ఆశా వర్కర్లు గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్య సేవలను చేరవేస్తున్నారు.
సామాజిక సంక్షేమం వల్ల పౌరుల జీవన ప్రమాణం మెరుగవుతుంది. సమాజంలో ఉన్న అసమానతలు తగ్గి సమానత్వం పెరుగుతుంది. ఇది దేశ అభివృద్ధికి ఎంతో అవసరం. అన్ని వర్గాల ప్రజలు సమాన హక్కులతో జీవించేందుకు ఈ విధమైన సంక్షేమ కార్యక్రమాలు అవసరమవుతాయి. ప్రభుత్వంతో పాటు ప్రజలు కూడా సంక్షేమ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలి. ఇది సమగ్ర అభివృద్ధికి దారి తీస్తుంది.



చకీలం సునీష, సిద్ధిపేట

# నూతన ఎమ్మెల్సీల ప్రమాణస్వీకారం

- మరోరోజు ప్రమాణస్వీకారం చేయనున్న దాసోజు



**హైదరాబాద్, ఏప్రిల్ 7 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర శాసనమండలి వేదికగా నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీలచేత సోమవారం మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వారితో ప్రమాణస్వీకారం చేయించారు. శ్రీపాల్‌రెడ్డి, శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం, మల్కా కొమురయ్య, అంజి రెడ్డి తదితరులు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్‌బాబు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు డా. లక్ష్మణ్, ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ ఏవిన్ రెడ్డి, జానారెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. అయితే బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైనా దాసోజు శ్రవణ్ మరోరోజు ప్రమాణ స్వీకారం చేస్తారని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. కాగా ఎమ్మెల్యే కోటాలో కాంగ్రెస్ నుంచి విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్‌నాయక్, సీపీఐ నుంచి నెల్లికంటి సత్యం, బీఆర్ఎస్ నుంచి దాసోజు శ్రవణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కరీంనగర్ పట్టభద్రులు, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమరయ్య విజయం సాధించారు. అలాగే ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ స్థానం నుంచి పీఆర్‌టీయూ అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డి గెలిచారు. ఎమ్మెల్సీగా ప్రమాణం చేసిన అనంతరం బీజేపీ ఎమ్మెల్సీ అంజి రెడ్డి మాట్లాడుతూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నాయకత్వంలో ఎమ్మెల్సీగా గెలిచినందుకు సంతోషంగా ఉందన్నారు. పార్టీ నాయకత్వానికి, గెలిపించిన ప్రతి కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. హెచ్‌సీయూ భూములు అమ్మాలని ప్రభుత్వం చూస్తోందని, విద్యార్థులపై లాఠీ ఛార్జ్ చేయడం దుర్మార్గమన్నారు. విద్యార్థులపై పెట్టిన కేసులు వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీజేపీ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య మాట్లాడుతూ.. తనను గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. రాష్ట్ర నాయకత్వానికి, కేంద్ర నాయకత్వానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ సమస్యలపై పోరాటం చేస్తామని చెప్పారు.

# హైదరాబాద్‌లో దేశంలోనే అతిపెద్ద ఫ్రూట్ మార్కెట్

- కొహెడలో 199.12 ఎకరాల్లో నిర్మించడానికి ప్రతిపాదనలు



**హైదరాబాద్, ఏప్రిల్ 7 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో పెరుగుతున్న ఉద్యాన పంటలను దృష్టిలో ఉంచుకుని, అలాగే భవిష్యత్తులో పండ్ల ఎగుమతి, దిగుమతులకు తగ్గట్లు.. అత్యాధునిక సౌకర్యాలతో, అంతర్జాతీయ స్థాయిలో దేశంలోనే అతిపెద్ద పండ్ల మార్కెట్‌ను నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. హైదరాబాద్ శివార్లలోని కొహెడలో రూ.1,901.17 కోట్లతో 199.12 ఎకరాల్లో అతిపెద్ద ఫ్రూట్ మార్కెట్ నిర్మించడానికి ప్రతిపాదనలు రెడీ అయ్యాయి. మార్కెటింగ్‌శాఖ డీటేయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్(డీపీఆర్)ను రూపొందించి రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. సీఎం రేవంత్‌రెడ్డి ఆమోదం అనంతరం పనులు మొదలుకానున్నాయి. 1986లో హైదరాబాద్‌లోని కొత్తపేటలో 22 ఎకరాల్లో ఫ్రూట్ మార్కెట్ ఏర్పాటు చేశారు. రద్దీ సమస్య దృష్ట్యా దాన్ని 2021లో కొహెడకు తరలించారు. తాత్కాలిక షెడ్లను నిర్మించగా వర్షాలు, గాలికి కూలిపోయాయి. దీంతో మార్కెట్‌ను బాటసింగారం హెచ్ఎండీఏ లాజిస్టిక్ పార్కులోకి మార్చారు. ఇప్పుడు కొహెడలో ఏకంగా 199 ఎకరాల్లో మార్కెట్ నిర్మాణానికి ప్రభుత్వం నడుంబిగించింది. ప్రస్తుతం ఢిల్లీలో 100 ఎకరాల్లో దేశంలోనే అతిపెద్ద పండ్ల మార్కెట్ ఉంది. కొహెడలో మార్కెట్ నిర్మాణం పూర్తి అయితే.. ఢిల్లీని మించి దేశంలోనే అతి పెద్ద ఫ్రూట్ మార్కెట్‌గా హైదరాబాద్ నిలుస్తుంది. 48.71 ఎకరాల్లో పండ్ల వ్యాపారానికి అవసరమైన మౌలిక వసతులను నిర్మిస్తారు. రోడ్ల కోసం 56.05 ఎకరాలు కేటాయించారు. టోల్‌గేట్, నాలా, గ్రామరోడ్డు వంటివాటికి 17.27 ఎకరాలు, పార్కింగ్ స్థలానికి 16.59 ఎకరాలు కేటాయిస్తారు. పూలు, డ్రైఫ్రూట్స్, పాడి, చేపలు, పౌల్ట్రీ, మాంసం, ఫ్రోజెన్, ప్యాక్డ్ బాటిల్ ఫుడ్స్ వంటి ఉత్పత్తులకు 10.98, కోల్డ్‌స్టోరేజీలకు 9.50 ఎకరాలు కేటాయించనున్నారు. వీటితో పాటు.. పండ్ల రిటైల్ జోన్, సామగ్రి నిల్వ, ప్రాథమిక శుద్ధి, వివిధ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, పరిపాలన భవనం, ప్రయోగశాలలు, విశ్రాంతిగృహాలు, అగ్నిమాపక, పోలీసుస్టేషన్, ఆరోగ్యకేంద్రం, దుకాణాల సముదాయం, ఘనవ్యర్థాల నిర్వహణ, విద్యుత్ సబ్‌స్టేషన్ వంటి నిర్మాణాలు చేపడతారు. వంద అడుగుల ఎత్తులో 19,375 చదరపు అడుగుల స్థలంలో నిర్మించే టవర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ఇందులో 4 అంతస్తులను వ్యాపార సంస్థలకు కేటాయిస్తారు. ఆరు హై-స్పీడ్ ప్యాసింజర్ లిఫ్టులు, హెలిప్యాడ్‌లు ఉంటాయి. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ వాణిజ్య, ఎగుమతి సంస్థలకు లీజుపై స్థలాలను కేటాయించనున్నారు. రూ.350 కోట్లను భూసేకరణకు వెచ్చిస్తున్నారు. రూ.1,694.74 కోట్లతో నిర్మాణ పనులు, ఐటీ సౌకర్యాలు కల్పిస్తారు.

# ఎఫ్‌టీఎల్ నిర్ధారణతో సమస్యలకు పరిష్కారం

- ప్రజల అభ్యంతరాలనూ పరిగణించాలి : హైడ్రా కమిషనర్




**హైదరాబాద్, ఏప్రిల్ 07 (జనంసాక్షి) :** నగరంలో చెరువుల ఎఫ్‌టీఎల్ నిర్ధారణ పూర్తి అయితే చాలా సమస్యలకు పరిష్కారం చూపినట్టవుతుందని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అన్నారు. ఈ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారుకలకు దిశానిర్దేశం చేశారు. సంబంధిత శాఖల నుంచి సేకరించిన సమాచారంతో పాటు.. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఎఫ్‌టీఎల్ నిర్ధారిస్తున్న వేళ ప్రజల అభ్యంతరాలను కూడా స్వీకరించాలన్నారు. ఎఫ్‌టీఎల్ నిర్ధారణకు ఉద్దేశించి రూపొందిస్తున్న లేక్ ఎన్యూమరేషన్ యాప్ లో అభ్యంతరాలు చెప్పడానికి ప్రత్యేక కాలమ్‌ను పెట్టాలన్నారు. సోమవారం హైడ్రా ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి ఇదే అంశంపై ఎక్కువ మొత్తంలో వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో ఏవీ రంగనాథ్ ఎఫ్‌టీఎల్ నిర్ధారణ ప్రాధాన్యతను వివరించారు. చెరువుల్లో ఓ వైపు నుంచి మట్టిని నింపడంతోపాటు మురుగు నీరు నిరంతరంగా వచ్చి చేరడంతో ఎఫ్‌టీఎల్ పరిధులు మారిపోతున్న నేపథ్యంలో ఎఫ్‌టీఎల్ నిర్ధారణ వేగంగా జరగాల్సి ఉందన్నారు. గ్రామ, రెవెన్యూ, హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ, ఇరిగేషన్, సర్వే ఆఫ్ ఇండియా రికార్డులతో పాటు.. ఎన్ ఆర్ ఎస్ సీ శాటిలైట్ ఇమేజీలతో ఎఫ్‌టీఎల్ నిర్ధారణ జరుగుతోందన్నారు. ప్రత్యేకంగా ఒక నిపుణుల కమిటీని కూడా వేసి.. ఎలాంటి అపోహలకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు ఫిర్యాదుదారులకు వివరించారు. అలాగే పలు కాలనీల మధ్య రహదారులకు ఆటంకాలు కలిగించడం, పాత లే ఔట్ల హద్దులను పట్టించుకోకుండా కబ్జా చేయడం, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలను ప్లాట్లుగా చేసి అమ్మేయడం వంటి ఫిర్యాదులు అందాయి. సోమవారం హైడ్రా ప్రజావాణికి మొత్తం 57 ఫిర్యాదులందాయి. హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్‌గారు నేరుగా స్వీకరించి సంబంధిత అధికారులకు వాటి పరిష్కార బాధ్యతలను అప్పగించారు.

**ఫిర్యాదులు ఇలా...**

మేడ్చెల్ - మల్కాజిగిరి జిల్లా కుత్‌బుల్లాపూర్ మండలం మెట్టుకానిగూడ, గాజులరామారం గ్రామంలో సర్వే నంబరు 161లో ఉన్న పార్కు స్థలంతో పాటు.. ఆ పక్కనే ప్రభుత్వస్థలాన్ని కూడా కబ్జా చేశారని స్థానికులు ఫిర్యాదు చేశారు. కాప్రా చెరువు ఎఫ్‌టీఎల్ నిర్ధారణ అయ్యిందని.. ఫెన్సింగ్‌ను తొలగించి కొంతమంది అక్కడ చెరువులోపలకి వచ్చి కబ్జా చేస్తున్నారని స్థానికులు ఫిర్యాదు చేశారు. మేడ్చెల్ - మల్కాజిగిరి జిల్లా దుండిగల్ మున్సిపాలిటీలోని మల్లంపేట లో హైరైజ్ పీవీఆర్ మెడోస్ వాళ్లు ఇతర కాలనీలకు వెళ్లే మార్గాలను మూసేశారని మల్లంపేట నివాసితులు ఫిర్యాదులో పేర్కొన్నారు. పటాన్‌చెరువులో తిమ్మక్క చెరువుకు నీరందించే పెద్దవాగును ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ కబ్జా చేసిందని.. 30 మీటర్ల వెడల్పువాగుకు తోడు ఇరువైపుల 9 మీటర్ల చొప్పున బఫర్ ఉండాల్సిన విస్తీర్ణం కుంచించుకుపోయిందని స్థానికులు ఫిర్యాదు చేశారు. ఉప్పల్, ఫిర్జాదిగూడ మున్సిపాలిటీ పర్వతిపురి గ్రామంలో 3 ఎకరాల సమాధుల భూమి తమదంటూ పట్టాలు సృష్టించి కబ్జా చేస్తున్నారని మరో ఫిర్యాదు అందింది.

# ఉపాధ్యాయుడి ప్రాణాలు తీసిన ధూమపానం



**కోదాడ, ఏప్రిల్7 (జనంసాక్షి) :** ధూమపానం ఓ ఉపాధ్యాయుడి ప్రాణాలు హరించింది. మద్యం మత్తులో సిగరెట్ వెలిగించిన ఓ ఉపాధ్యాయుడు దానిని ఆ ర్పి వే య ం కుండా అలాగే నిద్రలోకి జారుకున్నాడు. దీంతో సిగరెట్ వల్ల మంటలు చెలరేగి ఆ ఉపాధ్యాయుడి సజీవ దహనమయ్యాడు. ఈ ఘటన సూర్యాపేట జిల్లా కోదాడ మండలంలో చోటుచేసుకున్నది. పోలీసుల వివరాల ప్రకారం.. మండలంలోని మంగలి తండాకు చెందిన ధరావత్ బాలాజీ (52) నడిగూడెం మండలం చెన్నకేశవాపురం ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. శ్రీరామ నవమి సందర్భంగా ఆయన భార్య ఇద్దరు పిల్లలను తీసుకుని పుట్టింటికి వెళ్లారు. ఇంట్లో ఒక్కడే ఉండడంతో మద్యం సేవించారు. సిగరెట్ తాగుతూ మంచంపై ఆ ం బ య ం ట మంచంపై పడుకున్నారు. మత్తులో నిద్రలోకి జారుకోవడంతో సిగరెట్ మంచం నవారుపై పడి మంటలు చెలరేగాయి. దానికి కూలర్ గాలి తోడవడంతో భారీగా ఎగసిపడ్డాయి. చుట్టుపక్కల ఎవరూ లేకపోవడం, బాలాజీ మద్యం మత్తులో ఉండటంతో శరీరానికి మంటలు అంటుకుని అక్కడికక్కడే మృతిచెందారు. బాలాజీ భార్య శైలజ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్ఐ ఎం.అనిల్‌రెడ్డి తెలిపారు.



# మహేశ్వరం హత్య కేసును ఛేదించిన పోలీసులు

**హైదరాబాద్, ఏప్రిల్7 (జనంసాక్షి) :** యాక్సిడెంట్ ముసుగులో జరిగిన హత్య రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలో కలకలం రేపుతోంది. భూతగాదాల వివాదంలో శంకరయ్య అనే వ్యక్తిని హత్య చేశారు సోదరులు. పథకం ప్రకారమే హత్య చేసినట్లు గుర్తించిన పోలీసులు ఐదుగురిని అరెస్టు చేశారు. వరసకు అన్నదమ్ములు అయ్యే వ్యక్తుల మధ్య భూ తగాదా హత్యకు దారి తీసినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఆస్తి కోసం అన్నను హత్య చేసి యాక్సిడెంట్‌గా మలిచే ప్రయత్నం చేశారు, కానీ చివరకు దొరికిపోయారు. ఈ నెల రెండో తేదీన కోల్వకల్ గేట్ దగ్గర బైక్‌పై వెళ్తున్న శంకరయ్యను వెనకాల నుంచి కారుతో ఢీకొట్టి చంపారు నిందితులు. 30 ఏళ్లుగా మృతుడు గూడెపు శంకరయ్య, గూడెపు నర్సింగ్‌రావుల మధ్య భూవివాదాలు నడుస్తున్నాయి. ఈ క్రమంలో శంకరయ్యపై గతంలోనూ దాడులకు పాల్పడ్డారు. ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకోవడంతో పోలీస్ స్టేషన్‌లో ఇరుపక్షాలపై కేసులు కూడా నమోదయ్యాయి. కొద్ది రోజుల క్రితం కోర్టు శంకరయ్యకు అనుకూలంగా కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చింది. దీంతో ఆయన సోదరుల్లో ఆగ్రహం కట్ట తెంచుకుంది. శంకరయ్యను ఎలాగైన హత్య చేయాలని ప్లాన్ వేశారు. ఇందుకోసం ప్రశాంత్ అనే వ్యక్తితో డీల్ కుదుర్చుకున్నారు. ప్రశాంత్‌కు ఉన్న 12 లక్షల రూపాయల అప్పు తీర్చడంతో పాటు ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు. దీనికి అంగీకరించిన ప్రశాంత్.. ఈ నెల రెండో తేదీన కోల్వకల్ గేట్ దగ్గర బైక్‌పై వెళ్తున్న శంకరయ్యను వెనకాల నుంచి కారుతో ఢీకొట్టాడు. దీంతో శంకరయ్య ప్రాణాలు కోల్పోయాడు. ప్రమాదంపై అనేక అనుమానాలు వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేసింది శంకరయ్య భార్య కమల. ఈ క్రమంలో భిన్న కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సీసీ ఫుటేజ్ పరిశీలించి.. చివరకు ఇది ప్రమాదం కాదు, హత్య అని తేల్చారు. ఈ కేసులో కొండని ప్రశాంత్, గూడెపు నర్సింగరావు, గూడెపు శ్రీనివాస్, కార్తీక్, కుమార్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. గూడెపు నర్సింగ్‌రావుకు తనకు సోదరుడి వరసయ్యే గూడెపు శంకరయ్యను కావాలనే హత్య చేయించినట్లు పోలీసులు విచారణలో వెల్లడైంది.

# రోడ్డు ప్రమాదంలో డిప్యూటీ కలెక్టర్ మృతి

**అమరావతి, ఏప్రిల్7 (జనంసాక్షి) :** రోడ్డు ప్రమాదంలో డిప్యూటీ కలెక్టర్ మృతి చెందిన సంఘటన సోమవారం చిత్తూరు రహదారి సంబేపల్లె మండలం, ఎర్రగుంట్ల వద్ద చోటుచేసుకుంది. హెచ్ఎన్ఎన్ఎస్ డిప్యూటీ కలెక్టర్ రమాదేవి వాహనం పీలేరు నుంచి రాయచోటి కలెక్టరేట్‌కు రెండుకార్లు ఢీకొట్టుకున్నాయి. ఈ ప్రమాదంలో రమాదేవి మృతి చెందగా, పలువురికి తీవ్ర గాయలయ్యాయి. ఈ ప్రమాదంలో డిప్యూటీ కలెక్టర్ రమాదేవి ప్రయాణిస్తున్న కారు నుజ్జు నుజ్జు కావడంతో ఆమె కారులో ఇరుక్కున్నారు. అక్కడున్న స్థానికులు పరుపరుగున వచ్చి రమాదేవిని వెలికితీశారు. తీవ్రంగా గాయపడిన ఆమెను రాయచోటి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా రమాదేవి మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. క్షతగాత్రులు రాయచోటి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

# టెక్నాలజీని అందిపుచ్చుకుంటున్న మహిళా సంఘాలు

- వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం అవగాహన



**హైదరాబాద్, ఏప్రిల్7 (జనంసాక్షి) :** మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా వ్యవసాయ సాగు విస్తరణలో పంట తెగుళ్లను నిర్మూలించే పద్ధతిలో మహిళా విభాగం ముందుకెళ్తుంది. డ్రోన్ల సహాయంతో పిచికారి చేస్తూ సేద్యానికి మహిళా మణులు వెన్నుదన్నుగా నిలిచే సమయం రానే వచ్చింది. కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన సంక్షేమ పథకం.. నమో డ్రోన్ దీదీ. ఈ పథకం తెలంగాణ రాష్ట్రంలోనే మొదటిగా సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలంలో అమలు కావడంతో విద్యావంతులైన డ్వాక్రా గ్రూప్ మహిళలు డ్రోన్లతో పిచికారి చేసే శిక్షణ పొందుతూ సబ్సిడీల రూపంలో జీవన ఉపాధి పొందుతున్నారు. రైతులకు డ్వాక్రా మహిళలు అండగా నిలవనున్నారు. వ్యవసాయ పనుల్లో వారికి సాయంగా నిలిచి డ్రోన్ల సాయంతో పురుగు మందులు, ఎరువులు పిచికారి చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిన నమో డ్రోన్ దీదీ పథకంలో భాగంగా డ్వాక్రా మహిళలను వ్యవసాయ రంగంలో కూడా తీసుకొచ్చి వారికి జీవనోపాధి కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణ రాష్ట్రంలో సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలంలో ఈ పథకాన్ని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ప్రారంభించారు. ఈ పథకంతో విద్యావంతులైన మహిళలకు సబ్సిడీపై డ్రోన్లు అందించనున్నారు. వీటి నిర్వహణపై తొమ్మిది రోజులపాటు శిక్షణ ఇచ్చి వ్యవసాయ పనులు చేయిస్తారు. తొలి విడతగా జిల్లాలో ప్రతి మండలంలోని మూడు డ్వాక్రా గ్రూపులలోని విద్యావంతుల్ని ఎంపిక చేస్తారు. వ్యవసాయ దిగుబడి వ్యయాన్ని తగ్గించడం, కూలీల సమస్యల అధిగమించడం, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, మహిళలకు మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పించాలన్న లక్ష్యంతో మహిళలకు ఈ బాధ్యతల్ని అప్పగిస్తున్నారు. దానికి అనుగుణంగా అధికారులు విద్యావంతులైన మహిళల్ని ఎంపిక చేసిన వారందరికీ శిక్షణ అందిస్తున్నారు. వ్యవసాయ రంగానికి ఉత్పత్తి వ్యయం పెరగడంతో రైతుకు గిట్టుబాటు ధర లభించడం లేదు. ఎక్కువ ఖర్చు కూలీలు, ఎరువులు, మందులకే సరిపోతుంది. వీటితో పాటు కొన్ని సమయాల్లో పొలాల్లో మందులు పిచికారి చేసేందుకు కూలీలు సైతం చిక్కడం లేదని రైతులే పిచికారి చేసుకుని అనారోగ్యం బారిన పడుతున్నారు. ఇటీవల వ్యవసాయ రంగంలో ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం డ్రోన్లను తయారు చేసి వాటిని రైతులకు అందించి ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించాలని భావించింది. దానికి అనుగుణంగా నమో డ్రోన్ దీదీ పథకాన్ని ప్రవేశ పెట్టిన కూటమి ప్రభుత్వం బయట వ్యక్తులకు కాకుండా మహిళల్ని వ్యవసాయ రంగానికి తీసుకొచ్చి వారికి జీవనోపాధి అవకాశాలు పెంచాలని భావించి ఈ బాధ్యతల్ని డ్వాక్రా మహిళలకు అప్పగిస్తే సమర్థవంతంగా నిర్వహిస్తారని ప్రభుత్వం ఆలోచించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఇక మహిళలకు అందించే డ్రోన్ల ఖరీదు రూ.10లక్షలు విలువ చేస్తుంది.. వీటిలో మహిళలు కేవలం 20శాతం చెల్లిస్తే సరిపోతుంది. మిగిలిన 80శాతం ప్రభుత్వం సబ్సిడీపై ఇస్తుందని అంటే రూ. పది లక్షల్లో మహిళలు రెండు లక్షలు చెల్లిస్తే సరిపోతుంది. మిగిలిన రూ.8లక్షలు ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని దాన్ని తిరిగి చెల్లించనవసరం లేదు అన్నారు. ఇక వీటిని ఎలా ఆపరేట్ చేయాలన్న దానిపై మహిళలకు ఆందోల్ జోగిపేట పట్టణంలోని మహిళా సమైక్యా భవనంలో 9 రోజుల పాటు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. వీరికి డ్రోన్లు ఏ విధంగా అమర్చాలి వాటిలో వచ్చే చిన్న చిన్న సాంకేతిక సమస్యలపై అవగాహన కల్పిస్తారు. ఇక రసాయనాలు, పురుగు మందుల్ని ఏ విధంగా కలిసి డ్రోన్లకు అమర్చాలి, వాటిని రిమోట్ కంట్రోల్ ద్వారా ఏ విధంగా ఆపరేట్‌పై తదితర విషయాలపై అవగాహన కల్పిస్తారు.

# నేను ఎక్కడా ఫేక్ వీడియో సర్క్యులేట్ చేయలేదు : మన్నె క్రిశాంక్




**హైదరాబాద్, ఏప్రిల్7 (జనంసాక్షి) :** కాంగ్రెస్ డ్యామేజ్ కంట్రోల్ చేయడం ప్రారంభించిందని బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ తెలిపారు. తాను చేసిన పోస్టుల్లో ఎక్కడా కూడా ఏఐని వాడలేదని స్పష్టం చేశారు. ఇటీవల హెచ్‌సీయూ విడుదల చేసిన ఫొటోలు, వీడియోలు అన్నీ వాస్తవమే అని పేర్కొన్నారు. దీనిపై న్యాయపరంగా ఎదుర్కొంటామని చెప్పారు. జింకలు ఎందుకు రోడ్ల మీదకు వచ్చాయి.. ఇళ్లలోకి ఎందుకు వెళ్లాయి.. అవన్నీ వీడియోలు ఉన్నాయని క్రిశాంత్ తెలిపారు. అక్కడ జింకలు లేవు, నక్కలు ఉన్నాయని అంటున్నారని విమర్శించారు. కంచె గచ్చిబౌలి భూముల్లోకి ఎవరూ రావవద్దని ఆంక్షలు పెట్టారని.. ఇప్పుడు ఏఐతో వీడియోలు సృష్టించారని అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. అసలు ఏఐ గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్‌కు ఉందా అని ప్రశ్నించారు. నిజంగానే అక్కడ జింకలు, నెమ్మళ్లు ఉన్నాయని జాతీయ స్థాయిలో నిరూపితమైందని తెలిపారు. అయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం తనపై నాలుగు కేసులు పెట్టిందని విమర్శించారు. జింకలు చనిపోవడానికి కారణమెవరు? ఆ చెట్లను నరకడానికి కారణం ఎవరని మన్నె క్రిశాంక్ ప్రశ్నించారు. వీటికి కారణం ఎవరైనా వారిపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అక్కడ జింకలు లేవని అందరితో వీడియోలు పెట్టిస్తున్నారని.. ఒక్కొక్కరికీ రూ.20 వేలు ఇచ్చి రీల్స్ చేయిస్తున్నారని మండిపడ్డారు.

# ఆర్టీసీ కండక్టర్‌కు సీఎం బంపర్ ఆఫర్



**హైదరాబాద్, ఏప్రిల్7 (జనంసాక్షి) :** ఆరు అడుగుల బస్సులో ఏడు అడుగుల పొడవుతో కండక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆర్టీసీ ఉద్యోగి అమీన్ అహ్మద్ అన్సారీ గత వారం రోజులుగా నెట్టింట హల్‌చల్ చేస్తున్నాడు. బస్సు ఎత్తుకు మించి పొడవు ఉండటంతో విధులు నిర్వహించడం సవాల్‌గా మారిందని, తరచూ బస్సుల్లో రోజూ సగటున 5 ట్రిప్పుల్లో 10గంటల వరకు ప్రయాణించాల్సి వస్తోందని వాపోయాడు. 195 సెం.మీ. ఎత్తుండే బస్సు లోపల 214 సెం.మీ. పొడవున్న తాను గంటల తరబడి తల వంచి ప్రయాణిస్తుండటం వల్ల మెడ, వెన్నునొప్పి, నిద్రలేమితో హాస్పిటల్స్?చుట్టూ తిరగాల్సి వస్తోందని తన గోడు విన్నవించుకున్నాడు. ఇందుకు సంబంధించిన వార్తలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అతడికి ఆర్టీసీలోనే మరేదైనా ఉద్యోగం ఇచ్చేలా చూడాలని ప్రయాణికులు సైతం విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ క్రమంలో ఏడడుగుల కండక్టర్ సమస్యపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. అతడికి ఆర్టీసీలోనే వేరే ఉద్యోగం ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఈ విషయాన్ని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా తన ఎక్స్ ఖాతాలో వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కండక్టర్‌కు వేరే ఉద్యోగం ఇవ్వాలని ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌ను మంత్రి పొన్నం ఆదేశించారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370